STV SAMAYAM

epaper.samayamdaily.net APTEL/2006/18267

# సమయం

మన గొంతుకే.. మన పత్రిక తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

ఫోన్ నెం : 99483 13985/ 89789 80131


సంపుటి: 19 | సంచిక: 15 | ఎడిటర్ : విక్రం కుమార్ | గురువారం 16 అక్టోబర్ 2025 | ప్రచురణ : హైదరాబాద్ | పేజీలు: 12 | వెల:రూ.5 |

## బీసీ ఐకాస ధర్నాకు సంపూర్ణ మద్దతు

- కాంగ్రెస్ ప్రయత్నంతో రిజర్వేషన్లు రావు
- రేవంత్ ప్రయత్నాల్లో చిత్తశుద్ధి లేదు
- పార్లమెంటులో బిల్లు పెడితేనే సాధ్యం
- కృష్ణయ్యకు స్పష్టం చేసిన కేటీఆర్ 03



బీసీ ఐకాస ధర్నాకు భారత రాష్ట్ర సమితి నైతిక మద్దతు ఉంటుందని కేటీఆర్ తెలిపారు. బీసీ-ఐకాస ఆధ్వర్యంలో 'బంద్ ఫర్ జస్టిస్' పేరిట ఈనెల 18న తలపెట్టిన రాష్ట్ర బంద్‌కు మద్దతు ఇవ్వాలని కోరుతూ ఆర్.కృష్ణయ్య, కమిటీ ప్రతినిధులు తెలంగాణ భవన్‌లో కేటీఆర్‌ను కలిశారు.




# ప్రజలు మెచ్చేలా సుపరిపాలన

### నవంబరు నుంచి క్షేత్రస్థాయిలో తనిఖీలు

- పాలనలో సుస్థిర విధానాలను అమలు చేస్తాం
- వన్ గవర్నమెంట్.. వన్ సిటిజన్ విధానంతో ప్రభుత్వ సేవలు
- సాంకేతికతతోనే రాజకీయ కుట్రలు బట్టబయలు
- ఆర్టీజీఎస్, ప్రభుత్వ సేవల్లో సంతృప్త స్థాయిపై సమీక్షలో సీఎం చంద్రబాబు

**అమరావతి:** ప్రభుత్వం అమలు చేస్తోన్న పథకాలు, కార్యక్రమాల అమలు తీరు తెలుసుకునేందుకు నవంబరు నెల నుంచి క్షేత్రస్థాయిలో పర్యటిస్తానని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. ప్రతీ పౌరుడికీ సంక్షేమ ఫలాలు ఎలా అందుతున్నాయో అనే అంశాన్ని తనిఖీ చేస్తానని సీఎం అన్నారు. బుధవారం సచివాలయంలోని ఆర్టీజీఎస్ కేంద్రంలో ప్రభుత్వ సేవల్లో సంతృప్త స్థాయి సహా రియల్ టైమ్ గవర్నెన్స్ పనితీరుపై ముఖ్యమంత్రి అధికారులతో సమీక్ష నిర్వహించారు. రాష్ట్రంలో ప్రజలు మెచ్చేలా సుపరిపాలన అందిస్తున్నామని.. పాలనలో సుస్థిర విధానాలను అమలు చేస్తామని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. నిత్యావసరాలు, ఇతర ఉత్పత్తులపై పన్నులు తగ్గిన అంశంపై గిరిజన ప్రాంతాల్లో మరింత అవగాహన కల్పించాలని

మిగతా 5 లో



## ఉరితీతా.. ప్రాణాంతక ఇంజక్షనా?

- మరణశిక్ష అమలులో పాతవిధానమే 04
- సుప్రీంకు కేంద్రం స్పష్టీకరణ
- ధర్మాసనం అసహనం

## మోడీ పర్యటనను విజయవంతం చేద్దాం

డబుల్ ఇంజన్ సర్కార్‌తో రాష్ట్రానికి ప్రయోజనాలు

- ఉమ్మడి కర్నూలు జిల్లా కూటమి నేతలతో బాబు టెలి కాన్ఫరెన్స్
- ప్రతి ఒక్కరూ బాధ్యతగా పర్యటను విజయం చేయాలని పిలుపు 05



02

## నేడు ఏపీకి మోదీ

శ్రీశైలం మల్లికార్జునిడిని దర్శించుకుంటానని ట్వీట్

13,400 కోట్ల పనులకు శంకుస్థాపన అని మోదీ తెలుగులో పోస్ట్

## గూగుల్ రాకతో మారనున్న విశాఖ

- దీని పెట్టుబడులతో లక్ష మందికి పైగా ఉపాధి
- ఏఐకి సంబంధించి అనేక కంపెనీలు రాక
- చరిత్ర సృష్టించడం చంద్రబాబుకే సాధ్యం
- మీడియాతో మంత్రి లోకేశ్ వెల్లడి 05



## రూ.139 కోట్ల భూమి సేఫ్

ఆక్రమణలపై హైడ్రా యాక్షన్

19,878 గజాల స్థలంలో అక్రమ నిర్మాణాల కూల్చివేత 02






మంత్రి శ్రీధర్ బాబుకు

## అరుదైన గౌరవం

- ఆస్ బయోటెక్ సదస్సుకు ఆహ్వానం 02

## తొలి తెలుగు గాయని అస్తమయం

- హైదరాబాద్‌లో రావు బాలసరస్వతి తుదిశ్వాస
- అనేక చిత్రాల్లో పాట పాడిన ఘనత 02



## అంతరిక్ష మిషన్లలో ఏఐ

- రోబోటిక్స్ బిగ్ డేటా వంటివాటి ఉ పయోగం
- ఇస్రో ఛైర్మన్ వి. నారాయణన్ వెల్లడి

అంతరిక్ష మిషన్లలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్(ఏఐ), రోబోటిక్స్ బిగ్ డేటా వంటివాటిని ఉపయోగించడానికి చర్యలు తీసుకుంటున్నామని ఇస్రో ఛైర్మన్ వి. నారాయణన్ అన్నారు. వికసిత భారత్‌కు దూతగా 2040లో భారతీయ వ్యోమగామి చందమామపై అడుగుపెట్టనున్నాడని నారాయణన్ పేర్కొన్నారు.

04





# మల్లోజుల టీం లొంగుబాటు

54 ఆయుధాలతో సహా లొంగిపోయిన 61 మంది మావోయిస్టులు

## గడ్చిరోలిలో సీఎం సమక్షంలో సభ

- ఆయా వ్యక్తులపై ప్రకటించిన రివార్డుల అందజేత
- మల్లోజుల తదితరుల లొంగుబాటు
- అదే బాటలో తక్కళ్లపల్లి వాసుదేవరావు
- నేడు ఛత్తీస్‌గఢ్ సీఎం ముందు లొంగిపోతారని ప్రచారం

**నాగపూర్/హైదరాబాద్, అక్టోబర్ 15:** మావోయిస్టు పార్టీ అగ్రనేత మల్లోజుల వేణుగోపాల్ సహా 61మంది మావోయిస్టులు మంగళవారం మహారాష్ట్ర పోలీసుల ఎదుట లొంగిపోయిన సంగతి తెలిసిందే. కాగా, బుధవారం గడ్చిరోలిలో సీఎం దేవేంద్ర ఫడ్నవీస్ సమక్షంలో సభ ఏర్పాటు చేసి వారిని మీడియా ఎదుట ప్రవేశపెట్టారు. లొంగిపోయిన మావోయిస్టులు అందరూ మొత్తం 54 ఆయుధాలను ఒక్కొక్కరుగా ముఖ్యమంత్రికి అందజేశారు. అనంతరం పలువురు మావోయిస్టులకు ప్రకటించిన రివార్డులను సీఎం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సీఎం ఫడ్నవీస్ మాట్లాడుతూ.. మల్లోజుల వేణుగోపాల్ లొంగుబాటు హర్షణీయమని పేర్కొన్నారు. అనంతరం మాట్లాడిన వేణుగోపాల్ ఆయుధాలు అప్పగించి రాజ్యాంగం పరిధిలో పని చేస్తామని ప్రకటించారు. కాగా సీఎం ఎదుట లొంగిపోయిన సమయంలో మల్లోజుల చేతిలో భారత రాజ్యాంగం మరాఠీ ప్రతిని పట్టుకుని కనిపించారు. కాగా లొంగిపోయిన వారిలో ఇదరు ఎస్‌ఐడీసీఎంలు, 10మంది

మిగతా 2 లో

16-10-25 Samayam_Layout 1 10/16/2025 4:16 AM Page 2





## శ్రీధర్‌బాబుకు అరుదైన గౌరవం

**ఆస్ బయోటెక్ సదస్సుకు ఆహ్వానం**

**హైదరాబాద్, అక్టోబర్ 15:** తెలంగాణ ఐటీ, పరిశ్రమలశాఖ మంత్రి డి.శ్రీధర్ బాబుకు అరుదైన గౌరవం దక్కింది. లైఫ్ సైన్సెస్ రంగంలో 'ఆసియా-పసిఫిక్' ప్రాంతంలో ప్రతిష్టాత్మకంగా పరిగణించే 'ఆస్‌బయోటెక్ ఇంటర్నేషనల్ కాన్ఫరెన్స్ 2025'లో ఆయన కీలకోపన్యాసం చేయనున్నారు. ఆస్ట్రేలియా కాన్సుల్ జనరల్ హిల్లరీ మెక్‌గీచీ ఈ మేరకు ఆహ్వానం పలికారు. దేశంలో ఈ గౌరవం దక్కిన ఏకైక మంత్రి శ్రీధర్ బాబు కావడం గమనార్హం. ఈ నెల 21 నుంచి 24 వరకు ఆస్ట్రేలియాలోని మెల్‌బోర్న్‌లో సదస్సు జరగనుంది. ఈ రెండేళ్లలో లైఫ్ సైన్సెస్ రంగం సాధించిన పురోగతిపై మంత్రి శ్రీధర్ బాబు ప్రసంగించ నున్నారు. తెలంగాణలో ఈ రంగంలో అనుకూలతలు, అవకాశాలపై మాట్లాడనున్నారు. రాష్ట్రానికి కొత్త పెట్టుబడులు తీసుకొచ్చే అవకాశం ఆయనకు దక్కింది.

## నేడు ఆంధ్రప్రదేశ్‌కు మోదీ

**శ్రీశైలం మల్లికార్జునిడిని దర్శించుకుంటానని ట్వీట్**

**13,400 కోట్ల పనులకు శంకుస్థాపన అని మోదీ తెలుగులో పోస్ట్**

**న్యూఢిల్లీ, అక్టోబర్ 15:** ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని కర్నూలు జిల్లాలో గురువారం పర్యటించనున్నారు. ప్రధాని మోదీ పర్యటన నేపథ్యంలో అధికారులు పటిష్ట ఏర్పాట్లు చేశారు. ప్రధాని పర్యటనలో ఎలాంటి లోటు పాట్లు లేకుండా కూటమి ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఈ క్రమంలో కర్నూలు జిల్లా పర్యటనపై ప్రధాని మోదీ సోషల్ మీడియా ఎక్స్ వేదికగా ఆసక్తికర ట్వీట్ పెట్టారు. అచ్చమైన తెలుగులో ఈ ట్వీట్ పెట్టారు ప్రధాని మోదీ. ఆంధ్రప్రదేశ్‌లో 'రేపు అంటే అక్టోబర్ 16వ తేదీన పర్యటిస్తాను. శ్రీశైలంలోని శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవస్థానంలో ప్రత్యేక పూజలు చేస్తాను. ఆ తర్వాత కర్నూలులో రూ.13, 400 కోట్లకు పైగా విలువైన అభివృద్ధి పనుల శంకుస్థాపనలు, ప్రారంభోత్సవ కార్యక్రమాల్లో పాల్గొంటాను. ఈ పనులు విద్యుత్, రైల్వేలు, పెట్రోలియం, రక్షణ, పరిశ్రమలతో పాటు మరిన్ని రంగాలకు సంబంధించినవి ఉన్నాయని ప్రధాని మోదీ తన ట్వీట్ ద్వారా వెల్లడించారు.

## తొలి తెలుగు గాయని అస్తమయం

**హైదరాబాద్‌లో రావు బాలసరస్వతి తుదిశ్వాస**



**హైదరాబాద్, అక్టోబర్15:** తెలుగులో తొలి నేపథ్య గాయని రావు బాలసరస్వతి (97) కన్నుమూశారు. బుధవారం ఉదయం హైదరాబాద్‌లో తుదిశ్వాస విడిచినట్లు కుటుంబసభ్యులు తెలిపారు. 1928లో జన్మించిన బాలసరస్వతి తన ఆరేళ్ల వయసు నుంచే పాడటం ప్రారంభించారు. ఆకాశవాణి కార్యక్రమంతో తెలుగు వారికి పరిచయమయ్యారు. 'సతీ అనసూయ' చిత్రంలో తొలి పాటను ఆలపించారు. తెలుగు, తమిళ, కన్నడ, హిందీతో పాటు పలు భాషల్లో 2000కు పైగా పాటలు పాడారు. బాల సరస్వతి అసలు పేరు సరస్వతిదేవి. చిన్నప్పటి నుంచే పాటలు పాడడంతో అందరూ ఆమెను బాలసరస్వతి అని పిలిచారు. దీంతో ఆమెకు బాలసరస్వతిగా గుర్తింపు వచ్చింది. 'సతీఅనసూయ ధ్రువవిజయం' అనే చిన్నపిల్లలు నటించిన సినిమాలో గంగ పాత్రలో బాల సరస్వతి కనిపించారు. తల్లిదండ్రులకు ఇష్టం లేకపోవడంతో పాటు నటనపై ఆసక్తి లేకపోవడంతో ఆ తర్వాత అవకాశాలు వదులుకున్నారు. తనకు పాట అంటే ప్రాణమని పలు ఇంటర్వ్యూల్లో తెలిపారు. అయితే వివాహం అయ్యాక పాటకు దూరమయ్యారు. మళ్లీ 1974లో భర్త మరణానంతరం పాడటం ప్రారంభించారు. దక్షిణాదిలో తొలి నేపథ్య గాయనిగా తెలుగు సినిమాకు లలిత సంగీతాన్ని పరిచయం చేసింది బాలసరస్వతినే. తొలి తెలుగు సోలో గ్రామ్‌ఫోన్ రికార్డు కూడా ఆమెదే. "నా జీవితం ఓ అసంపూర్ణ కీర్తన. పాడుతూ పాడుతూ మధ్యలోనే ఆగిపోయిన గ్రామ్‌ఫోన్ రికార్డు. మరో జన్మంటూ ఉంటే గాయనిగానే పుడతాను. ఈసారి మాత్రం పెళ్లి, పాట.. ఈ రెండింటిలో ఏది కావాలని అడిగితే పాటే కావాలంటాను. పాటతోనే నా జీవితమంటాను" అని బాలసరస్వతి గతంలో ఒక ఇంటర్వ్యూలో తెలిపారు.

**పవన్ కల్యాణ్, బాలకృష్ణ సంతాపం..**

"సరస్వతి కన్నుమూశారని తెలిసి చింతించా. ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తున్నా. లలిత సంగీతంలో ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకుని, ఆకాశవాణిలో ఎన్నో గీతాలు ఆలపించారు. ఆమె కుటుంబానికి నా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నా" అని పవన్ కల్యాణ్ ఓ ప్రకటనలో పేర్కొన్నారు. బాల సరస్వతి మృతి కలచివేసిందని బాలకృష్ణ అన్నారు. తెలుగు, తమిళ చిత్రాల్లో నటి, గాయనిగా మంచి పేరు తెచ్చుకున్నారని పేర్కొన్నారు. ఆమె కుటుంబ సభ్యులకు సానుభూతి ప్రకటించారు.

## రాజేంద్రనగర్‌లో హైడ్రా కూల్చివేతలు

**4 పార్కులకు విముక్తి కలిగించినట్లు వెల్లడి**




**హైదరాబాద్, అక్టోబర్ 15:** హైదరాబాద్ శివారు రాజేంద్రనగర్ పరిధిలో ఆక్రమణలను హైడ్రా తొలగించింది. బద్వేల్-ఉప్పరపల్లి గ్రామాల్లో జనచైతన్య లేఔట్ ఫేజ్ 1, 2లో కబ్జాకు గురైన 4 పార్కులకు విముక్తి కల్పించింది. 19,878 గజాల భూమిని ఆక్రమణదారుల నుంచి స్వాధీనం చేసుకుంది. దీని విలువ రూ.139 కోట్లకు పైగా ఉంటుందని అంచనా. దాదాపు 120 ఎకరాల్లో ఫేజ్ 1, 2 హుడా అప్రూవల్ పేరుతో ఏర్పాటు చేసిన లేఔట్‌లో పార్కులు కబ్జాకు గురవుతున్నాయని హైడ్రా ప్రజావాణికి ఫిర్యాదులు అందాయి. రెవెన్యూ, మున్సిపల్ అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించిన అనంతరం కబ్జా జరిగినట్లు నిర్ధరించారు. ఈ క్రమంలో బుధవారం ఆక్రమణలను హైడ్రా సిబ్బంది తొలగించారు. ప్రహరీలు నిర్మించుకుని వేసిన షెడ్‌లు, రూమ్‌లను తొలగించారు. అనంతరం ఫెన్సింగ్ నిర్మాణ పనులు చేపట్టారు.

# మావోయిస్టు అగ్రనేత మల్లోజుల టీం లొంగుబాటు

మొదటి పేజీ తరువాయి

డీవీసీఎంలు, టెక్నికల్ విభాగం ఇన్చార్జి, కంపెనీ-10 కమాండర్ తదితరులు ఉన్నారు. అప్పగించిన ఆయుధాల్లో 8 ఏకే-47, 9 ఇన్సాస్, 3 ఎస్సెల్లార్, 2 కార్బైన్ రైఫిళ్లు సహా ఇతర రకాలు ఉన్నాయి. బుధవారం ఛత్తీస్‌గఢ్ లోని సుక్మా జిల్లాలో 27 మంది మావోయిస్టులు లొంగిపోయినట్లు ప్రకటించారు. వీరిపై రూ.50లక్షల రివార్డు ఉంది. సీపీఐ (మావోయిస్టు) కేంద్ర కమిటీ, పొలిట్ బ్యూరో, సెంట్రల్ మిలిటరీ కమిషన్ సభ్యుడు మల్లోజుల వేణుగోపాల్‌రావు అలియాస్ అభయ్ అధికారికంగా పోలీసులకు లొంగిపోయిన సంగతి తెలిసిందే. మహారాష్ట్రలో ఈ మేరకు మల్లోజులను పోలీసులు మీడియా ముందుకు తీసుకొచ్చారు. మహారాష్ట్ర సీఎం ఫడ్నవీస్ సమక్షంలో ఆయన ఆయుధాలు అప్పగించారు. ఈ రెండు షాకులతో మావోస్టులు అల్లాడుతుంటే.. తాజాగా ఆశన్న లొంగిపోతున్నారనే వార్త.. వారికి మరో దెబ్బ తగినట్లే అని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయ పడుతున్నారు. మావోయిస్టు పార్టీ అగ్రనేత, దాదాపు రెండో స్థానంలో చలామణి అవుతున్న మల్లోజుల వేణుగోపాల్ అలియాస్ అభయ్ ఆయుధాలను వీడి జనజీవన స్రవంతిలో కలిశారు. 60 మంది ఉద్యమ సహచరులతో కలిసి బుధవారం ఆయన మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడణవీస్ ఎదుట అధికారికంగా లొంగిపోయారు. సీఎం సమక్షంలో వీరంతా తమ ఆయుధాలను పోలీసులకు అప్పగించారు. మల్లోజుల, ఆయన బృందాన్ని సీఎం ఫడణవీస్ జన జీవన స్రవంతిలోకి ఆహ్వానించారు. తీవ్ర ఒడిదొడుకులతో సాయుధ ఉద్యమం బలహీనపడుతోందన్న ప్రచారం నేపథ్యంలో మావోయిస్టు పార్టీకి ఇది ఇబ్బందికర పరిణామంగా గమనించాలి.



మావోయిస్టు పార్టీ వైఖరి సరిగా లేదంటూ కొన్ని రోజులుగా మల్లోజుల బహిరంగ లేఖలు రాస్తున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే పార్టీలో దశాబ్దాలుగా జరుగుతున్న తప్పిదాలకు తానే కారణమని పేర్కొంటూ అత్యున్నత నిర్ణాయక కమిటీ పొలిట్‌బ్యూరో నుంచి వైదొలిగారు. తాజాగా ఉద్యమాన్ని పూర్తిగా వదిలిపెట్టి అజ్ఞాతం వీడారు. మల్లోజులపై వందకు పైగా కేసులు ఉన్నాయి. మల్లోజుల సొంత రాష్ట్రం తెలంగాణ. పెద్దపల్లికి చెందిన మల్లోజుల వెంకటయ్య, మధురమ్మ దంపతులకు వేణుగోపాల్‌రావు మూడో సంతానం. తెలంగాణ సాయుధ పోరాటంలో పనిచేసిన తండ్రి నుంచే వేణుగోపాల్, ఆయన రెండో అన్న కోటేశ్వరరావు స్ఫూర్తి పొందారు. చదువు పూర్తయిన అనంతరం తన అన్న పిలుపు మేరకు ఉద్యమంలో ప్రవేశించారు. పార్టీలో ఆయనను అభయ్, సోను, భూపతి, వివేక్ పేర్లతో పిలిచేవారు. మల్లోజులపై రూ.6 కోట్ల రివార్డు ఉన్నట్లు గడ్చిరోలి పోలీసులు ప్రకటించారు. ఇదిలావుంటే ఛత్తీస్‌గఢ్‌లో భద్రతా దళాల నిరంతర ఆపరేషన్‌తో మావోయిస్టులు పెద్దఎత్తున లొంగిపోతున్నారు. సుక్మా జిల్లాలో బుధవారం ఎస్పీ కిరణ్ చవాన్ ఎదుట 27 మంది మావోయిస్టులు లొంగిపోయారు. వీరిలో పది మంది మహిళలు ఉన్నారు. లొంగిపోయిన వారిపై మొత్తం రూ.50 లక్షల రివార్డు ఉన్నట్లు ఎస్పీ తెలిపారు. ప్రస్తుత పరిస్థితుల నేపథ్యంలో మావోయిస్టులు అడవి బాట వీడి జనజీవన స్రవంతిలోకి రావాలని సూచించారు. మావోయిస్టు కంచుకోట బస్తర్‌లో సైతం గడ్చిరోలి తరహా భారీ ఎత్తున మావోయిస్టులు లొంగిపోయేందుకు రంగం సిద్ధం చేసుకున్నట్లు తెలుస్తోంది. మావోయిస్టు పార్టీ ఉత్తర బస్తర్ డివిజన్ ఇన్‌ఛార్జి రాజ్ మాన్ సహా పలువురు లొంగిపోనున్నట్లు సమాచారం. బస్తర్ ఐజీ సుందర్ రాజ్, కాంకేర్ ఎస్పీ ఇంద్ర కళ్యాణ్ ఈ మేరకు మావోయిస్టులతో చర్చలు జరుపుతున్నారు.




## పాతనేరస్థుడి ఘాతుకం

**మహిళపై అత్యాచారం..ఆపై హత్య**

**మెదక్,అక్టోబర్15 :** ఎలాగూ జీవితఖైదు పడటం ఖాయం.. రెండు రోజుల్లో జైలుకెళ్లాల్సిందే.. ఈ లోపు మళ్లీ తప్పు చేస్తే పోయిదేముందిలే అనుకున్నాడో పాత నేరస్తుడు. బరితెగించి ఓ మహిళను కోరిక తీర్చాలని బలవంతపెట్టాడు. ఆమె ఒప్పుకోకపోవడంతో అత్యాచారం చేశాడు. అనంతరం చిత్రహింసలు పెట్టి చంపేశాడు. మెదక్ జిల్లాలో కూలీ పని ఇప్పిస్తానని నమ్మించి తీసుకెళ్లి హత్యాచారానికి పాల్పడిన ఘటనలో ఈ సంచలన విషయం బయటపడింది. వివరాల్లోకి వెళ్తే.. నిజామాబాద్ జిల్లా వర్ని మండలం సేవాలాల్ తండాకు చెందిన ఫకీర్ నాయక్ సంగారెడ్డి జిల్లా అంబోజిగూడలో నివాసం ఉంటున్నాడు. గతంలో మెదక్‌లో ఓ మహిళను అత్యాచారం చేసి చంపేశాడు. దీనితో పాటు ఫకీర్ నాయక్‌పై మరో ఏడు కేసులు ఉన్నాయి. ఇందులో హత్యాచారం కేసు విచారణ ఇటీవల ముగిసింది. అక్టోబర్ 13వ తేదీన తీర్పును రిజర్వ్ చేశారు. అందులో తనకు ఎలాగూ జీవిత ఖైదు పడటం ఖాయమని తెలిసిపోయింది. ఎలాగూ జీవిత ఖైదు పడటం ఖాయం కాబట్టి జైలుకు వెళ్లేలోపు తన కోరికను తీర్చుకోవాలని అనుకున్నాడు. ఈ క్రమంలోనే శుక్రవారం ఉదయం మెదక్‌లోని కూలీల అడ్డా వద్ద పని కోసం ఎదురుచూస్తున్న మెదక్ జిల్లా కొల్చారం మండలానికి చెందిన గిరిజన మహిళపై కన్నేశాడు. పని ఉందని మాయమాటలు చెప్పి ఆమెను బస్సులో ఏడుపాయల కమాన్ వద్దకు తీసుకొచ్చాడు. అక్కడ ఓ నిర్మానుష్య ప్రదేశానికి తీసుకెళ్లి.. తన కోరిక తీర్చాలని బలవంతం చేశాడు. అందుకు ఆ మహిళ నిరాకరించడంతో ఆమెను ఓ చెట్టుకు కట్టేసి వివస్త్రను చేసి అత్యాచారం చేశాడు. అనంతరం కర్ర, రాయితో ఆమెను కొట్టాడు. మహిళ చనిపోయిందని భావించి అక్కడి నుంచి వెళ్లిపోయాడు. శనివారం ఉదయం అపస్మారక స్థితిలో పడి ఉన్న మహిళను గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. అనంతరం బాధిత మహిళను ఆస్పత్రికి తరలించారు. కానీ ఆమె పరిస్థితి విషమించడంతో కన్నుమూసింది. దీంతో కేసు నమోదు చేసుకున్న పోలీసులు ఆ చుట్టుపక్కలఉన్న సీసీ టీవీ కెమెరా ఫుటేజీలను జల్లెడ పట్టారు. ఈ క్రమంలో మెదక్ బస్టాండ్ సమీపంలోని ఓ వైన్‌షాప్ వద్ద పాత నేరస్థుడు ఫకీర్ నాయక్‌ను పోలీసులు గుర్తించారు. అనుమానంతో మంగళవారం అతడిని అదుపులోకి తీసుకుని విచారించగా.. నేరాన్ని ఒప్పుకున్నాడు. పాత కేసులో ఎలాగూ శిక్ష పడుతుందని తెలిశాకే ఈ అఘాయిత్యానికి ఒడిగట్టానని ఫకీర్ ఒప్పుకున్నాడు.

## ఆన్‌లైన్ మోసాలపై పోలీసుల హెచ్చరిక

**హైదరాబాద్,అక్టోబర్15 :** ఆన్‌లైన్ మోసాల పై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులు సూచించారు. దీపావళితో పాటు రాబోయే పండుగల సందర్భంగా ఆన్‌లైన్‌లో షాపింగ్ చేసే వాళ్లు అప్రమత్తంగా ఉండాలని దిశానిర్దేశం చేశారు. ఈ మేరకు హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులు ఓ ప్రకటన విడుదల చేశారు. ఫేక్ ఈ కామర్స్ వెబ్‌సైట్లు, మాల్వేర్, ఫిషింగ్ లింకులు, సోషల్ మీడియా ప్రకటనలపై అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. ఫెస్టివల్ డిస్కౌంట్ల పేరుతో బ్యాంక్ వివరాలు, క్రెడిట్ కార్డ్ సమాచారంతో మోసాలకు సైబర్ కేటుగాళ్లు పాల్పడుతున్నారని తెలిపారు. వాట్సాప్, ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్, టెలిగ్రామ్ ద్వారా ఫేక్ షాపింగ్ లింక్‌లపై జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించారు. నమ్మకమైన ఈ కామర్స్ వెబ్‌సైట్లలో మాత్రమే షాపింగ్ చేయాలని విజ్ఞప్తి చేశారు.

## జూబ్లీహిల్స్‌లో సాకులు వెదుకుతున్న బీఆర్‌ఎస్

**ఓటమి భయంతో ముందే కుంటిసాకులు: శ్రీధర్ బాబు**

**హైదరాబాద్, అక్టోబర్ 15:** జూబ్లీహిల్స్‌లో ఓటమి భయంతో బీఆర్ఎస్ రకరకాల ప్రచారాలు చేస్తోందని మంత్రి శ్రీధర్ బాబు పేర్కొన్నారు.దేశంలో ఓట్ల చోరీ జరిగిందని చెప్పిందే కాంగ్రెస్ అని గుర్తుచేశారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో ఓడిపోతామనే బీఆర్ఎస్ నేతలు సాకులు వెతుకుతున్నారని విమర్శించారు. ఓటర్ల జాబితా తయారు చేసిందే గత బీఆర్ఎస్ ప్రభుత్వమని గుర్తుచేశారు. కాంగ్రెస్ ప్రభుత్వానిది రామరాజ్యమని అభివర్ణించారు. తెలంగాణలోని ప్రజలందరూ రామరాజ్యాన్ని కోరుకుంటున్నారని మంత్రి శ్రీధర్ బాబు పేర్కొన్నారు. ఇదిలావుంటే మంత్రుల మధ్య వివాదాలపై మంత్రి శ్రీధర్ బాబు కీలక వ్యాఖ్యలు చేశారు. మంత్రుల మధ్య వివాదాలు లేవని స్పష్టం చేశారు. తాను సీనియర్ కాంగ్రెస్ వాదినని చెప్పుకొచ్చారు. తనకి నీచ రాజకీయం చేసే శక్తి లేదు.. యుక్తి అంతకన్నా లేదని అభిప్రాయం వ్యక్తం చేశారు. తాను పార్టీని నమ్ముకొని ఉన్నానని క్లారిటీ ఇచ్చారు. హైదరాబాద్‌లో బుధవారం మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడారు. పార్టీని నమ్ముకోకుండా అటు, ఇటు పోయే వ్యక్తిని తాను కాదని స్పష్టం చేశారు. తాను పార్టీని బలోపేతం చేసే వ్యక్తినని చెప్పుకొచ్చారు.

## స్కూటీని ఢీకొన్న టిప్పర్

**ముగ్గురు దుర్మరణం**



**కామారెడ్డి, అక్టోబర్ 15:** భిక్కనూరు మండలం జంగంపల్లి వద్ద ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. 44వ జాతీయ రహదారిపై రాంగ్ రూట్లో వచ్చిన టిప్పర్, స్కూటీని ఢీకొట్టింది. ఈ ఘటనలో ముగ్గురు వ్యక్తులు అక్కడికక్కడే మృతి చెందగా.. ఒకరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. స్థానికుల ద్వారా సమచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. పోలీసుల కథనం ప్రకారం.. భిక్కనూరు మండలం జంగంపల్లి వద్ద ఉన్న 44వ జాతీయ రహదారిపై ఎలక్ట్రిక్ స్కూటీపై నలుగురు ప్రయాణిస్తున్నారు. అదే సమయంలో రాంగ్ రూట్లో వచ్చిన టిప్పర్ స్కూటీని ఢీకొట్టింది. దీంతో 3 సంవత్సరాల బాలుడు, మహిళ, వృద్ధుడు అక్కకక్కడే మృతి చెందగా.. ఆరు నెలల పాప పరిస్థతి విషమంగా ఉన్నట్లు పోలీసులు తెలిపారు. ఆ పాపను కామారెడ్డి ఏరియా ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నట్లు తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు వెల్లడించారు.

# దుశ్శాసనులను మించిన మంత్రులు

**మహిళలను అవమానించడం సరికాదు**

**ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ధ్వజం**

**హైదరాబాద్,అక్టోబర్15:** భర్తను కోల్పోయి బాధలో మాగంటి సునీత కన్నీళ్లు పెడితే డ్రామా, సీరియల్ అంటూ అవమానిస్తున్న కాంగ్రెస్ మంత్రుల తీరు దుశ్శాసనుడిని మించిపోయిందని బీఆర్ఎస్ సీనియర్ లీడర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ధ్వజమెత్తారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో ఎట్లయినా గెలవాలని మహిళలను అవమానించేలా ఘోరమైన సంస్కృతికి తెరలేపింది కాంగ్రెస్ అని ఆయన మండిపడ్డారు. ఇందిరా గాంధీ చనిపోతే చాలామంది కన్నీళ్లు పెట్టుకున్నారు మీ దృష్టిలో అది కూడా సీరియల్, డ్రామానేనా? అని ఆర్ఎస్పీ నిలదీశారు. తెలంగాణ భవన్‌లో ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ మీడియాతో మాట్లాడారు. పొన్నం ప్రభాకర్ అన్న మాటలు చూస్తే.. ఇలాంటి మంత్రి కూడా కాంగ్రెస్ పార్టీలో ఉన్నారా అని అనిపిస్తుంది. మాగంటి సునీత కన్నీళ్లు పెడితే డ్రామాలు చేయడం అందరికీ వచ్చు.. ఇది సినిమా కాదు సీరియల్ కాదు అనడం సరికాదు. రాజీవ్ గాంధీ, ఇందిరాగాంధీ, వైఎస్ రాజశేఖర్ రెడ్డి చనిపోయినప్పుడు చాలా మంది కన్నీళ్లు పెట్టారు.. అది కూడా డ్రామాలేనా..? అని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ప్రశ్నించారు. మాగంటి సునీత జామా మసీదు ఎదుట రోడ్డు మీద నిలబడి కాంగ్రెస్ బాకీ కార్డులు పంచితే కేసు నమోదు చేశారు. ఆమె మసీదులోకి వెళ్లలేదు, రోడ్డు మీద నిలబడి ప్రచారం చేయడం ఏ రకంగా నేరం అవుతుంది. డిప్యూటీ తహసీల్దార్ ఫిర్యాదు చేయగానే వెంటనే మాగంటి సునీత మీద, ఆమె కూతురు చిన్న అమ్మాయి అక్షర మీద కేసు నమోదు చేశారు. అలానే ఇతరులు అని మెన్షన్ చేశారు.. ఎందుకంటే ఇంకెవరైనా బీఆర్ఎస్ నాయకులు ప్రచారంలో తిరిగితే వారిపై కూడా కేసులు నమోదు చేసి జైళ్లలో వేయాలని చూస్తున్నారు అని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ పేర్కొన్నారు. మాగంటి సునీత కన్నీళ్లు పెడితే అది ఒక డ్రామా, సీరియల్ అని అన్న పొన్నం ప్రభాకర్‌కు మహిళా కమిషన్ ఛైర్మెన్ నేరెళ్ల శారద నోటీసులు ఇచ్చారా? కేటీఆర్ మహిళలు బస్సులో ప్రయాణిస్తుంటే చేయని కామెంట్‌కు ఆయనకు నోటీసులు ఇచ్చి మహిళా కమిషన్‌కు వచ్చేదాకా పట్టుబట్టారు కదా.. ఇప్పుడు పొన్నం ప్రభాకర్‌కు నోటీసులు ఇవ్వరా? అని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ప్రశ్నించారు.



# నేను నా తొవ్వ వెతుక్కుంటున్నా

- ప్రజల వద్దకే వెళ్లి వారినే అడుగుతా
- ప్రజల్లో మమేకం కావడం ద్వారా దారివేస్తా
- జాగృతి జనం బాట చేపట్టిన కవిత
- పోస్టర్ ఆవిష్కరణలో సంచలన విషయాలు వెల్లడి



**హైదరాబాద్, అక్టోబర్ 15:** జాగృతి జనం బాట పేరుతో కవిత తెలంగాణలోని జిల్లాల్లో యాత్ర చేసేందుకు సిద్ధమయ్యారు. ఓ రకంగా ప్రత్యామ్నాయ రాజకీయ వేదికగా జాగృతిని తీసుకుని వెళ్లే ప్రయత్నంలో ఉన్నారు. అలాగే ఇది బిఆర్ఎస్‌కు వ్యతిరేకంగా చేస్తున్న దండయాత్రగానే చూడాలి. ఈ సందర్భంగా బుధవారం యాత్రపై మీడియాతో కవిత మాట్లాడుతూ.. 4 నెలల పాటు యాత్ర ఉంటుందని.. ప్రతి జిల్లాల్లో 2 రోజులు ఉంటామన్నారు. జిల్లాల్లో ఉన్న అన్ని వర్గాల ప్రజలతో కలిసి మాట్లాడతామని చెప్పారు. జాగృతి జనం బాట పోస్టర్‌ను కవిత విడుదల చేశారు. పోస్టర్‌పై తెలంగాణ తల్లి, జయశంకర్ ఫోటోలు ఉన్నాయి. కేసీఆర్ ఫోటో లేకుండానే కవిత పోస్టర్‌ను విడుదల చేశారు. అంతేకాకుండా కేసీఆర్ ఫోటో తీసేయడానికి కారణాలు కూడా చెప్పుకొచ్చారు. సామాజిక తెలంగాణ కోసం ఏం చేయాలనే విషయాలను ప్రజల నుండే తెలుసుకుంటామన్నారు. సామాజిక తెలంగాణ అంటే నినాదం కాదు విధానమని వివరించారు. తాము ఉన్నన్ని రోజులు సామాజిక తెలంగాణ కోసం పనిచేస్తామని స్పష్టం చేశారు. ప్రజాస్వామ్యంలో ప్రజలే గురువులన్నారు. పెద్ద పెద్ద నాయకులను కూడా ప్రజలు ఓడించి ఇంట్లో కూర్చోపెట్టారని గుర్తుచేశారు. ప్రజల దగ్గరికి వెళ్ళి సమస్యలు తెలుసుకుంటామని కవిత అన్నారు. 'నేను నా తొవ్వ వెతుక్కుంటున్నా' అని అన్నారు కవిత. జాగృతి పెట్టినప్పుడు కూడా కేసీఆర్ ఫోటో పెట్టలేదన్న విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు. జాగృతి పెట్టినప్పుడు జయశంకర్ ఫోటో పెట్టామన్నారు. కేసీఆర్‌కు పుట్టడం తన అదృష్టమని.. 'మా దారులు వేరే అయినప్పుడు నా లైన్ నేను తీసుకోవడం కరెక్ట్' అని అన్నారు. కేసీఆర్ ఒక పార్టీకి అధ్యక్షుడిగా ఉన్నారని.. ఆ పార్టీ నుండి తనను సస్పెండ్ చేశారని తెలిపారు. నైతికంగా కరెక్ట్ కాదనే కేసీఆర్ ఫోటో తీసేస్తున్నట్లు వెల్లడించారు. దుర్మార్గుల నుంచి చెట్టును కాపాడేందుకు తీవ్ర ప్రయత్నాలు చేశానని కవిత సంచలన వ్యాఖ్యలు చేశారు. జాగృతి మొదటి నుంచి స్వతంత్రంగా పని చేసిందని.. కేసీఆర్ నుంచి ఒక్క ఆలోచన తీసుకోలేదన్నారు. సామాజిక తెలంగాణ కోసం మాట్లాడడం తప్పా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం పట్ల సానుకూలంగా ఉన్న రంగం లేదన్నారు. అనేక సమస్యలు తెలంగాణను పట్టి పీడిస్తున్నాయన్నారు. జూబ్లీహిల్స్ చిన్న విషయం. ఉపఎన్నికతో జాగృతికి సంబంధం లేదు' అని కల్వకుంట్ల కవిత స్పష్టం చేశారు.

# బీసీ ఐకాస ధర్నాకు సంపూర్ణ మద్దతు

- కాంగ్రెస్ ప్రయత్నంతో రిజర్వేషన్లు రావు
- రేవంత్ ప్రయత్నాల్లో చిత్తశుద్ధి లేదు
- కృష్ణయ్యకు స్పష్టం చేసిన కెటిఆర్



**హైదరాబాద్, అక్టోబర్ 15:** బీసీ ఐకాస ధర్నాకు భారత రాష్ట్ర సమితి నైతిక మద్దతు ఉంటుందని కేటీఆర్ తెలిపారు. బీసీ ఐకాస ఆధ్వర్యంలో 'బంద్ ఫర్ జస్టిస్' పేరిట ఈనెల 18న తలపెట్టిన రాష్ట్ర బంద్‌కు మద్దతు ఇవ్వాలని కోరుతూ ఆర్.కృష్ణయ్య, కమిటీ ప్రతినిధులు తెలంగాణ భవన్‌లో కేటీఆర్‌ను కలిశారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. అధికారంలో ఉన్నప్పుడు బీసీల కోసం కేసీఆర్ ఎన్నో చేశారు. బీసీలకు లాభం జరగాలంటే పార్లమెంటులో బిల్లు చేయాలి. అసెంబ్లీలో చేసి నెపాన్ని ఇతరులపై నెట్టడం సమంజసం కాదు. బీసీల విషయంలో కాంగ్రెస్‌ది చిత్తశుద్ధి లేని శివపూజ. బీసీలకు రాజకీయ రిజర్వేషన్లు మాత్రమే సరిపోతాయా? రాజకీయ రిజర్వేషన్లతోపాటు అన్ని రకాలుగా మేలు జరగాలి. ధర్నాకు మద్దతు ఇస్తామంటున్న భాజపానే బిల్లు పెడితే అయిపోతుంది కదా అని వ్యాఖ్యానించారు. 18వ తేదీన బీసీ సంఘాలు నిర్వహించే బంద్‌కు మా పార్టీ మద్దతు ఇస్తుంది అని కేటీఆర్ స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రయత్నం మంచిది కాదు అని కేటీఆర్ హితవు పలికారు. పూటకో మాటతో బీసీలను మోసం చేస్తున్న కాంగ్రెస్ సర్కార్‌పై కేటీఆర్ నిప్పులు చెరిగారు. 2004లో ఆర్ కృష్ణయ్యను తీసుకొని ప్రధానమంత్రి దగ్గరకి వెళ్లి కేసీఆర్ మూడు విషయాలు చెప్పారు. బీసీ రిజర్వేషన్లు రేవంత్ రెడ్డి ఉన్నన్ని రోజులు, ఆయన నాయకత్వంలో రానే రావు. కాంగ్రెస్ పార్టీ మెడలు వంచి బలహీన వర్గాలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చేదాకా నిలదీస్తూనే ఉంటాము. కాంగ్రెస్ పార్టీ చేతిలో ఉన్నటువంటి కార్యక్రమాల అమలుపైన మనం నిలదీయాల్సిన అవసరం ఉన్నది. బీసీ సంఘాలకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలన్నిటిపైన నిలదీయాలని విజ్ఞప్తి చేస్తున్నాను. విద్య, ఉపాధి వంటి 42 శాతం రిజర్వేషన్ అన్ని రంగాల్లో గనక ఇస్తే లక్షల మంది బీసీ బిడ్డలకు లాభం జరుగుతుంది. బీసీ రిజర్వేషన్ల అంశంలో చిత్తశుద్ధి లేని శివపూజలాంటివి. రేవంత్ రెడ్డికి బీసీల అంశంలో ఎలాంటి చిత్తశుద్ధి లేదు. రాహుల్ గాంధీ, మోడీ ఇద్దరూ కలిసి ఒక్క మాట అంటే ఒక్క నిమిషంలో బీసీ రిజర్వేషన్ల అంశం తేలిపోతుంది. ఇండియా, ఎన్డీఏ రెండు కూటములు కలిస్తే బీసీ రిజర్వేషన్ బిల్లు వెంటనే చట్టంగా మారుతుందన్నారు. పార్లమెంటులో బిల్లు పెడితే కచ్చితంగా బీసీ రిజర్వేషన్ల కోసం బలమైన ఉద్యమాన్ని నిర్మిస్తామని ఆర్.కృష్ణయ్య తెలిపారు. ప్రజా ఉద్యమాలు బలంగా జరిగితేనే ప్రభుత్వాలు, పార్టీలు స్పందిస్తాయన్నారు. 'ఎస్సీ వర్గీకరణ కోసం ఉద్యమం దశాబ్దాలు నడిచింది. అన్నాదమ్ముల మధ్య వాటాలు ఎప్పటికైనా పంచాల్సిందే. బీసీలకు రిజర్వేషన్లు పెంచడం ఎప్పటికైనా తప్పదు. ప్రజల మధ్య విభేదాలు పెరగకముందే సామరస్యంగా పరిష్కరించాలి. బీసీ రిజర్వేషన్ల కోసం అన్ని పార్టీలు సహకరించాలి' అని పిలుపునిచ్చారు.

# బీసీ జపం చేస్తూ..ప్రజలకు మోసం

- మరోమారు కిషన్ రెడ్డిపై రాజాసింగ్ విమర్శలు



హైదరాబాద్, అక్టోబర్ 15: 'ఇదేమి రాజ్యం.. ఇదేమి రాజ్యం.. కిషన్ రెడ్డి రాజ్యం.. కిషన్ రెడ్డి రాజ్యం తాజాగా మరోసారి కేంద్రమంత్రి కిషన్ రెడ్డిపై ఎమ్మెల్యే రాజాసింగ్ వివాదస్పద వ్యాఖ్యలు చేశారు.. తెలంగాణలో ఎన్నికలు జరిగినప్పుడల్లా లేదా ప్రముఖ నాయకుడు వచ్చినప్పుడల్లా, భవిష్యత్తులో ఒక బీసీ తెలంగాణకు ముఖ్యమంత్రి అవుతాడని అందరూ అంటారు. తెలంగాణలో చిన్న ఎన్నికల గాని పెద్ద ఎన్నికల గాని వస్తే బీసీలనే మర్చిపోతారని రాజాసింగ్ ఆరోపించారు. బీసీలు మన తెలంగాణ భారతీయ జనతా పార్టీ లోపట ఎక్కడున్నారో కొద్ది చెప్తారా కిషన్ రెడ్డి. నేను ఇంతకు ముందు ఎప్పుడూ ఎస్సీలు, బీసీలు, ఎస్టీలు లేదా ఓబీసీల గురించి మాట్లాడలేదు. నేను హిందూత్వం గురించి మాత్రమే మాట్లాడుతాను. కానీ నేను ఈరోజు దాని గురించి మాట్లాడటానికి కారణం మీరు ప్రతి ఎన్నికల్లో బీసీ కార్డును ప్లే చేసి, బీసీ సమాజానికి మీరు మోసం చేస్తారు. అందుకే నేను ఈరోజు చెప్పాల్సి వచ్చింది.' అని కేంద్రమంత్రి కిషన్ రెడ్డిపై రాజాసింగ్ మాటల తూటాలను వదిలారు. మంగళవారం కూడా కేంద్రమంత్రి కిషన్ రెడ్డిపై ఎమ్మెల్యే రాజాసింగ్ ఆరోపణలు చేశారు. 'కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిజీ.. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో మీరు ఎన్ని ఓట్ల తేడాతో ఓడిపోతారు? జూబ్లీ హిల్స్ ప్రజలు మిమ్మల్ని అడుగుతున్నారు. బీఆర్ఎస్‌ను గెలిపిస్తారా? కాంగ్రెస్‌ను గెలిపిస్తారా..? అని సోషల్ మీడియాలో మిమ్మల్ని జనాలు అడుగుతున్నారు. జూబ్లీహిల్స్ అసెంబ్లీ సెగ్మెంట్ సికింద్రాబాద్ పార్లమెంట్ పరిధిలోకి వస్తుంది. మీ గౌరవం ప్రమాదంలో ఉందా ' అని రాజాసింగ్ వ్యాఖ్యలు చేశారు.

# కాకతీయలో ఫేస్ రికగ్నిషన్ అటెండెన్స్

**హనుమకొండ,అక్టోబర్15:** కాకతీయ విశ్వవిద్యాలయం లోని బోధనా, బోధనేతర సిబ్బంది, విద్యార్థులకు త్వరలో 'ఫేస్ రికగ్నిషన్ అటెండెన్స్' అమలులోకి తీసుకువస్తున్నట్లు రిజిస్ట్రార్ ప్రొఫెసర్ వల్లూరి రామచంద్రం వెల్లడించారు. బుధవారం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ కర్నాటి ప్రతాప్‌రెడ్డితో కమిటీ హాల్‌లో జరిగిన ప్రిన్సిపాళ్ల సమావేశంలో దీని గురించి చర్చించినట్లు ఆయన రామచంద్రం తెలిపారు



# హ్యామ్ రోడ్ల నిర్మాణంపై నేటి కేబినేట్‌లో నిర్ణయం



**అధికారులతో సమీక్షించిన మంత్రి కోమటిరెడ్డి**

**హైదరాబాద్, అక్టోబర్ 15:** హ్యామ్ రోడ్లు, టిమ్స్ హాస్పిటల్స్ వంటి పలు ప్రాజెక్టులపై చర్చించామని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తెలిపారు, గత ప్రభుత్వం రోడ్ల నిర్మాణంలో తీవ్ర నిర్లక్ష్యం చూపిన కారణంగా, ప్రభుత్వం హ్యామ్ విధానంలో పెద్ద ఎత్తున రాష్ట్ర రోడ్లు నిర్మించాలనే నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించారు. రోడ్లు, భవనాలు శాఖపై సమిక్ష నిర్వహించిన మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి నేటి కేబినెట్‌లో కీలక నిర్ణయం తీసుకోనున్నట్లు తెలిపారు. ఎర్రమంజిల్ ప్రధాన కార్యాలయంలోని సమావేశంలో మంత్రి సమీక్షించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రోడ్ల నిర్మాణంపై సీరియస్‌గా ఉన్నారని, రాష్ట్రంలో నాణ్యమైన రోడ్లు త్వరితగతిన పూర్తి చేయాలని దృష్టి సారిస్తున్నట్లు మంత్రి పేర్కొన్నారు. రేపు క్యాబినెట్‌లో తీసుకునే నిర్ణయం రాష్ట్ర రోడ్ల నిర్మాణానికి మైలురాయిగా ఉంటుందని, వచ్చే 30 నెలల్లో తెలంగాణలో 'దేశంలోనే బెస్ట్ రోడ్స్' అనే పేరుని అందించగల నిర్మాణాలు పూర్తి చేయాలని లక్ష్యం పెట్టుకున్నామని మంత్రి కోమటిరెడ్డి తెలిపారు. రోడ్ల నిర్మాణం దశలవారీగా, హ్యామ్ విధానం ప్రకారం అమలు చేయబడనుంది. అదేవిధంగా, పేద ప్రజలకు కార్పొరేట్ స్థాయి వైద్యం అందించే టిమ్స్ హాస్పిటల్స్ పనుల్లో వేగం పెంచి, అత్యంత త్వరలో ప్రారంభించేందుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తున్నట్లు కూడా ఆయన తెలిపారు.




# జూబ్లీహిల్‌లో నామినేషన్ వేసిన మాగంటి సునీత

**కెటిఆర్, తలసాని తదితరుల హాజరు**

**హైదరాబాద్, అక్టోబర్ 15:** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థిగా మాగంటి సునీత గోపీనాథ్ తొలి సెట్ నామినేషన్ వేశారు. షేక్‌పేటలోని తహశీల్దార్ కార్యాలయంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు, మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్, ఎమ్మెల్యేలు పద్మారావు, రావుల శ్రీధర్‌రెడ్డి, దీదీప్య రావు, విష్ణువర్ధన్‌రెడ్డి, రాజ్‌కుమార్ పటేల్, సమీనా యాస్మిన్‌తో కలిసి నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ అధికారికి అందజేశారు. ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ మృతి చెందడంతో జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలు జరుగుతున్న విషయం తెలిసిందే. ఉప ఎన్నికల కోసం ఎన్నికల సంఘం సోమవారం గెజిట్ నోటిఫికేషన్ జారీ చేసింది. ఈ నెల 21 వరకు నామినేషన్లు స్వీకరిస్తారు. 22న నామినేషన్ల పరిశీలన, 24న నామినేషన్ల ఉపసంహరణ పక్రియ ఉంటుంది. నవంబర్ 11న ఉప ఎన్నికల పోలింగ్ జరుగనుండగా.. అదే నెల 14న కౌంటింగ్ నిర్వహించనున్నారు.

# జూబ్లీహిల్స్ బీజేపీ అభ్యర్థిగా లంకల దీపక్ రెడ్డి



**హైదరాబాద్, అక్టోబర్ 15:** జూబ్లీహిల్స్ అసెంబ్లీ ఉప ఎన్నికకు అభ్యర్థిని భాజపా ప్రకటించింది. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక వేళ.. బీజేపీ అభ్యర్థిని ఆ పార్టీ అగ్రనాయకత్వం ఖరారు చేసింది. లంకల దీపక్‌రెడ్డి పేరు ఆ పార్టీ అధిష్ఠానం ఖరారు చేసింది. ఈ మేరకు పార్టీ వర్గాలు వెల్లడించాయి. 2023 ఎన్నికల్లోనూ దీపక్‌రెడ్డి జూబ్లీహిల్స్ భాజపా అభ్యర్థిగా పోటీ చేశారు. ప్రస్తుతం హైదరాబాద్ సెంట్రల్ జిల్లా అధ్యక్షుడిగా ఉన్నారు. అభ్యర్థి ఎంపిక కోసం నియోజకవర్గంలోని పలువురి సీనియర్ల పేర్లను బీజేపీ పరిగణలోకి తీసుకుంది. అందుకు సంబంధించిన జాబితాను రూపొందించి.. పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావు న్యూఢిల్లీ తీసుకు వెళ్లి.. బీజేపీ అధిష్టానం ముందు ఉంచారు. అధిష్టానం లంకల దీపక్ రెడ్డిని ఎంపిక చేసింది. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల నామినేషన్ పక్రియ మరికొద్ది రోజుల్లో ముగియనుంది. దాంతో ఇప్పటికే కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు తమ అభ్యర్థులను ప్రకటించాయి. బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీత.. బుధవారం నామినేషన్ దాఖలు చేసారు. అంతకు ముందు జూబ్లీహిల్స్ పెద్దమ్మ గుడిలో ఆమె ప్రత్యేక పూజలు నిర్వహించారు. మరోవైపు అధికార కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్.. ఎన్నికల ప్రచారంలో ఇప్పటికే దూసుకు పోతున్నారు. 2023 ఏడాది చివరిలో జరిగిన తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో జూబ్లీహిల్స్ నియోజకవర్గం నుంచి బీఆర్ఎస్ అభ్యర్థిగా మాగంటి గోపినాథ్ బరిలో దిగి గెలిచారు. అయితే అనారోగ్యం కారణంగా ఆయన ఇటీవల మరణించారు. దీంతో ఈ అసెంబ్లీ స్థానానికి ఉప ఎన్నిక అనివార్యమైంది. తాజాగా ఉప ఎన్నిక పోలింగ్‌కు కేంద్ర ఎన్నికల సంఘం షెడ్యూల్ విడుదల చేసింది. ఆ క్రమంలో మాగంటి గోపినాథ్ భార్య సునీతను బీఆర్ఎస్ పార్టీ తమ అభ్యర్థిగా బరిలో దింపింది. అలాగే నవీన్ యాదవ్ పేరును కాంగ్రెస్ ఖరారు చేసింది. ఇక బీజేపీ అభ్యర్థిగా లంకల దీపక్ రెడ్డి తాజాగా ప్రకటించింది. ఉప ఎన్నిక పోలింగ్ నవంబర్ 11వ తేదీన జరగనుంది. ఈ ఎన్నికల ఫలితాలు నవంబర్ 14వ తేదీన వెల్లడి కానున్నాయి. అయితే జూబ్లీహిల్స్ ఓటరు ఏ పార్టీకి పట్టం కట్టాడనేది ఆ రోజుతో తెలిపోనుంది. అనారోగ్య కారణాలతో ఈ ఏడాది జూన్ 8న బిఆర్ఎస్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ కన్నుమూశారు. ఆయన మృతితో ఉప ఎన్నిక అనివార్యమైంది.

# జర్నలిస్టుల సంక్షేమానికి ప్రాధాన్యత

**త్వరలో అక్రిడిటేషన్ పాలసీ ● మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**



**హైదరాబాద్, అక్టోబర్ 15:** రేవంత్‌రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం జర్నలిస్టుల సంక్షేమం కోసం నిరంతరం పనిచేస్తుందని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. పాత్రికేయుల కోసం ప్రభుత్వం అమలు చేసే సంక్షేమ కార్యక్రమాలు అర్హులైన జర్నలిస్టులకు అందేలా విధి విధానాలను రూపొందిస్తున్నామని తెలిపారు. బుధవారం నాడు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సచివాలయంలో మీడియా అకాడమీ ఛైర్మన్ కె.శ్రీనివాసరెడ్డి, సమాచార పౌరసంబంధాల శాఖ కమిషనర్ సిహెచ్. ప్రియాంక, సిపిఆర్వో మల్సూర్ తో కలిసి అక్రిడిటేషన్ పాలసీపై సుదీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ అర్హులైన జర్నలిస్టుల గౌరవాన్ని కాపాడేవిధంగా శాస్త్రీయ పద్దతిలో అక్రిడిటేషన్ పాలసీ ఉండాలని అధికారులను ఆదేశించారు. వీలైనంత త్వరగా అక్రిడిటేషన్ కార్డులను జారీ చేయడానికి ఈనెల చివరినాటికి పాలసీ విధివిధానాలను కొలిక్కితీసుకురావాలని ఆదేశించారు.

# ఘనంగా కలాం జయంతి వేడుకలు

**విద్యార్థులకు రోజూ స్నాక్స్ ఇవ్వాలని టీచర్ల నిర్ణయం**

**యాదగిరిగుట్ట, అక్టోబర్ 15:** రామన్నపేట మండలంలోని మునిపంపుల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం మాజీ రాష్ట్రపతి, దివంగత ఏపీజే అబ్దుల్ కలాం జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా హెచ్ఎం, ఉదాధ్యాయులు కలాం జీవితాన్ని, దేశానికి ఆయన చేసిన సేవలను విద్యార్థులకు వివరించారు. అనంతరం పాఠశాలలో ప్రతీరోజు ఉదయం, సాయంత్రం 9వ, 10వ తరగతుల విద్యారు&థలకు స్టడీ అవర్స్ నిర్వహిస్తున్నందున ఖాళీ కడుపులతో చదవడానికి విద్యార్థులు ఇబ్బంది పడకూడదనే ఉద్దేశంతో పాఠశాల ఉపాధ్యాయులందరూ స్నాక్స్ అందివ్వడానికి ముందుకొచ్చారు. ఈ సందర్భంగా విద్యార్థులు బాగా చదివి మంచి ఫలితాలు సాధించాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల గెజిటెట్ ప్రధానోపాధ్యాయుడు దొడ్డి స్వామి, ఉపాధ్యాయులు తిరుమల్ రెడ్డి, వెంకటేశ్వర్లు, మనోహర్ మంజుల, త్రివేణి ప్రసాద్, మంజుల, పాల్వంచ హరికిషన్, గాదె పారిజాత, అమరయ్య, గణేశ్ పాల్గొన్నారు.

## సంపాదకీయం



# అఫ్గనిస్తాన్‌కు స్నేహహస్తంలో దౌత్యనీతి

ప్రపంచం చాలా విస్తృతం అయిన ప్రాంతం. ఎవరితో అయినా మంచిగా ఉండడమే అవసరం. దౌత్యనీతి కూడా అంతే. ఫలానా వారి కూటమిలో ఉన్నాం కనుక ఇతరులతో సంబంధ బాధ్యాలు వద్దనుకునే రోజులు కావివి. ఎవరితో అయినా అంటే పొరుగుదేశాలతో సత్సంబంధాలు నెరపాల్సిందే. అఫ్గనిస్తాన్‌లో తాలిబన్ ప్రభుత్వం ఏర్పడ్డ తరవాత ఆ దేశ విదేశాంగ మంత్రి అమిర్‌ఖాన్ ముత్తఖీ ఇటీవల భారత్ రావడం, ఆ దేశం కూడా సత్సంబంధాలు కోరుకోవడానికి సూచికగా చూడాలి. మనం ఇరుగుపొరుగుతో మంచిగా ఉండాలని చూడడంలో తప్పులేదు. పాక్‌తో కూడా స్నేహహస్తం చాచినా అందిపుచ్చుకోలేని దౌర్భాగ్యం పాక్ పాలకులది. వారు భారత్‌లో ఉగ్రవాదులను ఉసిగొల్పుతున్న క్రమంలో ఇటీవల ఆపరేషన్ సిందూర్ తో గట్టిగా బుద్ధి చెప్పాం. అయినా దాని గుణం మారడం లేదు. ముఖ్యంగా తాలిబన్లకు పాక్‌తో గొడవులు ఉన్నాయి. మనతో ఎలాంటి గొడవు లేవు. ఈ క్రమంలో మనతో బంధం పటిష్టం చేసుకోవాలని, మన సాయం పొందాలని అఫ్గనిస్తాన్ కోరుకుంటోంది. దీనిని అంగీకరించడం ద్వారా పాక్‌కు చెక్ పెట్టే అవకాశం వచ్చింది. అఫ్ఘాన్‌తో స్నేహం వల్ల ప్రయోజనాలే తప్ప నష్టం లేదని విదేశాంగ నిపుణులు కూడా చెబుతు న్నారు. ఇదో రకంగా వ్యూహాత్మక అడుగుగా భావిస్తున్నారు. అలాగే చైనా, అమెరికాలకు చెక్ పెట్టే అవకాశం కూడా ఉంది. నిజానికి ఏ దేశ దౌత్య నీతి అయినా దాని సొంత ప్రయోజనాలకు అనుగుణంగా ఉంటుంది. అన్ని దేశాలూ స్వీయ ప్రయోజనాలకు అనుగుణంగా నడుచుకుంటాయి. రష్యాతో చమురు బేరంపై అమెరికా కక్షకట్టినా మనం పెద్దగా పట్టించుకోలేదు. సుంకాలు విధించినా మనం బెదరలేదు. ఇప్పుడు అమెరికాకు మెల్లగా తెలిసి వస్తోంది. భారత్ పవర్ ఏమిటో ట్రంప్ రుచి చూస్తున్నారు. ఈ క్రమంలో తాలిబాన్లతో చిగురిస్తున్న భారత మైత్రి కూడా అంతే. మనతో స్నేహం కోసం వచ్చిన వారిని కాదనలేం. అలాగే తాలిబన్ ప్రభుత్వాన్ని ఇప్పటికీ గుర్తించలేదు. ఓ రకంగా చెప్పాలంటే ఇదొక ఆసక్తికరమైన పరిణామంగానే చూడాలి. దీనిని కొందరు రాజకీయం చేస్తూ...తాలిబన్లతో జతకట్టడమేంటని విమర్శలు చేస్తున్నారు. ఇది వారి సంకుచిత ఆలోచనలను సూచిస్తుంది. భారతీయ జనతా పార్టీ నేతృత్వంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం ఇలా వ్యవహరించడమేంటని దేశంలోని కొందరికి సహజంగా అశ్చర్యం కలిగించవచ్చు. కానీ విదేశాంగ విధానంలో ఇదో గొప్ప ముందడుగుగా చూడాలి. అఫ్ఘానిస్తాన్‌లోని తాలిబాన్లకు పాలానుభవం తక్కువ. మతఛాందసమే వారి ఎజెండా. అయితే దేశంలో ఇది సాగినా ప్రపంచంలో సాగదు. అందుకే వారు కూడా చెలిమి కోసం పరితపిస్తున్నారు. ఈ కారణంగానే వారు పాక్‌తో వైరం కారణంగా భారత్‌కు చేరువవుతున్నారు. అఫ్ఘానిస్తాన్ తాలిబాన్ల ప్రభుత్వాన్ని రష్యా మినహా భారత్‌తో సహా ప్రపంచ దేశాలు ఏవీ ఇప్పటి వరకు గుర్తించలేదు. అఫ్ఘానిస్తాన్ విదేశీ వ్యవహారాల మంత్రి అమిర్‌ఖాన్ ముత్తఖీని మోదీ సర్కారు స్వాగతించడం మారుతోన్న దౌత్య సమీకరణాలకు సంకేతంగా చూడాలి. తాలిబాన్లు అనేవారిని సోవియట్ రష్యాకు వ్యతిరేకంగా పాక్,అ అమెరికా, ఇరాన్, ఇరాక్ లాంటి దేశాలు పెంచి పోషించాయి. అఫ్ఘానిస్తాన్‌లో సోవియట్ సేనలకు వ్యతిరేకంగా పోరాటం చేయడానికి అమెరికాతో సహా పాశ్చాత్య దేశాలన్నీ కలిసికట్టుగా పాక్ సహకారంతో తాలిబాన్లను రూపొందించారు. వీరంతా తిరుగుబాటు చేసి ఆనాటి దేశ అధ్యక్షుడు నజీబుల్లాను పదవీచ్యుతిడిని చేసి ఉరితీసి చంపారు. తాలిబాన్లకు వ్యతిరేకంగా పోరాడిన అహ్మద్ షా మసూద్‌కు భారత్ అన్ని విధాలుగా సహాయమందించింది. తాలిబాన్ల మొదటి ప్రభుత్వం 1996-2001లో అఫ్ఘానిస్తాన్‌లో పాకిస్థాన్‌కు ఆడింది ఆటగా సాగింది. ఆ తర్వాత అమెరికా, నాటో దేశాల చేతుల్లో కీలు బొమ్మలు అయిన పాలకులు 2021 వరకు అఫ్ఘానిస్తాన్‌ను పరిపాలించినా తాలిబాన్లను నిర్మూలించలేకపోయారు. అమెరికా నిష్క్రమణ అనంతరం 2021లో అఫ్ఘానిస్తాన్‌లో మళ్లీ అధికారాన్ని స్వాధీనం చేసుకున్న తాలిబాన్లు ఈ సారి పాక్ పాలకుల కనుసన్నలలో కాకుండా స్వతంత్రంగా బాహ్య ప్రపంచం వైపు చూడడం మొదలుపెట్టారు. పాకిస్థాన్‌తో విబేధిస్తూ తమ దేశ ప్రయోజనాలకే ప్రాధాన్య మివ్వడం ప్రారంభించారు. దీనికితోడు వారి సరిహద్దు సమస్య తీవ్రంగా ఉంది. ఫక్తూన్ ప్రాంతం తమదని వారు బ్రిటిష్ కాలం నుంచే పోరాడుతున్నారు. ఓ రకంగా బ్రిటిష్ గీసిన సరిహద్దును అఫ్ఘాన్లు ఎప్పుడూ సమర్థించడం లేదు. అంగీకరించడం లేదు. దాయాది దేశానికి ఊపిరాడనివ్వకుండా చేస్తోన్న తాలిబాన్లతో భారత్ వ్యూహాత్మక స్నేహం మన దేశ ప్రయోజనాలు లక్ష్యంగా ఉన్నదడంలో ఎలాంటి సందేహం లేదు. భారత్‌కు చెప్పుకోదగ్గ ఈ దౌత్య విజయం డోనాల్డ్ ట్రంప్ చేసిన గాయాల తర్వాత ఒక ఉపశమనంగా చూడాలి. గతంలో పాకిస్థాన్ చెప్పినట్లుగా తాలిబాన్ల అధినాయకుడు ముల్లా ఉమర్ నడువగా ఇప్పుడు అతని కుమారుడు, ప్రస్తుత రక్షణమంత్రి ముల్లా యాఖూబ్ మాత్రం భిన్నంగా నడుచుకుంటున్నాడు. అఫ్ఘానిస్తాన్ విదేశీ వ్యవహారాల మంత్రి ముత్తఖీ భారత విదేశాంగ మంత్రి జైశంకర్‌తో సమావేశం కావడం పాకిస్తాన్‌ను కలవరపరిచిందనే చెప్పాలి. ఓవైపు అంతర్గత దాడులు, వేర్పాటు వాదలు విజృంభణ వంటి సమస్యలు ఎదుర్కొంటున్న పాక్ ఈ పరిణామాన్ని ఊహించలేదు. అమెరికాతో జతకట్టిన సంబంరంలో భారత్‌కు పక్కలో బల్లెంగా మారాలని కలలు కంటున్న తరుణంలో ఇది ఓ కొత్త తలనొప్పి అని చెప్పక తప్పదు. ఇకపోతే పహల్గాంలో ఉగ్రదాడిని పాకిస్థాన్ పేరు ప్రస్తావిస్తూ అఫ్ఘానిస్తాన్ మాత్రం నిర్ద్వంద్వంగా ఖండించింది. ఇది మాములు విషయం కాదు. భారత దౌత్యనీతికి విజయం. మొత్తంగా మనకు వ్యతిరేకంగా అమెరికా పాక్‌ను దువ్వడం, అఫ్గాన్ మనకు చేరువ కావడం అన్నది ప్రపంచంలో మారుతున్న సమీకరణాల కు సంకేతంగా చూడాలి. ఇందులో దేశ ప్రయోజనాలే తప్ప మరోటి ఎంతమాత్రం లేదు. అఫ్గాన్ ద్వారా మనం లబ్ది పొందే అవకాశం దక్కడంతో పాటు, పాక్‌కు చెక్ పెట్టేందుకు మరింత బలం చేకూరిందనే చెప్పాలి.

# ఉరితీతా.. ప్రాణాంతక ఇంజక్షనా?

- మరణశిక్ష అమలులో పాతవిధానమే
- సుప్రీంకు కేంద్రం స్పష్టీకరణ




**న్యూఢిల్లీ, అక్టోబర్ 15:** మరణశిక్షఅమలు విధానాన్ని మార్చే ఉద్దేశం లేదని కేంద్ర ప్రభుత్వం కోర్టుకు తెలిపింది. దేశంలో మరణశిక్ష పడిన ఖైదీలకు ప్రస్తుతం అనుసరిస్తున్న ఉరితీత విధానాన్ని తొలగించాలని కోరుతూ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలైంది. ఈ పిటిషన్‌పై బుధవారం అత్యున్నత న్యాయస్థానం విచారణ జరిపింది. అయితే కేంద్రం ఇచ్చిన సమాధానంతో ధర్మాసనం అసంతృప్తి వ్యక్తం చేసింది. కాలానుగుణంగా మార్పులను తీసుకొచ్చేందుకు కేంద్రం సిద్ధంగా లేకపోవడమే ఇక్కడ సమస్య అని కోర్టు వ్యాఖ్యానించింది. ఈ పిటిషన్‌ను సీనియర్ న్యాయవాది రిషి మల్హోత్రా దాఖలు చేశారు. కనీసం మరణశిక్ష పడిన ఖైదీకి.. ఉరితీతా? లేదా ప్రాణాంతక ఇంజెక్షనా? అని ఎంచుకునే అవకాశమైనా ఇవ్వాలని పిటిషనర్ కోరారు. అమెరికాలోని 49 రాష్ట్రాలు మరణశిక్ష అమలులో ప్రాణాంతక ఇంజెక్షన్ విధానాన్ని అనుసరిస్తున్నాయి. దీని వల్ల మరణ సమయంలో శిక్షపడ్డ నేరస్థుడికి తక్కువ వేదన ఉంటుందని ఇప్పటికే పలు అధ్యయనాల్లో తేలిందని పిటిషనర్ అన్నారు. దీనిపై ధర్మాసనం స్పందిస్తూ.. పిటిషనర్ ప్రతిపాదనను కేంద్రం దృష్టికి తీసుకెళ్లాలి దాన్ని పరిగణించేలా చూడాలని ప్రభుత్వం తరఫున వాదిస్తున్న న్యాయవాదికి సూచించారు. అయితే, పిటిషనర్ సూచన సాధ్యమయ్యేది కాదని.. దాన్ని ఇప్పటికే తమ కౌంటర్ అఫిడవిట్‌లో పేర్కొన్నట్లు కేంద్రం తరఫు కౌన్సిల్ కోర్టుకు వివరించింది. ఇది విధానపరమైన నిర్ణయమని, దీనిపై ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాల్సి ఉందని పేర్కొన్నారు. ఇందుకోసం నిపుణుల కమిటీ ఏర్పాటు చేసే అంశాన్ని గతంలో పరిశీలించినట్లు కోర్టుకు తెలిపారు. కేంద్రం సమాధానంపై ధర్మాసనం ఒకింత అసహనం వ్యక్తం చేసింది. కాలానుగుణంగా ఎన్నో అంశాల్లో మార్పులు వచ్చాయి. కానీ, ప్రభుత్వం మాత్రం ఆ మార్పులను స్వీకరించేందుకు సిద్ధంగా లేదు. అదే ఇక్కడ సమస్యగా మారిందని వ్యాఖ్యానించింది. అయితే, ప్రస్తుతానికి దీనిపై తాము ఎలాంటి విధానపరమైన ఆదేశాలు ఇవ్వలేమని పేర్కొంది. అనంతరం ఈ పిటిషన్‌పై తదుపరి విచారణను నవంబరు 11వ తేదీకి వాయిదా వేసింది.


# వందేభారత్ 4.0 వర్షన్ అభివృద్ధి

## కేంద్ర రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్

**న్యూఢిల్లీ, అక్టోబర్ 15:** భారతదేశపు సెమీ-హై-స్పీడ్ రైళ్ల జాబితాలో తర్వాత వర్షన్ రానుంది. వందేభారత్ 4.0 ను అభివృద్ధి చేయనున్నట్లు రైల్వేమంత్రి అశ్వినీ వైష్ణవ్ బుధవారం ప్రకటించారు. ఎగుమతి గిరాకీలకు అనుగుణంగా దాని రూపకల్పన ఉంటుందని వెల్లడించారు. రైళ్ల ఆధునిక సాంకేతికత విషయంలో దేశాన్ని గ్లోబల్ సప్లయిర్‌గా మార్చేదిశగా ఇది కీలక అడుగు కానుందని వెల్లడించారు. సీఐఐ ఇంటర్నేషనల్ రైల్ కాన్ఫరెన్స్‌లో కేంద్రమంత్రి మాట్లాడారు. మోదీ ప్రభుత్వం రైల్వేల అభివృద్ధిపై బలంగా దృష్టి సారించిందని వెల్లడించారు. 11 ఏళ్లలో 35,000 కిలోమీటర్ల మేర రైల్వే ట్రాక్‌ల నిర్మాణం జరిగిందని చెప్పారు. జపాన్ బుల్లెట్ రైల్ నెట్‌వర్క్ మాదిరిగానే హైస్పీడ్ ప్యాసింజర్ రైల్ కారిడార్‌ను అభివృద్ధి చేయాలని ప్రభుత్వం యోచిస్తున్నట్లు చెప్పారు. గరిష్ఠంగా గంటకు 350 కి.మీ వేగంతో రైలు ప్రయాణించేలా వాటి డిజైన్ ఉంటుందని తెలిపారు.

# మేరా బూత్ సబ్సే మజబూత్' ప్రోగ్రాం

## బీహార్‌లో బూత్ వర్కర్లకు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ దిశానిర్దేశం



**న్యూఢిల్లీ, అక్టోబర్ 15:** బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఓటర్లకు చేరువ-య్యేందుకు బిజెపి కార్యకర్తలు ఇంటింటికీ వెళ్లాలని ప్రధాని మోడీ సూచించారు. అక్కడ అనుసరించాల్సిన వ్యూహంపై ఆ రాష్ట్ర బీజేపీ బూత్ వర్కర్లకు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ దిశానిర్దేశం చేశారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలను నేరుగా కలుసుకుని తెలియజేయాలని సూచించారు. 'మేరా బూత్ సబ్సే మజబూత్' ప్రోగ్రాంలో భాగంగా 'నమో యాప్' ద్వారా ప్రధానమంత్రి పార్టీ కార్యకర్తలతో బుధవారంనాడు సంభాషించారు. 'ప్రతి కార్యకర్త తమ తమ ఏరియాల్లో మోదీనే. నా తరఫున ప్రభుత్వ పథకాలపై ప్రజలకు గ్యారెంటీ ఇవ్వండి' అని మోదీ సూచించారు. ప్రభుత్వ పథకాలకు, పౌరులకు మధ్య వారధిగా కార్యకర్తలు నిలవాలన్నారు. ప్రభుత్వ పథకాలతో ప్రజలకు ఏవిధమైన లబ్ది చూకూరుతోందో ఇంటింటికి వెళ్లి వారికి వివరించాలని కోరారు. ఐక్య ఎన్డీయే ఈ ఎన్నికల్లో విజయాన్ని సాధించి, రాష్ట్రంలో సుపరిపాలన కొనసాగేలా చూడాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. దీపావళి పండుగ వస్తున్నందున ఇంటింటికి వెళ్లి జీఎస్టీ తగ్గింపుతో మహిళలకు ఏవిధంగా లబ్ది చేకూరుతోందో వివరించాలని, అందుకు సంబంధించిన డాటాను ఫోన్లలో రెడీ చేసుకుని ఆయా కుటుంబాలకు షేర్ చేయాలని సూచించారు. ఈసారి బిహార్‌లో రెండుసార్లు దీపావళి రానుందని, మొదటిది అక్టోబర్ 20న అయితే రెండవది నవంబర్ 14న ఎన్డీయే సాధించబోయే విజయోత్సవమని అన్నారు.

# అంతరిక్ష మిషన్లలో ఏఐ

## రోబోటిక్స్ బిగ్ డేటా వంటివాటి ఉపయోగం

## ఇస్రో ఛైర్మన్ వి. నారాయణన్ వెల్లడి



**బెంగళూరు,అక్టోబర్ 15:** అంతరిక్ష మిషన్లలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్(ఏఐ), రోబోటిక్స్ బిగ్ డేటా వంటివాటిని ఉపయోగించడానికి చర్యలు తీసుకుంటున్నామని ఇస్రో ఛైర్మన్ వి. నారాయణన్ అన్నారు. వికసిత భారత్‌కు దూతగా 2040లో భారతీయ వ్యోమగామి చందమామపై అడుగుపెట్టనున్నాడని నారాయణన్ పేర్కొన్నారు. అంతరిక్ష రంగ అభివృద్ధి కోసం ప్రస్తుతం ఇస్రో అనేక ప్రతిష్టాత్మక ప్రాజెక్టులు చేపట్టినట్లు నారాయణన్ వెల్లడించారు. వాటిలో 80వేల కేజీలను మోసుకెళ్లే రాకెట్లను తయారుచేయడం, 2026లో వ్యోమమిత్ర అనే రోబోను అంతరిక్షంలోకి పంపడం, 2035 నాటికి జాతీయ అంతరిక్ష కేంద్రం, చంద్రుడిపై అధ్యయనం కోసం వీనస్ ఆర్బిటర్ మిష ఏర్పాటు వంటి లక్ష్యాలను ఏర్పరుచు కున్నామన్నారు. 2027లో చేపట్టబోయే మానవ సహిత గగనయాత్ర మిషన్ ట్రాక్‌లో ఉందని వెల్లడించారు. 2040 నాటికి తొలి మానవసహిత జాబిల్లి యాత్ర చేపట్టాలని ప్రధాని దిశానిర్దేశం చేశారని..అందుకు అనుగుణంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. 2047 నాటికి అభివృద్ధి చెందిన దేశంగా భారత్ మారేందుకు అంతరిక్ష కార్యక్రమంలో ఈ యాత్ర కీలకపాత్ర పోషిస్తుందన్నారు. పీటీఐకి ఇచ్చిన ఇంటర్వ్యూలో ఇస్రో ప్రణాళికలను పంచుకున్న వి. నారాయణన్ గగన్‌యాన్‌లో భాగంగా తాము మరిన్ని ప్రయోగాలకు సిద్ధమవుతున్నట్లు తెలిపారు. చంద్రుడి ఉపరితల నమూనాలను భూమికి తీసుకొచ్చేందుకు 2027లో ప్రతిష్ఠాత్మక చంద్రయాన్-4 ప్రయోగాన్ని చేపట్టనున్నట్లు వివరించారు. కొన్నేళ్ల క్రితం అంతరిక్షరంగంలో రెండు లేక మూడు స్టార్టప్‌లు మాత్రమే ఉండేవని.. ప్రస్తుతం ఉపగ్రహ తయారీ, ప్రయోగ సేవలు, అంతరిక్ష ఆధారిత డేటా విశ్లేషణలపై అధ్యయం కోసం 300 కంటే ఎక్కువ స్టార్టప్‌లు పనిచేస్తున్నాయని ఇస్రో చీఫ్ అన్నారు. వ్యవసాయం, విపత్తు ప్రతిస్పందన, నిర్వహణ, టెలికమ్యూనికేషన్, రియల్-టైమ్ రైలు, వాహన పర్యవేక్షణలో ఉపగ్రహ ఆధారిత అనువర్తనాల అధ్యయనానికి ఇవి ఉపయోగపడతాయన్నారు.

# తమిళనాడులో బాంబు బెదిరింపులు


**చెన్నై, అక్టోబర్ 15 :** తమిళనాడులో మరోసారి బాంబు బెదిరింపులు కలకలం రేపాయి. చెన్నైలోని పలు విదేశీ రాయబార కార్యాలయాలతో పాటు ప్రముఖ మ్యూజిక్ డైరెక్టర్ ఇళయరాజా స్టూడియోకు ఈ తరహా బెదిరింపులు వచ్చాయి. దీంతో అప్రమత్తమైన పోలీసులు దర్యాప్తు చేపట్టి ఆయా ప్రాంతాల్లో తనిఖీలు చేశారు. చెన్నైలోని అమెరికా, రష్యా, ఇంగ్లాండ్, థాయిలాండ్, శ్రీలంక, సింగపూర్ కార్యాలయాలకు గుర్తుతెలియని వ్యక్తుల నుంచి ఈ మెయిల్స్ వచ్చాయి. బాంబు పేలుళ్లు జరగనున్నట్లు ఆ సందేశాల సారాంశం. దీంతో పోలీసులు ఆయా కార్యాలయాల వద్ద ముమ్మరంగా సోదాలు చేపట్టారు. టి.నగర్‌లోని ఇళయరాజా స్టూడియోకు మంగళవారం బాంబు బెదిరింపు వచ్చింది. డీజీపీ ఆఫీసుతో పాటు ఇళయరాజాకు మెయిల్ ద్వారా ఈ బెదిరింపులు వచ్చినట్లు తెలుస్తోంది. సమాచారమందుకున్న పోలీసులు వెంటనే బాంబ్ స్క్వాడ్‌తో స్టూడియోకు చేరుకొని తనిఖీలు చేపట్టారు. అయితే, అక్కడ ఎలాంటి పేలుడు పదార్థాలు లభించలేదు. దీంతో దాన్ని నకిలీ బెదిరింపుగా తేల్చారు.



# కాందహార్‌లో పాక్ వైమానిక దాడులు

## 12మంది అఫ్గన్ పౌరుల మృతి

**ఇస్లామాబాద్,అక్టోబర్ 15:** కాందహార్ ప్రావిన్స్‌లోని పాకిస్థాన్-ఆఫ్ఘనిస్థాన్ సరిహద్దులో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. పాకిస్థాన్ దళాలు జరిపిన వైమానిక దాడుల్లో 12మందికి పైగా ఆఫ్ఘన్ పౌరులు మృతి చెందినట్టు తెలుస్తోంది. ఇది తాలిబన్ - పాకిస్థాన్ దళాల మధ్య తాజాగా కాల్పులకు దారితీశాయి. దీంతో రెండు పాత మిత్రదేశాల మధ్య వైరం తీవ్రతరమైంది. దీనిపై ఇరుపక్షాలూ ఒకరిపై మరొకరు ఆరోపణలు గుప్పించుకున్నాయి. బుధవారం ఉదయం, కాందహార్‌లోని స్పిన్ బోల్డాక్ జిల్లాపై పాకిస్థాన్ దళాలు తేలికపాటి, భారీ ఆయుధాలతో దాడులు ప్రారంభించాయి. ఫలితంగా 12మందికి పైగా ఆఫ్ఘాన్ పౌరులు అమరులయ్యారు. కనీసం 100 మంది గాయపడ్డారని ఆఫ్ఘన్ ప్రభుత్వ ప్రతినిధి జబిహుల్లా ముజాహిద్ తెలిపారు. పాకిస్థాన్ చేసిన దాడి.. ఒక నివాస భవనాన్ని తాకడంతో ఆ ఇంట్లో చాలామంది పిల్లలు చనిపోయినట్టు తెలుస్తోంది. గాయపడ్డ వారిని హుటాహుటిన ఆసుపత్రికి తరలించారు. దీంతో ఆఫ్ఘన్ దళాలు కూడా ప్రతీకార చర్యకు దిగాయి. కాగా, పాకిస్థాన్ జరిపిన దాడిలో 15మంది పౌరులు మరణించారని ంఈఖ వార్తా సంస్థ నివేదించింది. గాయపడిన వారిలో 80మందికి పైగా మహిళలు, పిల్లలు ఉన్నారని తెలిపింది. బుధవారం నాడు కాబూల్ శివార్లలో ఒక ఇంధన ట్యాంకర్ పేలింది. ఫలితంగా, భారీ అగ్నిప్రమాదం సంభవించిందని టోలోన్యూస్ నివేదించింది. వివాదం తగ్గే సూచనలు కనిపించకపోవడం, పాకిస్థాన్ మంత్రులను చర్చలకు ఆఫ్ఘనిస్తాన్ అనుమతించకపోవడంతో మధ్యవర్తులుగా వ్యవహరించడానికి ఖతార్, సౌదీ అరేబియాకు ఇస్లామాబాద్ ఫోన్ చేసినట్టు తెలుస్తోంది.



# ప్రజలు మెచ్చేలా సుపరిపాలన

మొదటి పేజీ తరువాయి

సీఎం సూచించారు. దీపావళి పండుగ తర్వాత కూడా సూపర్ జీఎస్టీ ద్వారా పన్నుల తగ్గింపు, తద్వారా ధరలు తగ్గిన అంశాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని పేర్కొన్నారు. జీఎస్టీ 2.0 సంస్కరణల వల్ల కలిగే లబ్ధిని స్లైడ్స్ ద్వారా సినిమా థియేటర్లలో ప్రదర్శించాలని సీఎం సూచించారు. వివిధ శాఖలు అందించే ప్రభుత్వ సేవలపై టెక్నాలజీ డేటా ఆడిటింగ్ ద్వారా సంతృప్త స్థాయిని అంచనా వేస్తామని సీఎం స్పష్టం చేశారు. క్షేత్రస్థాయిలో వాస్తవాలకు అధికారులు ఇచ్చే సమాచారానికి పొంతన ఉండాలని సీఎం అన్నారు. సామాన్యుడికి మెరుగైన సేవలు అందించటమే లక్ష్యంగా పనిచేస్తున్నట్టు ముఖ్యమంత్రి వెల్లడించారు. వన్ గవర్నమెంట్ వన్ సిటిజన్ అన్న విధానంతో సమర్ధవంతంగా ప్రజలకు సేవలందిస్తామని అన్నారు. దీనిపై నవంబరు మొదటి వారంలో మంత్రులు, కార్యదర్శులు, కలెక్టర్ల పనితీరును మదింపు చేస్తామని సీఎం అన్నారు. ఇన్సిడెంట్ మేనేజ్మెంట్ సిస్టం ద్వారా వేర్వేరు ఘటనల్ని సమన్వయంతో పర్యవేక్షించటంతో పాటు త్వరితగతిన బాధితులకు స్వాంతన కలిగించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే ఈ అంశాలను ఎప్పటికప్పుడు ప్రజలకు తెలియచేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో ట్రాఫిక్ చలానాల పేరిట వాహనదారులను ఇబ్బందులు పెట్టవద్దని సీఎం సూచించారు. రాష్ట్రంలోని కొన్ని అంశాలను రాజకీయంగా ఉపయోగించుకుని నేరాలు చేసేందుకు కొందరు ప్రయత్నాలు చేస్తున్నారని.. ఈ తరహా వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని సీఎం సూచించారు. పీపీపీ విధానంలో మెడికల్ కళాశాలలు నిర్మిస్తుంటే ..ప్రైవేటు పరం చేస్తున్నారంటూ దుష్ప్రచారం చేస్తున్నారని సీఎం ఆక్షేపించారు. పీపీపీ ద్వారా వచ్చే మెడికల్ కాలేజీల్లో పేద విద్యార్థులకు అదనంగా మరిన్ని సీట్లు అందుబాటులోకి రావటంతో పాటు పేదలకు నాణ్యమైన ఉచిత వైద్యం కూడా లభిస్తుందని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. అంబేద్కర్ విగ్రహానికి నిప్పు పెట్టి ప్రభుత్వంపై ప్రజల్లో వ్యతిరేకత పెంచేందుకు కూడా కొందరు కుట్రలు చేశారని.. సకాలంలో సాంకేతికత వినియోగించి వారి బండారం బయట పెట్టామన్నారు. ఇప్పుడు నకిలీ మద్యం తయారు చేసి తిరిగి ప్రభుత్వంపై బురద చల్లే ప్రయత్నం చేస్తున్నారని ముఖ్యమంత్రి అన్నారు. ఈ సమీక్షకు సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్ధసారధి, ఐటీ, ఆర్టీజీఎస్, ఎక్సైజ్, భూగర్భ జల వనరుల శాఖ అధికారులు హాజరయ్యారు.

# మోడీ పర్యటనను విజయవంతం చేద్దాం

**అమరావతి,అక్టోబర్15(ఆర్ఎన్ఎ):** ప్రధాని మోడీ ఒకరోజు పర్యటనను విజయవంతం చేయాలని కూటమి నేతలకు ముఖ్యమంత్రి చంద్రబాబు పిలుపునిచ్చారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ శ్రీశైలం, కర్నూలు పర్యటనలను గ్రాండ్ సక్సెస్ చేద్దామన్నారు. డబుల్ ఇంజిన్ సర్కార్ విధానాలతో రాష్ట్రానికి అనేక ప్రయోజనాలు చేకూరుతున్నాయని తెలిపారు. ఏపీలో గురువారం ప్రధాని నరేంద్ర మోదీ పర్యటనపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు బుధవారం టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. మంత్రులు, నంద్యాల, కర్నూలు జిల్లా కూటమి ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, నేతలతో సీఎం మాట్లాడారు. కేంద్ర సహకారంతో అనేక పాలసీలు, సంక్షేమ కార్యక్రమాలతో రాష్ట్రానికి పెద్దఎత్తున లాభం చేకూరు తోందని అన్నారు. ఏపీలో గూగుల్ ఏఐ డేటా హబ్ ఏర్పాటు చేసేందుకు ఢిల్లీలో నిన్న గూగుల్ సంస్థతో ఒప్పందం చేసుకున్నామని ఇది చారిత్రాత్మక నిర్ణయమని హర్షం వ్యక్తం చేశారు సీఎం. 1998లో మైక్రోసాఫ్ట్ హైదరాబాద్ రాకతో ఐటీ ఎకో సిస్టం ఏర్పడి.. నాలెడ్జి ఎకనామికి పునాది పడిందని గుర్తుచేశారు. ఏపీకి గూగుల్ డేటా హబ్ రావటంలో ప్రధాని మోదీ, కేంద్రమంత్రులు నిర్మలా సీతారామన్, అశ్వనీ వైష్ణవ్ చొరవ ఉందన్నారు. గూగుల్ రావడానికి ఐటీ మంత్రి లోకేష్ ప్రధాన పాత్ర పోషించారని తెలిపారు. అధికారంలోకి వచ్చిన వెంటనే గూగుల్ ప్రతినిధులతో సంప్రదించి రాష్ట్రానికి వచ్చేలా చేశారన్నారు. అతిపెద్ద ఏఐ డేటా హబ్ ఏర్పాటుకు 15 బియన్ డాలర్ల పెట్టుబడితో గూగుల్ ముందుకు వచ్చిందని.. దేశంలోనే ఇది అతిపెద్ద విదేశీ ప్రత్యక్ష పెట్టుబడి అని సీఎం పేర్కొన్నారు. విభజనతో ఎదుర్కొన్న ఇబ్బందుల కంటే గత పాలకులు చేసిన విధ్వంసంతో రాష్ట్రం తీవ్రంగా నష్టపోయిందని వ్యాఖ్యలు చేశారు. పాలనా పరంగా అనేక తప్పులు చేశారని... వాటిని సరి చేయడానికే చాలా సమయం పట్టిందన్నారు. యోగాంధ్ర, అమరావతి రీస్టార్ట్ లాంటి కార్యక్రమాలను విజయవంతం చేశామన్నారు. ఇప్పుడు ప్రధాని మోదీ పాల్గొనే సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ కార్యక్రమాన్ని కూడా విజయవంతం చేద్దామని పిలుపునిస్తున్నట్లు తెలిపారు. జీఎస్టీ 2.0 సంస్కరణలతో ఒక్కో కుటుంబానికి రూ.15 వేలు ఆదా అవుతుందన్నారు. నెక్స్ జెన్ సంస్కరణలపై నెల్లాళ్లుగా విస్తృత ప్రచార కార్యక్రమం నిర్వహిస్తున్నామని చెప్పారు. రాయలసీమకు పెద్ద ఎత్తున పరిశ్రమలు తీసుకొస్తున్నామని.. సీమ జిల్లాలు ఉద్యావన పంటలకు కేంద్రంగా మారాయన్నారు. రాష్ట్రంలో పోర్టులు, రైల్వేల కనెక్టివిటీ ద్వారా సంపద సృష్టి జరుగుతోందని అన్నారు ముఖ్యమంత్రి. గత పాలకులు సీమలోని సాగునీటి ప్రాజెక్టులకు కనీసం 2 వేల కోట్లు కూడా ఖర్చు చేయలేదని విమర్శించారు. రాయలసీమ టూరిజం డెస్టినేషన్‌గా మారుస్తామని ప్రకటించారు. తిరుపతి, శ్రీశైలం, గండికోట లాంటి ప్రాంతాలను పర్యాటకంగా అభివృద్ధి చేస్తున్నామన్నారు. హెల్తీ, వెల్తీ, హ్యాపీ ఏపీ సాధనే లక్ష్యంగా అంతా పనిచేయాలని సూచించారు. రేపు కూడా ప్రధాని రూ.13 వేల కోట్ల విలువైన ప్రాజెక్టుల శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేస్తారని తెలిపారు. కర్నూలులో జీఎస్టీపై ప్రధాని సభకు సభకు వచ్చే వారికి ఇబ్బందులు లేకుండా ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుందన్నారు. గ్రామ స్థాయి నుంచి మూడు పార్టీల నేతలు సమన్వయంతో ఈ సభను విజయవంతం చేయాలని కోరారు. కూటమి నేతలంతా కలిసి ఓ మోడల్ స్టేట్‌గా రాష్ట్రాన్ని అగ్రస్థానంలో నిలపాలని అన్నారు. ప్రధాని మోదీ రాకతో శ్రీశైల క్షేత్రానికి ఒక మహర్ధశ రాబోతోందని చెప్పుకొచ్చారు. తిరుమల తర్వాత జ్యోతిర్లింగం, శక్తిపీఠం ఉన్న క్షేత్రంగా శ్రీశైలం అభివృద్ధి చేస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. ఇక గూగుల్ సంస్థను ఏపీకి తేవటంలో సీఎం, మంత్రి నారా లోకేష్ కృషి ప్రశంసనీయమని టెకాన్ఫరెన్స్‌లో మంత్రులు, నేతలు కొనియాడారు.

# నకిలీ మద్యం నివారణకు కఠిన చర్యలు

మొదటి పేజీ తరువాయి

రోజూ మద్యం దుకాణాల్లో ర్యాండమ్‌గా తనిఖీ చేసి, వివరాలను దుకాణంలోని రిజిస్టర్‌లో నమోదు చేయాలి. డిపో నుంచి మద్యం అందాక కనీసం 5 శాతం సీసాలు స్కాన్ చేయాలి. తనిఖీల్లో నకిలీ మద్యం గుర్తిస్తే ఎక్సైజ్ సిబ్బందికి ఫిర్యాదు చేయాలి. నకిలీ మద్యం దొరికితే లైసెన్స్ రద్దు చేసి చర్యలు చేపట్టాలని ఆదేశాలు జారీ చేశారు. నకిలీ మద్యంపై ఫిర్యాదులకు పర్యవేక్షణ వ్యవస్థ తేవాలని ఆదేశాలు.ఇచా÷-చరు. ఫిర్యాదులను 24 గంటల్లో విచారించి నివేదించాలి. ఈ మేరకు రాష్ట్రంలో నకిలీ మద్యం నివారణకు రాష్ట్ర ప్రభుత్వం మరిన్ని చర్యలు చేపట్టిం. మద్యం దుకాణాలు, బార్లలో నిజమైన, నాణ్యమైన మద్యం అమ్మకాలు జరిగేలా ప్రత్యేక చర్యలు చేపట్టిం. నకిలీ మద్యం నివారణకు పలు నిబంధనలను ఎక్సైజ్ శాఖ అమల్లోకి తీసుకొచ్చిం. ఇకపై ప్రతి మద్యం బాటిల్‌ను క్యూర్ ఆర్ కోడ్ ద్వారా స్కానింగ్ చేశాకే దుకాణం, బార్ యజమానులు అమ్మాలని నిబంధన విధించిం. ఏపీ ఎక్సైజ్ సురక్షా యాప్ ద్వారా మద్యం బాటిల్‌పై ఉన్న క్యూఆర్ కోడ్‌ను తప్పని సరిగా స్కాన్ చేయాలని నిబంధనల్లో పేర్కొం. ప్రతి దుకాణం, బార్‌ల వద్ద ప్రత్యేకంగా బోర్డులు ప్రదర్శిం చాలని ఆదేశాలు జారీ చేసిం. 'ఇక్కడ విక్రయించే మద్యం క్యూఆర్ కోడ్ స్కానింగ్ ద్వారా నిజమైనది, నాణ్యమైనదని ధృవీకరించాం' అని బోర్డులు పెట్టాలని నిబంధనల్లో తెలిపిం. వినియోగదారులకు విక్రయించే ముందు, అమ్ముతున్న ప్రతి మద్యం బాటిల్ ప్రామాణికతను ధృవీకరించాలని నిబంధన విధించిం ప్రభుత్వం. మద్యం బాటిల్‌పై సీల్, క్యాప్, హోలోగ్రామ్ స్థితి, ప్రామాణికతను తనిఖీ చేయాలని నిబంధనల్లో పేర్కొం. ప్రతి దుకాణం, బార్‌లో 'డైలీ లిక్కర్ జెన్యునైనెస్ వెరిఫికేషన్ రిజిస్టర్' అమలు చేయాలని ఆదేశించిం. రిజిస్టర్‌లో అమ్మిన మద్యం బ్రాండ్లు, బ్యాచ్ నంబర్,రిజిస్టర్లో నమోదు చేయాలని ఆర్డర్స్ పాస్ చేసిం. క్యూఆర్ కోడ్ తనిఖీ చేసిన సమయం, స్టాంప్, స్టేటస్ ఫలితాలను రిజిస్టర్‌లో నమోదు చేయాలని ఆదేశించిం. ఏపీ ఎక్సైజ్ సురక్ష యాప్ డేటా ద్వారా రియల్ టైమ్ డేటాలో ప్రదర్శించాలని నిబంధన పెట్టారు. ఎక్సైజ్ సిబ్బంది ప్రతి రోజూ మద్యం దుకాణం, బార్లలో ర్యాండం విధానంలో తనిఖీలు చేయాలని ఆదేశాలు జారీ చేసిం. తనిఖీల వివరాలను దుకాణంలోని రిజిస్టర్లో నమోదు చేసి ఎక్సైజ్ అధికారి రోజూ సంతకం చేయాలని పేర్కొం. డిపో నుంచి మద్యం స్టాక్ అంన తర్వాత, ప్రతి షాప్, బార్‌లో ప్రతి సరకులోని కనీసం 5 శాతం బాటిళ్లను స్కాన్ చేయాలనే నిబంధనను విధించిం. బ్యాచ్ వెరిఫికేషన్ సర్టిఫికెట్‌పై లైసెన్స్‌దారు సంతకం చేయాలని నిబంధనల్లో పేర్కొం. సర్టిఫికెట్‌ను డైలీ లిక్కర్ జెన్యూన్‌నెస్ వెరిఫికేషన్ రిజిస్టర్‌లో నమోదు చేయాలని.. తనిఖీల్లో నకిలీ మద్యం కనుక్కుంటే వెంటనే ఎక్సైజ్ అధికారులకు ఫిర్యాదు చేయాలని ఆదేశాలు జారీ చేసిం. అధికారి లేదా లైసెన్సు దారుడు నకిలీ మద్యంపై ఫిర్యాదు చేయకపోతే నకిలీ మద్యానికి సహకరించడం, నిర్లక్ష్యంగా ఉన్నట్లు గుర్తించాలని తెలిపిం. నకిలీ మద్యం పట్టుబడితే లైసెన్సు రద్దు చేయడం చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని ఆదేశించిం. నకిలీ మద్యంపై ప్రజలు ఫిర్యాదు చేసేందుకు 24 గంటలు పనిచేసే పర్యవేక్షణ వ్యవస్థ తేవాలని.. కంట్రోల్ రూం, వాట్సప్ హెల్ప్ లైన్లు ఏర్పాటు చేసి సమర్థంగా నిర్వహించాలని.. ఫిర్యాదులను 24 గంటల్లోనే విచారణ పూర్తి చేసి నివేదిక సమర్పించాలని ఆదేశించింది. తదుపరి చర్యలు తీసుకోవాలని అబ్కారీ శాఖ ఎండీ, ఏపీ బేవరేజెస్ కార్పొరేషన్‌కు ఆదేశాలు జారీ అయ్యాయి. ఈ మేరకు ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి ముఖేష్ కుమార్ మీనా ఉత్తర్వులు జారీ చేశారు.

# గూగుల్ రాకతో మారనున్న విశాఖ

- దీని పెటటుబడులతో లక్ష మందికి పైగా ఉపాధి
- ఎఐకి సంబంధించి అనేక కంపెనీలు రాక
- చరిత్ర సృష్టించడం చంద్రబాబుకే సాధ్యం
- మీడియాతో మంత్రి లోకేశ్ వెల్లడి

**అమరావతి:** గతంలో మైక్రోసాఫ్ట్ హైదరాబాద్ రూపురేఖలు మార్చిందని.. ఇప్పుడు గూగుల్ పెట్టుబడులతో విశాఖ రూపురేఖలు మారబోతున్నాయని మంత్రి నారా లోకేశ్ అన్నారు.గూగుల్ పెట్టుబడితో లక్ష మంకి పైగా ఉపాధి అవకాశాలు కలగనున్నాయని అన్నారు. అమరావతిలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. కేవలం డేటా సెంటర్ మాత్రమే కాదు.. ఏఐకి సంబంధించిన అనేక కంపెనీలు విశాఖకు వస్తున్నాయి. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ కింద రాష్ట్రానికి పరిశ్రమలు తరలివస్తున్నాయి. చరిత్ర సృష్టించాలన్నా.. తిరగరాయాలన్నా చంద్రబాబుతోనే సాధ్యం. ఆనాడు కియా ఏర్పాటుతో చరిత్ర సృష్టించాం. విశాఖలో గూగుల్ 15 బిలియన్ డాలర్ల భారీ పెట్టుబడి పెడుతోం. విశాఖలో గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటు అతిపెద్ద విజయం. నవంబర్‌లో మరిన్ని శుభవార్తలు ఉంటాయి. వైకాపా పేటీఎం బ్యాచ్ తప్పుడు ప్రచారాలను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరు. డేటా సెంటర్ అంటే ఏంటో గతంలో పనిచేసిన మంత్రికి తెలుసా? నవంబర్ నుంచి విద్యుత్ ఛార్జీలు యూనిట్‌కు 13 పైసలు తగ్గేలా చర్యలు తీసుకుంటాం అని నారా లోకేశ్ తెలిపారు. సెప్టెంబర్ 2024లో గూగుల్ ప్రతినిధులు విశాఖ వచ్చినప్పుడు వారితో సమావేశమయ్యాను. వారికి డేటా సెంటర్ స్థలాన్ని చూపించాం. ఇది జరిగిన నెల రోజుల్లో యూఎస్ వెళ్లి గూగుల్ క్లౌడ్ నాయకత్వాన్ని కలిశా. నవంబర్‌లో గూగుల్ ప్రతినిధులు సీఎంను కలిశారు. ఇదే అంశంపై ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్‌తో చంద్రబాబు అనేకసార్లు భేటీ అయ్యారు. ఉత్తరాంధ్రలో టీసీఎస్, కాగ్నిజెంట్, యాక్సెంచర్ వంటి సంస్థలు పెట్టుబడులు పెడుతున్నాయి. అన్ని ప్రాంతాలను సమగ్ర అభివృద్ధి చేయడమే లక్ష్యంగా పెట్టుకున్నాం అని వివరించారు. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో ఏపీ ప్రథమ స్థానంలో ఉం. ఎంవోయూలపై సంతకాలు కాదు.. ఆచరణలో చేసి చూపిస్తున్నాం. 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తామన్న హామీకి కట్టుబడి ఉన్నాం. ఐటీ రంగంలోనే 5 లక్షల ఉద్యోగాలు కల్పించాలని ఛాలెంజ్‌గా తీసుకున్నాం. ఏ ఒక్క కంపెనీ కూడా మన రాష్ట్రం నుంచి వెళ్లే పరిస్థితి రాదు. గత ఐదేళ్లలో ఏపీలో విధ్వంసం జరిగిం. అన్ని రాష్ట్రాల్లో డబుల్ ఇంజిన్ సర్కార్లు ఉన్నాయి.. ఏపీలో మాత్రం డబుల్ ఇంజిన్ బు÷-లలెట్ ట్రైన్ ఉం. ఢీల్లీలో ప్రధాని మోదీ, ఏపీలో సీఎం చంద్రబాబు కలిసి పనిచేయడం వల్లే ఇ సాధ్యమైందన్నారు.

## ప్రధాని పర్యటన షెడ్యూల్ విడుదల

### ప్రత్యేక విమానంలో నేరుగా కర్నూలుకు చేరిక

**అమరావతి:** ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ గురువారం నాడు కర్నూలు జిల్లాలో పర్యటించనున్నారు. ఈ పర్యటనకు సంబంధించి ఇప్పటికే షెడ్యూల్ ఖరారైంది. ప్రధాని గురువారం ఉదయం 10 గంటలకు ఢిల్లీ నుంచి ప్రత్యేక విమానంలో కర్నూలు ఎయిర్ పోర్టుకు చేరుకుంటారు. అక్కడి నుంచి ప్రత్యేక హెలికాప్టర్‌లో సున్నిపెంట వెళ్తారు. అక్కడి నుంచి రోడ్డు మార్గంలో బయలుదేరి భ్రమరాంబ గెస్ట్ హౌస్‌కు చేరుకుంటారు. అక్కడ ఉదయం 11.15 గంటలకు శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామివార్లను దర్శించుకుంటారు. స్వామివార్ల దర్శనం అనంతరం మధ్యాహ్నం 12.10 గంటలకు శివాజీ మహారాజ్ స్ఫూర్తి కేంద్రాన్ని ప్రధాని సందర్శిస్తారు. ఈ కార్యక్రమం ముగిసిన తరువాత ప్రధాని మోదీ మళ్లీ సున్నిపెంటకు చేరుకుంటారు. అటునుంచి హెలికాప్టర్‌లో నన్నూరు రాగ మయూరి గ్రీన్ హిల్స్ ఎలిప్యాడ్ వద్దకు వెళ్తారు. మధ్యాహ్నం 2.30 గంటలకు సూపర్ జీఎస్టీ-సూపర్ సేవింగ్స్ కార్యక్రమంలో పాల్గొంటారు. ఆ తరువాత మధ్యాహ్నం 3 గంటలకు అక్కడ నిర్వహించే భారీ బహిరంగ సభలో ప్రధాని మోదీ పాల్గొంటారు. ఈ సభ అనంతరం 4.50 నిమిషాలకు కర్నూలు ఎయిర్-పోర్టుకు వెళ్లి.. ఢిల్లీకి తిరుగుపయనం అవుతారు.

## మహిళల కోచ్ లో పురుషులను ఎలా అనుమతిస్తారు?

**అమరావతి:** రైళ్ళల్లో మహిళలకు కేటాయించిన కోచ్ లలో పురుషులను ఎలా అనుతిస్తారని ఏపీ మహిళా కమిషన్ డాక్టర్ రాయపాటి శైలజ ఆశ్చర్యం వ్యక్తం చేశారు. సంత్రగాచి స్పెషల్ రైలులో ప్రయాణిస్తున్న మహిళా ప్యాసింజర్ పై గుంటూరు, పెదకూరపాడు రైల్వే స్టేషన్ల మధ్య జరిగిన అత్యాచార ఘటనపై బుధవారం ఆమె స్పందించారు. ఘటన చాలా బాధాకరమన్నారు. ఈమేరకు ఘటన పూర్వాపరాలను గుంటూరు ఆర్పీఎఫ్ అధికారులతో మాట్లాడి చర్యలనిమిత్తం మహిళా కమిషన్ అధికారులను ఆమె ఆదేశించారు. దీంతో కార్యాలయ అధికారులు రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్ తో ఫోన్ లో సంప్రదించగా.. ఓ మహిళ రాజమహేంద్రవరంలో సంత్రగచి ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ ట్రైన్‌లో చెర్లపల్లి దాకా ప్రయాణించడానికి ఎక్కగా.. ట్రైన్ గుంటూరు స్టేషన్లో ఆగిన సమయంలో, 40 సంవత్సరాల వయస్సున్న గుర్తు తెలియని వ్యక్తి మహిళా కోచ్‌లోకి ప్రవేశించాడని.. ఆగంతకుడు మహిళను కత్తితో బెదిరించి అత్యాచారానికి పాల్పడినట్లు సికింద్రాబాద్ రైల్వే పోలీసులకు ఫిర్యాదు అందిందన్నారు. బాధితురాలి వద్దనున్న నగదు (రూ.5600) మరియు మొబైల్ ను దోచుకున్నట్లు ..పెదకూరపాడు స్టేషన్ దగ్గర రైలులోంచి దూకి పరారైనట్లు బాధితురాలు ఫిర్యాదిచ్చినట్లు చెప్పారు. సికింద్రాబాద్ జీఆర్పీ పోలీసులు బాధితురాలి ఫిర్యాదు ఆధారంగా 'జీరో ఎఫ్ఐఆర్' నమోదు చేసి, కేసును నడికుడి పోలీస్ స్టేషన్‌కు బదిలీ చేసినట్లు తెలిపారు. నిందితుడిని పట్టుకోవడానికి పోలీసు బృందాలు దర్యాప్తు చేపట్టాయని.. బాధితురాలు చెబుతున్న ప్రకారం గుంటూరు, పెదకూరపాడు రైల్వేస్టేషన్ ల మధ్య మొబైల్ ట్రాక్ లోకేషన్లు, సీసీ ఫుటేజీలు, ఇతర సాంకేతికత ద్వారా నిందితుడ్ని పట్టుకునేందుకు చర్యలు చేపట్టామని రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్ అధికారులు చెప్పారు.

### డీఆర్ఎం, ఆర్పీఎఫ్ ఎస్పీలకు లేఖలు

తక్షణమే ఈ కేసుపై వేగవంతమైన దర్యాప్తును ప్రారంభించి నేరస్తుడిని అదుపులోకి తీసుకుని కఠినంగా శిక్షించాలని రాష్ట్ర మహిళా కమిషన్ చైర్ పర్సన్ డాక్టర్ రాయపాటి శైలజ రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్ అధికారులను కోరారు. ఈమేరకు గుంటూరు రైల్వేస్టేషన్ డివిజనల్ మేనేజర్ (డీఆర్ఎం)కు, విజయవాడ రైల్వే సూపరింటెండెంట్ ఆఫ్ పోలీసు (ఎస్పీ), డిప్యూటీ సూపరింటెండెంట్ ఆఫ్ రైల్వే సెక్యూరిటీ ఫోర్స్, గుంటూరు వారికి మహిళా కమిషన్ ద్వారా బుధవారం లేఖలు పంపారు. మహిళా ప్రయాణికుల భద్రతను నిర్ధారించే చర్యలు వేగవంతం చేయాలన్నారు. మహిళా కంపార్ట్‌మెంట్‌లో మహిళా కానిస్టేబుళ్లను డ్యూటీకి నియమించాలని, మహిళల కోచ్ లలో ప్రయాణించడానికి ప్రయత్నించకుండా పురుషులను నిరోధించడానికి ఆర్పీఎఫ్ క్రమం తప్పకుండా డ్రైవ్‌లను నిర్వహించాలని కమిషన్ చైర్ పర్సన్ రాయపాటి శైలజ కోరారు. రైళ్లలో ప్రయాణీకులకు సంబంధించిన భద్రతా లోపాలను క్షుణ్ణంగా అధ్యయనం చేసి చర్యలు చేపట్టాలన్నారు. ఒంటరి మహిళా ప్రయాణీకుల భద్రతపై మరింత నిఘా ఉంచాలని స్పష్టం చేశారు. సంత్రగాచి స్పెషల్ ఎక్స్‌ప్రెస్ లో జరిగిన ఘటనపై పూర్తి దర్యాప్తు అనంతరం కమిషన్ కు నివేదిక పంపాలని లేఖలో ఆమె కోరారు.

## ప్రధాని పర్యటనలో అప్రమత్తంగా ఉండాలి

**కర్నూలు,అక్టోబర్15(ఆర్ఎన్ఎ):** ప్రధానమంత్రి నరేంద్రమోదీ కర్నూలు జిల్లా పర్యటనలో పోలీసులు అప్రమత్తంగా ఉండాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డీజీపీ హరీష్ కుమార్ గుప్తా ఆదేశించారు. పోలీసు అధికారులు ప్రణాళిక ప్రకారం సమన్వయంతో పని చేయాలని దిశానిర్దేశర చేశారు. ప్రధాని పర్యటన సందర్భంగా ట్రాఫిక్ అంతరాయం లేకుండా చూసుకోవాలని సూచించారు. ప్రధాని మోదీ పర్యటనపై కర్నూలు జిల్లా పోలీసు కార్యాలయంలో డీజీపీ హరీష్ కుమార్ గుప్తా ఇవాళ(బుధవారం) సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సమీక్షలో అడిషనల్ డీజీ ఎన్.మధుసూదన్ రెడ్డి, ఐజీ శ్రీకాంత్, డీఐజీలు కోయ ప్రవీణ్, గోపీనాథ్ జెట్టి, సెంథిల్ కుమార్, సత్యయేసు బాబు, ఫక్కీరప్ప కాగినెల్లి, కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ పాల్గొన్నారు. ప్రధాని మోదీ పర్యటనలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా తీసుకోవాల్సిన భద్రతా చర్యల ఏర్పాట్లపై డీజీపీ పలు సూచనలు చేశారు. ఎవరికీ ఇబ్బందులు కలుగకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని మార్గనిర్దేశర చేశారు. ప్రధాని పర్యటనలో ఏవిధమైన ఇబ్బందులు తలెత్తకుండా అన్ని శాఖలు సమన్వయంతో పని చేయాలని దిశానిర్దేశర చేశారు. ప్రధాని పర్యటన సాఫీగా, ప్రశాంతంగా జరిగేలా గట్టి చర్యలు చేపట్టాలని ఆజ్ఞాపించారు. సామాన్య ప్రజలకు ఏవిధమైన ఇబ్బందులు లేకుండా చూడాలని సూచించారు. వీవీఐపీలు వెళ్లేంతవరకు ఎక్కడ ట్రాఫిక్ అంతరాయం లేకుండా చూడాలని డీజీపీ హరీష్ కుమార్ గుప్తా ఆదేశాలు జారీ చేశారు.




## తొలి తెలుగు గాయని అస్తమయం

### హైదరాబాద్‌లో రావు బాలసరస్వతి తుదిశ్వాస

**హైదరాబాద్, అక్టోబర్15:** తెలుగులో తొలి నేపథ్య గాయని రావు బాలసరస్వతి (97) కన్నుమూశారు. బుధవారం ఉదయం హైదరాబాద్‌లో తుదిశ్వాస విడిచినట్లు కుటుంబసభ్యులు తెలిపారు. 1928లో జన్మించిన బాలసరస్వతి తన ఆరేళ్ల వయసు నుంచే పాడటం ప్రారంభించారు. ఆకాశవాణి కార్యక్రమంతో తెలుగు వారికి పరిచయమయ్యారు. 'సతీ అనసూయ' చిత్రంలో తొలి పాటను ఆలపించారు. తెలుగు, తమిళ, కన్నడ, హిందీతో పాటు పలు భాషల్లో 2000కు పైగా పాటలు పాడారు. బాల సరస్వతి అసలు పేరు సరస్వతిదేవి. చిన్నప్పటి నుంచే పాటలు పాడడంతో అందరూ ఆమెను బాలసరస్వతి అని పిలిచారు. దీంతో ఆమెకు బాలసరస్వతిగా గుర్తింపు వచ్చింది. 'సతీఅనసూయ ధ్రువవిజయం' అనే చిన్నపిల్లలు నటించిన సినిమాలో గంగ పాత్రలో బాల సరస్వతి కనిపించారు. తల్లిదండ్రులకు ఇష్టం లేకపోవడంతో పాటు నటనపై ఆసక్తి లేకపోవడంతో ఆ తర్వాత అవకాశాలు వదులుకున్నారు. తనకు పాట అంటే ప్రాణమని పలు ఇంటర్వ్యూల్లో తెలిపారు. అయితే వివాహం అయ్యాక పాటకు దూరమయ్యారు. మళ్లీ 1974లో భర్త మరణానంతరం పాడటం ప్రారంభించారు. దక్షిణాదిలో తొలి నేపథ్య గాయనిగా తెలుగు సినిమాకు లలిత సంగీతాన్ని పరిచయం చేసింది బాలసరస్వతినే. తొలి తెలుగు సోలో గ్రామ్‌ఫోన్ రికార్డు కూడా ఆమెదే. "నా జీవితం ఓ అసంపూర్ణ కీర్తన. పాడుతూ పాడుతూ మధ్యలోనే ఆగిపోయిన గ్రామ్‌ఫోన్ రికార్డు. మరో జన్మంటూ ఉంటే గాయనిగానే పుడతాను. ఈసారి మాత్రం పెళ్లి, పాట.. ఈ రెండింటిలో ఏది కావాలని అడిగితే పాటే కావాలంటాను. పాటతోనే నా జీవితమంటాను" అని బాలసరస్వతి గతంలో ఒక ఇంటర్వ్యూలో తెలిపారు.



### పవన్ కల్యాణ్, బాలకృష్ణ సంతాపం..

"సరస్వతి కన్నుమూశారని తెలిసి చింతించా. ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తున్నా. లలిత సంగీతంలో ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకుని, ఆకాశవాణిలో ఎన్నో గీతాలు ఆలపించారు. ఆమె కుటుంబానికి నా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నా" అని పవన్ కల్యాణ్ ఓ ప్రకటనలో పేర్కొన్నారు. బాల సరస్వతి మృతి కలచివేసిందని బాలకృష్ణ అన్నారు. తెలుగు, తమిళ చిత్రాల్లో నటి, గాయనిగా మంచి పేరు తెచ్చుకున్నారని పేర్కొన్నారు. ఆమె కుటుంబ సభ్యులకు సానుభూతి ప్రకటించారు.

16-10-25 Samayam_Layout 1 10/16/2025 4:17 AM Page 6



# జూబ్లీహిల్స్ ఎన్నికల ప్రచారంలో మల్కాజ్‌గిరి ఎమ్మెల్యే




**మేడ్చల్ మల్కాజిగిరి సమయం న్యూస్ అక్టోబర్ 15 :** జూబ్లీ హిల్స్ ప్రజలారా..యావత్ తెలంగాణ ప్రజలు ఇప్పుడు జూబ్లీ హిల్స్ ఎన్నికల వైపు చూస్తున్నారు.కాంగ్రెస్ ఇచ్చిన హామీలను నమ్మి గ్రామాల్లో మోసపోయినట్టుగా,ఇప్పుడు మీరు (హైదరాబాద్ ప్రజలు) మోసపోవద్దని కోరుకుంటున్నరు.జూబ్లీహిల్స్ లో బీఆర్ఎస్ మాగంటి సునీత గెలుపు యావత్ తెలంగాణ ప్రజల గెలుపుకారు గుర్తుకు ఓటెయ్యండి..ఆరు గ్యారంటీలు, 420 హామీలతో మోసం చేసిన రేవంత్ రెడ్డికి బుద్ధి చెప్పండి ఆని అన్నారు.

# నిర్లక్ష్యం..ఆరోగ్యానికి శాపం



**రాయపోల్,అక్టోబర్15:** డ్రైనేజీ లో పెంచిన పచ్చటి గడ్డి అనుకుంటే పొరపాటే... ఈ చిత్రం రాయపోల్ మండలంలోని రామారం గ్రామం లోని 4వ,5వ వార్డు లో మురికి కాల్వ శుభ్రం చేయకపోవడం తో గడ్డి ఏపుగా పెరిగి నిర్లక్ష్యానికి నిదర్శనంగా నిలుస్తోంది. దోమలు వ్యాప్తి చెంది ఇళ్లలోకి విజృంభిస్తున్నాయి. అనారోగ్యం పాలయ్యే అవకాశం ఉన్నందున గ్రామ పంచాయతీ అధి కారులు చర్యలు చేపట్టాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# రాష్ట్ర స్థాయి ఎస్జిఫ్ వాలిబాల్ పోటీలకు రాయపోల్ విద్యార్థుల ఎంపిక



**రాయపోల్,అక్టోబర్15:** స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో మంగళవారం గజ్వేల్ లో నిర్వహించిన జోనల్ స్థాయి వాలీబాల్ టోర్నమెంట్ లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రాయపోల్ విద్యార్థులు ఎ.యశ్వంత్, జి.సౌమ్య అండర్ 14 విభాగంలో ద్వితీయ స్థానం సాధించి పెద్దపల్లి లో జరిగే రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపికైనరాని, అలాగే సంగారెడ్డిలో జరిగే అండర్ 19వాలీబాల్ రాష్ట్ర స్థాయి పోటీలకు ఎ.సంజన ఎంపికైదని పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ గోవర్ధన్ రెడ్డి తెలిపారు.ఈ ఎంపిక పట్ల పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు.

# రూ.21.21 లక్షలను విడుదల.



జిల్లా గ్రీవెన్స్ కమిటీ

**హైదరాబాద్, అక్టోబర్ 15,( సమయం న్యూస్).:**బ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గ ఉప ఎన్నికల సందర్భంగా అమలులో ఉన్న ఎన్నికల ప్రవర్తనా నియమావళి కింద పట్టుకున్న రూ. 21.21 లక్షలను బుధవారం విడుదల చేశారు.జీహెచ్ఎంసీ అదనపు కమిషనర్ కె. మంగతాయారు అధ్యక్షతన గల కమిటీజీహెచ్ఎంసీ హెడ్ ఆఫీస్ లో విచారణలు నిర్వహించింది. మొత్తం 5 కేసులకు సంబంధించిసాక్ష్యాధారాలు పరిశీలించింది.ఎన్నికలకు సంబంధం లేని నగదు అని రూఢి చేసుకున్న తర్వాత స్వాధీనం చేసుకున్న రూ. 21,21,600/- నగదును విడుదల చేసింది.కార్యక్రమంలో కమిటీ కన్వీనర్ శ్రీ పి. వెంకటేశ్వర్ రెడ్డి, సభ్యులు వసుంధర, వి శరత్ చంద్ర లు పాల్గొన్నారు.

# రాజ్యాంగంపై సాధికారత ముఖ్యం

- సకల సామాజిక జాడ్యాలకు డబ్ల్యూ టీ ఓ కారణం
- ప్రజా పోరాటాలే పరిష్కార మార్గం
- రాజ్యాంగ అవగాహన వేదిక వ్యవస్థాపక అధ్యక్షులు , రచయితదొండి లక్ష్మీనారాయణ
- ( సమయం ఇంటర్వ్యూలో ...)



**ఖమ్మం , అక్టోబర్ 15 : ( సమయం న్యూస్ ) :** నీతి నియమం , సిగ్గు లజ్జ లేనిది... అబద్ధం మీద బతికేది , స్వార్థం పెంచేది , దోచుకొని దాచుకొని ఆలోచన పెంచేది , లంగలను, దొంగలను తయారు చేసేది , డబ్బు కోసం మనిషిని రాక్షసుడిగా మార్చేది .... పెట్టుబడి దారి ఆర్థిక విధానం ....కాగా ఈ పెట్టుబడిదారులకు , ఈ ఆర్థిక విధానాలకు భూతం ఇచ్చేది ప్రపంచ వాణిజ్య సంస్థ ( డబ్ల్యూ టీ ఓ బి వరల్డ్ ట్రేడ్ ఆర్గనైజేషన్ ). సకల దేశాలలో తో పాటు మనదేశంలో కూడా అనేక జాడ్యాలకు ప్రపంచ వాణిజ్య సంస్థ బి డబ్ల్యూ టి ఓ ఓకారణమనివిశ్లేషిస్తూ ఈ సందర్భంగా మనకురాజ్యాంగం పై సాధికారత తో పాటు ప్రజల పోరాటాలే పరిష్కార మార్గమని రచయిత , రాజ్యాంగ అవగాహన వేదిక వ్యవస్థాపక అధ్యక్షులు దొండి లక్ష్మీనారాయణ .... సమయం ఖమ్మం ఉమ్మడి జిల్లా ప్రతినిధి యం డి. షఫీ యు జమ కు ఇచ్చిన ఇంటర్వ్యూలో స్పష్టం చేస్తూడబ్ల్యూ టి ఓ పుట్టుక , దాని విధానాలు , ఫలితంగా ఆయా దేశాలు , ప్రజలు ఏ విధంగా ప్రభావితం చెందుతారో ... భవిష్యత్ అంధకార బంధురం గా ఎలా మారుతుందో సంపూర్ణంగా వివరించారు. కరీంనగర్ జిల్లా కోరుట్ల కు చెందిన దొండి లక్ష్మీనారాయణ ఫార్మాసిస్టుగా పనిచేసి రిటైర్ అయ్యారు. సామాజిక స్పృహ కలిగిన లక్ష్మీనారాయణ పెద్దలు మరింత పెద్దలుగా పేదలు మరింత నిరుపేదలుగా మారడానికి , అసమానతలు పెరగడానికి , మన దేశంలో ఉత్పత్తి బి పంపిణీ మధ్య సమతూకం లేకపోవడం ... వంటి అంశాలపై తాత్విక చింతనతో అనేక పుస్తకాలు , రాజ్యాంగం ను , ప్రపంచ వాణిజ్య సంస్థ ( డబ్ల్యూటీవో ) చరిత్రను ఆసాంతం చదివిన అనంతరం.... పైన ఉదహరించిన విధంగా సంస్థపై ఆయన స్పందించారు. స్పందించడం తో పాటు ఈ విషయాన్ని సామాన్య ప్రజలందరూ గ్రహించాలని సదు ఉద్దేశంతో పలురకాల కోణాలతో అందరికీ అర్థమయ్యే సులువైన భాషలో " ప్రపంచ వాణిజ్య సంస్థ బి ఒప్పందం " పేరుతో .... ఒక పుస్తకాన్ని రచించడమే కాకుండా భారత దేశ ఆర్థిక రాజకీయ నిర్వీర్యానికి ప్రధాన కారణం , ప్రపంచ వాణిజ్య సంస్థ ఒప్పందమే అని ... చెప్పడమే కాకుండా భారతదేశంపై ప్రభావం బి పరిష్కారం కూడా తెలిపారు. ఇదే తన తొలి రచన వ్యాసంగమని పేర్కొంటూ అసమానతలు , అంటరానితనం ఎంత ఇబ్బందికరంగా ఉంటుందో అది అనుభవించిన వారికే స్పష్టంగా తెలుస్తుందని , అందుకే డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అట్టడుగు వర్గాల బాధల గురించి ఆలోచించే, ఎంతో అనుభవంతో భారత దేశ రాజ్యాంగ రచనకు ఉపక్రమించారని వివరించారు. మన రాజ్యాంగ ఆదేశిక సూత్రాలు, రాజ్యాంగంలో విరచిత ఆర్టికల్స్ పట్ల మనకు సంపూర్ణ అవగాహన ఉండాలని , అప్పుడే మనం చైతన్యవంతం అవుతామని , ఇలాంటి ఒప్పందాలను వ్యతిరేకించేందుకు మనకు బలం సమకూరుతుందన్నారు. రాజ్యాంగంలో పొందుపరిచిన సామ్యవాద ఆర్థిక విధానాలు అమలు పరిచినట్లు అయితే దేశంలోని సంపద మొత్తం ప్రభుత్వ ఆధీనంలో ఉంటుంది .కాబట్టి ఆ సంపద ప్రజలందరికీ హక్కుగా లభించి , ప్రజాస్వామికంగా ప్రజలందరికీ అవసరాలు, హక్కులు తీరుతాయని వెల్లడించారు. కానీ ఇప్పుడు అమలవుతున్న పెట్టుబడి దారి ఆర్థిక విధానంతో పారిశ్రామికవేతల వ్యక్తిగత ఆస్తులు పెరిగిపోయి , ప్రప్రభుత్వ ఆస్తులు తగ్గిపోవడం వల్ల 90 శాతం మంది ప్రజలు పేదలుగా మారుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆర్థిక విధానం మారకుండా ప్రజల బ్రతుకులు మారవని అన్నారు. తన రచనలైన " భారత రాజ్యాంగం ఒక విశ్లేషణ , " ప్రపంచ వాణిజ్య సంస్థ బిబి ఒప్పందం " అనే రెండు పుస్తకాలలో డబ్ల్యూ టి ఓ నిజ స్వరూపం , పరిష్కార మార్గం ,మన కర్తవ్యాలు అందరికీ అర్థమవుతాయి అంటూ ఇంటర్వ్యూ ముగించారు.

# వరంగల్ జిల్లా సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో జాతీయ పశువ్యాధుల నివారణ కార్యక్రమం





**వరంగల్ అక్టోబర్ 15. (సమయం న్యూస్) :** ఈరోజు వ రంగల్ వాసు వైద్యశాలలో ఉచితంగా పశు వులకుగాలికుంటు వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ,వరంగల్ పార్లమెంట్ సభ్యులు శ్రీమతి కడియం కావ్య.ఈ సంద ర్భంగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ జాతీయ పశువ్యాధుల నివారణ కార్యక్రమం కింద నిర్వహిస్తున్న ఉచిత గాలికుంటు వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమం రైతులకు ఎంతో మేలు చేయనుంది. పశు సంపద మన గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకలాంటిది. ప్రతి రైతుకూ పశువులు అంటే కుటుంబ సభ్యుల్లా ఆ పశువులను రక్షించడం మనకు బాధ్యతగా భావించాలి.

గాలికుంటు (బ్రూసెల్లా) వ్యాధి పశువులకు మాత్రమే కాదు, మనిషికి కూడా సోకే అవకాశం ఉంది. ఈ టీకాల కార్యక్రమం ద్వారా మన పశువులను రక్షించడం ద్వారా మన కుటుంబాల ఆరోగ్యాన్ని కూడా కాపాడుతున్నాం. హనుమకొండ జిల్లాలో పశువైద్య శాఖ ఎంతో చురుకుగా పనిచేస్తూ, టీకాల పంపిణీలో గొప్ప పనితీరు చూపుతోంది. ముఖ్యంగా రైతులను చైతన్యవంతులను చేసి, పశువుల ఆరోగ్యంపై అవగాహన పెంచడం అభినం దనీయం.ఈ అవకాశాన్ని ఉపయోగించుకుని, ప్రతి రైతు తన పశువులకు తప్పనిసరిగా ఈ టీకాలు వేయించాలి. పశువుల ఆరోగ్యం అంటే మన ఆరోగ్యం, మన జీవనోపాధి, మన భవిష్యత్ అని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ నాగరాజు,డివిజన్ అధ్యక్షులు పున్నం పశుసంవర్ధక శాఖ అధికారులు పాల్గొన్నారు.

# కలాం జీవితం నేటితరం యువతకు స్ఫూర్తిదాయకం

- పటాన్ చెరులో ఘనంగా మిస్సైల్ మాన్ అబ్దుల్ కలాం జయంతి వేడుకలు
- పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి



**పటాన్ చెరు, అక్టోబర్ 15(సమయం న్యూస్):**దేశానికి ఆదర్శప్రాయుడైన డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం జీవితం నేటితరం యువతకు స్ఫూర్తిదాయకమని పటాన్ చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. బుధవారం అబ్దుల్ కలాం జయంతి సందర్భంగా పటాన్ చెరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రాంగణంలో ఉన్న ఆయన కాంస్య విగ్రహానికి ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, సాధారణ కుటుంబం నుంచి దేశ అత్యున్నత పదవి అయిన రాష్ట్రపతిగా ఎదిగిన అబ్దుల్ కలాం జీవితం ప్రతి విద్యార్థికి మార్గదర్శకమని చెప్పారు. భవిష్యత్తు తరాలకు కలాం ఆశయాలను చేరవేయాలనే లక్ష్యంతో కేజీ టు పీజీ విద్యా ప్రాంగణంలోనే ఆయన విగ్రహాన్ని సొంత నిధులతో ఏర్పాటు చేశామని గుర్తుచేశారు.విద్యార్థులు చదువుతోపాటు క్రీడలపై ఆసక్తి పెంపొందించుకోవాలని, సమాజాన్ని కలుషితం చేస్తున్న మాదకద్రవ్యాల దుష్ప్రభావాన్ని తిప్పికొట్టే బాధ్యత యువతదేనని సూచించారు. అబ్దుల్ కలాం ఆలోచనలు ప్రతి విద్యార్థిలో కొత్త ఉత్సాహాన్ని నింపాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పటాన్ చెరు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నరసింహారెడ్డి, ఎండిఆర్ ఫౌండేషన్ కో ఫౌండర్ యువ నాయకులు మాదిరి పృథ్వీరాజ్, స్థానిక నాయకులు కళాశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు మూలమలుపులపై చెట్ల పొదలు తొలగింపు



**పటాన్ చెరు,జిన్నారం, అక్టోబర్ 15(సమయం న్యూస్):**గడ్డపోతారం మున్సిపాలిటీ పరిధిలోని లక్ష్మిపతీగూడెం గ్రామంలో రహదారి మూలమలుపు పక్కన ప్రమాదకరంగా వాలిపోతున్న చెట్ల పొదలను మున్సిపల్ కమిషనర్ వెంకటరామయ్య ఆధ్వర్యంలో మున్సిపల్ అధికారులు బుధవారం తొలగించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతూ రహదారి ప్రయాణికుల భద్రత దృష్ట్యా రోడ్డుకిరువైపులా ఏపుగా పెరిగిన చెట్ల పొదలను జెసిబి సహాయంతో తొలగించడం జరిగిందని ఆయన తెలిపారు. చెట్ల పొదలను తొలగించడంతో రోడ్డుపై ప్రయాణిస్తున్న ప్రయాణికులకు మూలమలుపు వద్ద ఎదురుగా వస్తున్న వాహనాలు స్పష్టంగా కనిపిస్తాయి దీంతో ఎలాంటి ప్రమాదాలకు చోటు ఉండదని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ ఎంఎంపీ రవీందర్ గౌడ్, మున్సిపల్ మేనేజర్, వార్డ్ ఆఫీసర్ భవాని, పట్నం శ్రీనివాస్ ,అంబటి అంతయ్య , మహమ్మద్ ఫాషా మియా తదితరులు పాల్గొన్నారు.గ్రామస్తులు ఈ చర్యకు మున్సిపల్ అధికారులకు ధన్యవాదాలు తెలిపారు. రహదారి సురక్షితంగా మారడంతో ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు.'

# ధాన్యం సేకరణ ప్రక్రియ సజావుగా కొనసాగేలా విస్తృత ఏర్పాట్లు,

- పొరుగు రాష్ట్రాల ధాన్యం రాకుండా సరిహద్దులలో గట్టి నిఘా
- కలెక్టర్ ప్రతీక్ జైన్






**వికారాబాద్, అక్టోబర్,15(సమయం న్యూస్) :** ధాన్యం సేకరణ ప్రక్రియ సజావుగా కొనసాగేలా విస్తృత ఏర్పాట్లు, పొరుగు రాష్ట్రాల ధాన్యం రాకుండా సరిహద్దులలో గట్టి నిఘా జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ వెల్లడించారు.ధాన్యం కొనుగోళ్ళపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన మంత్రులు. ఖరీఫ్ లో రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల ద్వారా సేకరించే ప్రక్రియ సజావుగా కొనసాగేలా విస్తృత స్థాయిలో ఏర్పాట్లు చేశామని కలెక్టర్ ప్రతీక్ జైన్ తెలిపారు. ఎక్కడ కూడా రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు ప్రణాళికతో అవసరమైన అన్ని చర్యలు చేపట్టామని అన్నారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణ రావు, ఇతర ఉన్నతాధికారులతో కలిసి మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, తుమ్మల నాగేశ్వర్ రావు బుధవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆయా జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, సంబంధిత అధికారులతో ధాన్యం సేకరణ ప్రక్రియపై సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా ధాన్యం సేకరణ కోసం జిల్లాలో చేపట్టిన ఏర్పాట్ల గురించి కలెక్టర్ మంత్రుల దృష్టికి తెచ్చారు. జిల్లాలో ఈసారి ఖరీఫ్

లో 1. 52 వేల ఎకరాల విస్తీర్ణంలో వరి పంట సాగు చేశారని, 3,84,800 లక్షల మెట్రిక్ టన్నుల దిగుబడి వస్తుందని అంచనా వేశామన్నారు. నియోజకవర్గాల పరిధిలోని పలు మండలాలలో ధాన్యం దిగుబడులు వస్తున్నందున జిల్లాలో 129 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తామని, ఈ కేంద్రాలలో ధాన్యం సేకరణ జరిపేలా అన్ని చర్యలు తీసుకున్నామని తెలిపారు.రవాణా పరమైన ఇబ్బందులు తలెత్తకుండా ప్రణాళికాబద్ధంగా వ్యవహరిస్తున్నామని, రైతులు ధాన్యం విక్రయించిన 24 గంటల లోపే ట్యాబ్ ఎంట్రీ జరిగేలా ఏర్పాట్లు చేశామని అన్నారు. జిల్లాలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను కూడా అందుబాటులో ఉంచుతామన్నారు.ఈ సందర్భంగా కొనుగోలు కేంద్రాల నిర్వహణ సజావుగా జరగాలని మంత్రులు ఉత్తమ్ కుమార్, తుమ్మల నాగేశ్వరరావు సూచించారు.రాష్ట్ర వ్యాప్తంగా రికార్డు స్థాయిలో 66.50 లక్షల ఎకరాల విస్తీర్ణంలో ధాన్యం సాగు చేసినందున, 148.30 లక్షల మెట్రిక్ టన్నుల దిగుబడులు చేతికందే అవకాశాలు ఉన్నాయన్నారు. ఇందులో 80 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సేకరించాలని లక్ష్యంగా పెట్టుకున్నామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడించారు.దీనిని దృష్టిలో పెట్టుకుని సుమారు 8342 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాల్సి ఉంటుందన్నారు.ఏ గ్రేడ్ ధాన్యం క్వింటాలుకు రూ. 2389, సాధారణ రకానికి రూ. 2369 చొప్పున కనీస మద్దతు ధర చెల్లించడంతో పాటు, సన్న రకానికి రాష్ట్ర ప్రభుత్వం అదనంగా రూ. 500 చొప్పున బోనస్ అందించనుందని తెలిపారు.బోనస్ అందిస్తున్నందున ఇతర రాష్ట్రాల నుండి కూడా సన్న ధాన్యం ఇక్కడికి తరలించి విక్రయించేందుకు పలువురు ప్రయత్నించే అవకాశాలు ఉన్నందున, పొరుగు రాష్ట్రాల నుండి ధాన్యం రాకుండా సరిహద్దు ప్రాంతాల వద్ద గట్టి నిఘా ఏర్పాటు చేయాలని ఆదేశించారు.ఈ విషయంలో పోలీసు శాఖ జిల్లా యంత్రాంగంతో సమన్వయము ఏర్పర్చుకుని సమర్థవంతంగా పని చేయాలని సూచించారు.ఎట్టి పరిస్థితుల్లోనూ రైతుకు నష్టం వాటిల్లకుండా, ఇబ్బందులు ఎదురవకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. కొనుగోలు కేంద్రాలను అందుబాటులో ఉన్న ప్రజాప్రతినిధులతో ప్రారంభించాలని సూచించారు. రైతులు ధాన్యం విక్రయించిన 48 గంటల వ్యవధిలో వారి ఖాతాలలో బిల్లులకు సంబంధించిన డబ్బులు జమ అయ్యేలా చూడాలన్నారు. కొనుగోలు కేంద్రాల్లో అన్ని సదుపాయాలూ అందుబాటులో ఉండేలా చూడాలని, గన్నీ బ్యాగులు, తూకం యంత్రాలు, టార్పాలిన్లు, తేమ కొలిచే యంత్రాలు, గ్రెయిన్ క్యాలిపర్స్ సరిపడా సంఖ్యలో సిద్ధంగా ఉంచాలని, తాగునీరు, నీడ వంటి వసతులు కల్పించాలని సూచించారు.ఎక్కువ సంఖ్యలో హమాలీలు ఏర్పాటు చేసుకుని ధాన్యం తూకం జరిగేలా, ఎప్పటికప్పుడు రైస్ మిల్లులకు రవాణా జరిగేలా సరిపడా లారీలు అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. ధాన్యం అమ్మకాలకు సంబంధించి ఏవైనా ఇబ్బందులు ఉంటే రైతులు తెలియజేసేందుకు వీలుగా జిల్లా స్థాయిలో టోల్ ఫ్రీ నెంబర్ తో కూడిన కంట్రోల్ రూమ్ ను నెలకొల్పాలని ఆదేశించారు. రైతుల నుండి వచ్చే ఫిర్యాదులను తక్షణమే పరిష్కరించాలని అన్నారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియను క్షేత్రస్థాయిలో పరిశీలిస్తూ, నిరంతరం పర్యవేక్షణ జరపాలని కలెక్టర్లకు సూచించారు .క్షేత్రస్థాయిలో ఏమైనా ఇబ్బందులు ఉంటే ప్రభుత్వం దృష్టికి తేవాలని తెలిపారు.పూర్తి పారదర్శకంగా ధాన్యం సేకరణ జరగాలని, నాణ్యతా ప్రమాణాలకు లోబడి ధాన్యం తీసుకువచ్చే రైతులకు పూర్తి స్థాయి మద్దతు ధర అందేలా చూడాల్సిన గురుతర బాధ్యత అధికారులపై ఉందన్నారు. సంబంధిత శాఖల అధికారులందరూ సమిష్టిగా, సమన్వయంతో పనిచేస్తూ ధాన్యం సేకరణ ప్రక్రియను విజయవంతం చేయాలన్నారు. రైతుల నుండి ఏ చిన్న ఫిర్యాదు రాకుండా చూసుకోవాలని, కొనుగోలు చేసిన ధాన్యాన్ని నిలువ చేసేందుకు సరిపడా గిడ్డంగులు, స్టోరేజ్ పాయింట్లను గుర్తించాలని సూచించారు.వీడియో కాన్ఫరెన్సు అనంతరం కలెక్టర్ సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు.ప్రతి కేంద్రంలో మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉండేలా చూడాలని ఆదేశించారు.వీడియో కాన్ఫరెన్స్ లోఅదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ , ట్రైనీకలెక్టర్ హర్ష్ చౌదరి ,డీఆర్డీఓ శ్రీనివాస్ , , డీఎస్ఓ సుదర్శన్ , సివిల్ సప్లైస్ డీఎం మోహన్ కృష్ణ,, జిల్లా వ్యవసాయ అధికారి రాజా రత్నం,డీసీఓ నాగార్జున,లీగల్ మెట్రోలజి ప్రవీణ్ కుమార్, మార్కెటింగ్ సారంగా పాణి , సంబంధిత అధికారులు ,తదితరులు పాల్గొన్నారు.

# రేపు గజ్వేల్ లో "వేలూరు ఆత్మహత్యల గోస పుస్తకావిష్కరణ"

- హాజరుకానున్న వ్యక్తిత్వ వికాస నిపుణులు వీరేందర్
- మల్లారెడ్డి ఫంక్షన్ హాల్ లో నిర్వహణ




**సమయం న్యూస్ గజ్వేల్ అక్టోబర్ 15 :** గజ్వేల్ ప్రభుత్వ ఉపాధ్యాయుడు కవి, రచయిత పులి రాజు రచించిన "వేలూరు ఆత్మహత్యల గోస" పుస్తకావిష్కరణ కార్యక్రమాన్ని గురువారం గజ్వేల్ లోని మల్లారెడ్డి ఫంక్షన్ హాల్ లో నిర్వహిస్తున్నట్లు నిర్వాహన కమిటీ పేర్కొంది. ఈ మేరకు బుధవారం గజ్వేల్ ప్రెస్ క్లబ్ లో పుస్తకావిష్కరణకు సంబంధించిన కరపత్రాన్ని ఆవిష్కరించారు.ఈ సందర్భంగా నిర్వహణ కమిటీ సభ్యులు మాట్లాడుతూఏ గ్రామంలోనైనా 15, 20 సంవత్సరాలలో ఐదారు మంది రకరకాల కారణాలతో ఆత్మహత్య చేసుకుంటారు. కానీ సిద్దిపేట జిల్లా, వర్గల్ మండలం, వేలూరు గ్రామంలో 20 సంవత్సరాలలో 51 మంది ఆత్మహత్య చేసుకోవడం చాలా దురదృష్టకరమని, అందులో 44 మంది రైతులు, ఇందులో యాదవ సామాజిక వర్గం 20 మంది మొదటి స్థానంలోనూ, దళిత సామాజిక వర్గం 12 మంది రెండవ స్థానంలోనూ ఉన్నారనీ తెలిపారు. ఆత్మహత్య చేసుకున్న వారిలో 42 మంది పురుషులు 9 మంది స్త్రీలు ఉన్నారు.

ఈ గ్రామంలోని ఆత్మహత్యలను చూసి చలించిన ఉపాధ్యాయుడు, సామాజిక కార్యకర్త పులి రాజు ఆ గ్రామంలో ఆత్మహత్య చేసుకున్న కుటుంబాల దగ్గరికి వెళ్లి ఆత్మహత్య చేసుకోవడం గల కారణాలను విశ్లేషించి దానికి అక్షర రూపం దాల్చారు. "వేలూరు ఆత్మహత్యల గోస" అనే పుస్తకంలో వారి యదార్థ ఘటనలను వివరించడం జరిగిందన్నారు. ఈ పుస్తకాన్ని తేదీ.16న గురువారం రోజున మధ్యాహ్నం 12 గంటకు గజ్వేల్ లోని మల్లారెడ్డి ఫంక్షన్ హాల్ లో ప్రముఖ సైకాలజిస్ట్ డాక్టర్ వీరేందర్, కార్గిల్ యుద్ధ వ్యూహకర్త డాక్టర్ రావు, మరియు గజ్వేల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ పెద్ది రాజు మరియు వేలూరు ఆత్మహత్య బాధిత కుటుంబాలను చేతుల మీదుగా ఈ పుస్తకం ఆవిష్కరింపబడుతుందనీ తెలిపారు. కావున రైతులు, రైతు అభిమానులు, సాహిత్య అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో పుస్తక రచయిత పులి రాజు, జర్నలిస్టులు ఎల్లారెడ్డి, దాసరి కృష్ణ, కిరణ్, ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు మల్లికార్జున్, కనకయ్య, మండల మాజీ కోఆప్షన్ సభ్యులు అహ్మద్, ఉమర్, గంగిశెట్టి నర్సింలు, సామాజిక కార్యకర్త కళాధర్, సాదిక్ పాషా తదితరులు పాల్గొన్నారు.

# నూతన రామ మందిర నిర్మాణానికి సంపూర్ణ సహకారం

- బొల్లారంలో శ్రీ హనుమాన్ విగ్రహాన్ని ఆవిష్కరణ
- పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి



**పటాన్ చెరు,జిన్నారం, అక్టోబర్ 15(సమయం న్యూస్) :** సంగారెడ్డి జిల్లా బొల్లారం మున్సిపల్ పరిధిలో నూతనంగా నిర్మించ తలపెట్టిన శ్రీ రామ మందిరం నిర్మాణానికి సంపూర్ణ సహకారం అందిస్తానని పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి హామీ ఇచ్చారు. బుధవారం బొల్లారం మున్సిపల్ పరిధిలో నూతనంగా ఏర్పాటుచేసిన శ్రీ హనుమాన్ విగ్రహాన్ని ఆయన ఆవిష్కరించారు. అనంతరం హనుమాన్ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరిలో దైవభక్తిని పెంపొందించడంలో దేవాలయాల నిర్మాణాలు ఎంతగానో ఉపకరిస్తాయని తెలిపారు. నియోజకవర్గం వ్యాప్తంగా సొంత నిధులతో 200 దేవాలయాలు నిర్మించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ అంజిరెడ్డి, మాజీ జెడ్ పి టి సి సభ్యులు కోలాన్ బాల్ రెడ్డి, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ చంద్ర రెడ్డి, స్థానిక నాయకులు,ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం



**పటాన్ చెరు,జిన్నారం, అక్టోబర్ 15 (సమయం న్యూస్):**132 కేవీ గుమ్మడిదల సబ్‌స్టేషన్‌లో నిర్వహించనున్న అత్యవసర మరమ్మతు పనుల కారణంగా గురువారం జిన్నారం మండలం, గుమ్మడిదల మండల పరిధిలోని 33/11 కేవీ సబ్‌స్టేషన్లకు విద్యుత్ సరఫరా నిలిపివేయబడనుంది.ఈ కారణంగా ఇండస్ట్రియల్ ఫీడర్లకు సహా ఆయా గ్రామాలకు గురువారం ఉదయం 10.00 గంటల నుండి మధ్యాహ్నం 3.00 గంటల వరకు విద్యుత్ అంతరాయం ఉంటుందని గుమ్మడిదల ఏడి దుర్గాప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు.ఈ మరమ్మతు పనులు సజావుగా సాగేందుకు వినియోగదారులు, పారిశ్రామిక వేత్తలు సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బొంతపల్లి ఏఈ రవీందర్, జిన్నారం ఏఈ వెంకటేశ్వర్లు కూడా పాల్గొన్నారు.

# చర్ల సి హెచ్ సి లో మొదలైన సిజేరియన్ ఆపరేషన్లు



**ఖమ్మం , అక్టోబర్ 15: ( సమయం న్యూస్ ) :** భద్రాద్రి జిల్లాలో మారుమూల ప్రాంతాల్లో సైతం వైద్య సదుపాయాలు బలోపేతం అవుతున్నాయి. జిల్లా కలెక్టర్ జితేశ్ పాటిల్ ప్రత్యేక దృష్టి డీసీ హెచ్ ఎస్ రవి బాబు చొరవ కలగలిపి జిల్లాలోని వైద్య విధాన పరిషత్తు ఆసుపత్రులలో ఆశించిన స్థాయిలో సేవలు అందుతున్నాయి .జిల్లాలోని మారుమూల ప్రాంతమైన చర్ల ప్రభుత్వ ఆసుపత్రిలో అరుదైన ఘట్టం ఆవిష్కృతమైంది. గత కొన్నాళ్ళుగా ప్రాథమిక వైద్యానికే పరిమితమైనా వైద్య సదుపాయాలు నేడు స్పెషాలిటీ వైద్య సేవలను సైతం అందుబాటులోకి వచ్చింది.ఎం ఎల్ ఏ చొరవతో ప్రత్యేక దృష్టి పెట్టిన జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్ అదనపు ప్రోత్సాహాలు ప్రకటించి గర్భిణి స్త్రీల ఆరోగ్య రీత్యా ఒక ప్రసూతి వైద్యురాలు,ఒక పిల్లల వైద్య నిపుణుడు,ఒక మత్తు వైద్యుడు ని నియమించారు.ఈ నియామకంలో డి సి హెచ్ ఎస్ డాక్టర్ రవి బాబు ప్రత్యేక చొరవ చూపి వైద్యులను పది రోజుల క్రితం నియమించారు.ఈ క్రమం లో నేడు చర్ల సి హెచ్ సి లో మొదటి సీజేరియన్ ఆపరేషన్ జరిగింది. చర్ల మండలం కొత్తూరు గ్రామం కి చెందిన తన్నీరు రాజేశ్వరి మొదటి కాన్పు కోసం రాగా సుఖప్రసవం కోసం ప్రయత్నం చేసి కాన్పు చేయలేని పరిస్థితిలో తల్లి బిడ్డ క్షేమం కోసం ఎమర్జెన్సీ ఆపరేషన్ చేసి పండంటి రెండు కేజీల మగ బిడ్డకి ఊపిరిపోశారు. గతం లో ప్రసూతి సేవల కోసం అరవై కిలోమీటర్ల దూరంలో భద్రాచలం వెళ్లే పరిస్థితులు ఉండేవి. కానీ ఏజెన్సీ లో ని చర్ల లో సైతం ప్రసూతి సేవలను అందుబాటులో తెచ్చిన ఎం ఎల్ ఏ తెల్లం వేంకట రావు ,కలెక్టర్ జితేష్ పాటిల్,డి సి హెచ్ ఎస్ రవి బాబు లకు ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ సాయి వర్ధన్ కృతజ్ఞతలు తెలిపారు.ఆసుపత్రిలో లో అందుతున్న స్పెషాలిటీ సేవల పట్ల చర్ల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఈ ఆపరేషన్ లో ప్రసూతి వైద్యురాలు శ్రావణి,పిల్లల వైద్యులు రవి కుమార్ ,మత్తు వైద్యుడు శివ రామ కృష్ణ , నర్సింగ్ ఆఫీసర్ ఝాన్సీ, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# రక్తదానంచేయండి ప్రాణదాతలుగా మారండి

- సిజిఆర్ ట్రస్ట్ చైర్మన్ చిమ్ముల గోవర్ధన్ రెడ్డి



**పటాన్ చెరు, గుమ్మడిదల, అక్టోబర్ 15 (సమయం న్యూస్) :**రక్తదానం చేయండి ప్రాణదాతలుగా మారండి అని సిజిఆర్ ట్రస్ట్ చైర్మన్ గోవర్ధన్ రెడ్డి అన్నారు .సంగారెడ్డి జిల్లా గుమ్మడిదల మున్సిపాలిటీ పరిధిలోని బొంతపల్లి కమాన్ వద్ద వివేకానంద స్వచ్ఛంద సేవా సమితి ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిజిఆర్ ట్రస్ట్ చైర్మన్, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి పాల్గొని స్వయంగా రక్తదానం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "రక్తదానం మహాదానం" అనే స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ రక్తదానంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. మన రక్తం మరో ప్రాణాన్ని కాపాడగలదనే భావనతో ప్రతి మనిషి సామాజిక బాధ్యతగా రక్తదానం చేయాలని ఆయన సూచించారు. సమాజానికి సేవ చేయాలనే తపనతో వివేకానంద స్వచ్ఛంద సేవా సమితి సభ్యులు చేపడుతున్న కార్యక్రమాలు ప్రశంసనీయం అని గోవర్ధన్ రెడ్డి అభినందించారు.ఈ సందర్భంగా పెద్ద సంఖ్యలో యువకులు, స్థానిక ప్రజలు పాల్గొని రక్తదానం చేశారు. కార్యక్రమంలో బొంతపల్లి మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి,సమితి సభ్యులు, స్థానిక ప్రజాప్రతినిధులు, వైద్య బృంద సభ్యులు పాల్గొన్నారు.

# టీవీఎస్ ఎక్సెల్ పై నుంచి పడి వృద్ధుడికి తీవ్ర గాయాలు.



**రాయంపోల్,అక్టోబర్15:** టీవీఎస్ ఎక్సెల్ వాహనం పైనుంచి పడి వృద్ధుడికి తీవ్ర గాయాలైన సంఘటన రాయపోల్ మండలంలో బుదవారం సాయంత్రం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం దౌల్తాబాద్ మండలం కోనాయిపల్లి గ్రామానికి చెందిన ఉప్పరి సత్తయ్య టీవీఎస్ ఎక్సెల్ వాహనంపై గజ్వేల్ కు వెళ్ళాడు. పనులు ముగించుకొని తిరిగి వస్తుండగా రాయపోల్ మండలం గుర్రాలసోప వద్ద రామార శివారులో అదుపుతప్పి వాహనంపై నుంచి క్రింద పడ్డాడు. దీంతో అతడి తలకు తీవ్ర గాయాలు అయ్యాయి. స్థానికులు గుర్తించి వెంటనే 108 వాహనం ద్వారా చికిత్స నిమిత్తం గజ్వేల్ లోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

16-10-25 Samayam_Layout 1 10/16/2025 4:17 AM Page 8



## లబ్ధిదారులకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కేటాయింపు



- జిల్లా రెవెన్యూ అధికారిణి పద్మశ్రీ

**ఖమ్మం, అక్టోబర్-15 :( సమయం న్యూస్ ) :** పారదర్శకంగా ఆన్ లైన్ ర్యాండమైజేషన్ ద్వారా డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను లబ్ధిదారులకు కేటాయింపు చేసినట్లు జిల్లా రెవెన్యూ అధికారిణి ఏ. పద్మశ్రీ అన్నారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో బుధ వారం కల్లూరు డివిజన్ పెనుబల్లి మం డలం ఏరుగట్ల గ్రామంలో లబ్ధిదారులకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను కంప్యూటర్ ర్యాండ మైజేషన్ ద్వారా అలాట్ చేసిన అనంతరం రెవెన్యూ అధికారిణి మాట్లాడుతూ, డబల్ బెడ్ రూం అలాట్ మెంట్ వివరాలను ఆన్ లైన్ లో నమోదు చేయడం జరుగుతుందని అన్నారు. కల్లూరు డివిజన్ పెనుబల్లి మండలం ఏరుగట్ల గ్రామంలో నిర్మించిన 40 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లకు గతంలోనే లబ్ధిదారుల ఎంపిక పూర్తి చేశామని, ప్రస్తుతం ఎంపిక చేసిన లబ్ధిదారులకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కేటాయింపు జరుగుతుందని, ఏ లబ్ధిదారుడికి ఏ నెంబర్ ఇండ్లు కేటాయించాలనే అంశం పూర్తి పారదర్శకంగా ఎటువంటి పైరవీలు లేకుండా ఆన్ లైన్ ద్వారా కేటాయించామని అన్నారు. ఈ.డి.ఎం. దుర్గాప్రసాద్, సీనియర్ అసిస్టెంట్ రాజశేఖర్, జి.పి.ఓ. ప్రవీణ్, అధికారులు, లబ్ధిదారులు,తదితరులు పాల్గొన్నారు.

## నోడల్ అధికారికి వినతిపత్రం అందించిన-అతిథి అధ్యాపకులు

- ప్రభుత్వం పెండింగ్ లో ఉన్న తమ తొమ్మిది నెలల జీతాలను చెల్లించాలని



**వికారాబాద్, అక్టోబర్,15(సమయం న్యూస్) :** బుధవారం వికారాబాద్ జిల్లాలో గల ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో పనిచేస్తున్న అతిథి అధ్యాపకులు, జిల్లా నోడల్ ఆఫీస్ ముందు నిరసన వ్యక్తం చేశారు. అనంతరం నోడల్ అధికారి శంకర్ నాయక్ ని కలిసి వినతిపత్రం అందించారు. ప్రభుత్వం పెండింగ్ లో ఉన్న తమ 9నెలల జీతాలను చెల్లించాలని వినతిపత్రంలో పేర్కొన్నారు. గత విద్యా సంవత్సరానికి సంబంధించిన 4నెలల జీతాలు ఇప్పటివరకు రాలేదని, ఈ విద్యా సంవత్సరం ప్రారంభయ్యి 5నెలలు గడుస్తున్నా కూడా ఇంకా జీతాలు రాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. 9నెలలు జీతాలు రాకపోవడంతో ఆర్థికంగా ఇబ్బందులను ఎదుర్కొంటూ, కుటుంబ పోషణ కష్టంగా మారిందన్నారు. చేసిన అప్పులు తీర్చలేక సమాజంలో అవమానాన్ని ఎదుర్కొంటున్నామని పేర్కొన్నారు. విద్యార్థుల జీవితాల్లో వెలుగులు నింపే అధ్యాపకుల జీవితాల్లోనే వెలుగు లేకుండా పోయిందని, వీలైనంత తొందరగా పెండింగ్ జీతాలను విడుదల చేసి, మమ్మల్ని మా కుటుంబాలని ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. సకాలంలో జీతాలు రాక, రెనివల్ రాక అతిథి అధ్యాపకుల జీవితాలు ప్రశ్నార్థకంగా మారాయన్నారు. మేము ప్రభుత్వానికి వ్యతిరేకం కాదని, శాంతియుతంగా మాకు రావలసిన వేతనాలను మేము అడుగుతున్నామని, మా జీతాలు చెల్లించే వరకు విధులకు హాజరుకాబోమని పేర్కొన్నారు. జీతాలు రాని కారణంగా వికారాబాద్ జిల్లాలో గల 47 మంది అతిథి అధ్యాపకులు తమ విధులను బహిష్కరించారు. దానివల్ల కాలేజ్ ల్లో విద్యార్థులకు క్లాసులు జరగట్లేదు. ఫిబ్రవరిలో ఫైనల్ ఎగ్జామ్స్ నిర్వహిస్తున్నట్లు బోర్డు నుండి ఇప్పటికే స్పష్టత వచ్చింది. అధ్యాపకులు లేకపోవడంతో సిలబస్ కూడా పూర్తికాలేదు, దీనివల్ల పిల్లల రిజల్ట్ పై ప్రభావం పడే అవకాశం ఉంది.అధ్యాపకులు రాక పాఠాలు జరగట్లేదని, ఎగ్జామ్స్ కూడా ఫెయిల్ అవుతామేమో అనే భయాన్ని పిల్లలు వ్యక్తం చేస్తున్నారు. వికారాబాద్ జిల్లా కొడంగల్ నియోజకవర్గం దౌల్తాబాద్ మండలంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 11మంది అతిథి అధ్యాపకులు విధులు నిర్వహిస్తున్నారు.జీతాలు రాకపోవడంతో వారు విధులను బహిష్కరించారు. ప్రిన్సిపాల్ ఒక్కరే విధులకు హాజరవుతున్నారు.క్లాసులు జరగట్లేదు.అన్ని సబ్జెక్టులకు సంబ ంధించిన లెక్చరర్స్ ఉన్నందుకు తమ పిల్లలను కాలేజ్ లో చేర్పించామని, వారం రోజులుగా లెక్చరర్స్ కాలేజ్ రాకపోవడంతో తమ పిల్లలు సరిగా చదవట్లేదని, ఇది ఇలాగే కొనసాగితే తమ పిల్లల భవిష్యత్తు నాశనం అవుతుందని విద్యార్థుల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## విశ్రాంత రాయబారి డా. సురేష్ బాబుకు మంగోలియా ప్రతిష్టాత్మక అవార్డు " ది ఆర్డర్ ఆఫ్ పోలర్ స్టార్ "





**శేరిలింగంపల్లి అక్టోబర్ 15 సమయం న్యూస్. :** సీఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నడుస్తున్న

నీలం రాజశేఖర్ రెడ్డి రిసెర్చ్ రీసెర్చ్ సెంటర్ డైరెక్టర్ డాక్టర్ టి. సురేష్ బాబుకు హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు. భారతదేశం.మంగోలియా దౌత్య సంబంధాల 70వ వార్షికోత్సవం సందర్భంగా ఢిల్లీలోని తాజ్ మహల్ హోటల్‌లో జరిగిన కార్యక్రమంలో మంగోలియా అధ్యక్షుడు ఖురేల్సుఖ్ ఉఖానా మంగోలియా యొక్క ప్రతిష్టాత్మక అవార్డుతో డాక్టర్ టి. సురేష్ బాబును సత్కరించారు! భారతదేశం మంగోలియా మధ్య వ్యూహాత్మక భాగస్వామ్యం ప్రజల మధ్య సంబంధాలను బలోపేతం చేయడంలో భారత రాయబారిగా డాక్టర్ సురేష్ చేసిన అత్యుత్తమ కృషిని ఈ అవార్డు గుర్తిస్తుందని అవార్డు తెలుగు ప్రజలందరికీ గర్వం ఆనందం కలిగించే విషయమని సిఆర్ ఫౌండేషన్ గౌరవాధ్యక్షుడు డాక్టర్ కె.నారాయణ,ప్రధాన కార్యదర్శి పల్లా వెంకట్ రెడ్డి డాక్టర్ సురేష్ కు అభినందనలు తెలిపారు

# పటాన్ చెరులో ఎస్‌జీఎఫ్ రాష్ట్రస్థాయి క్రీడా సంబరాలు ప్రారంభం

- 16 నుండి 18 వరకు వాలీబాల్, కబడ్డీ పోటీలు
- పాల్గొననున్న 33 జిల్లాల క్రీడాకారులు,వ్యాయామ ఉపాధ్యాయులు
- ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ఆధ్వర్యంలో పూర్తిస్థాయి ఏర్పాట్లు




**పటాన్ చెరు, అక్టోబర్ 16 (సమయం న్యూస్):** సంగారెడ్డి జిల్లా పటాన్ చెరు పట్టణంలో ఈరోజు నుండి మూడు రోజుల పాటు క్రీడా వాతావరణంతో కళకళలాడనుంది. స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి వాలీబాల్, కబడ్డీ పోటీలు 16వ తేదీ నుండి 18వ తేదీ వరకు పటాన్ చెరులోని మైత్రి మైదానంలో జరుగుతున్నాయి.మొట్టమొదటిసారిగా పటాన్ చెరులో జరుగుతున్న ఈ రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలకు స్థానిక శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి ఆధ్వర్యంలో విస్తృత ఏర్పాట్లు చేపట్టారు. స్వయంగా క్రీడాభిమాని, క్రీడాకారుడైన ఎమ్మెల్యే జిఎంఆర్ సొంత నిధులతో క్రీడా మైదానాన్ని ఆధునిక సౌకర్యాలతో సిద్ధం చేయించి, క్రీడాకారులకు ఉచిత వసతి, భోజనం, ట్రోఫీలు, ప్రోత్సాహక బహుమతులు అందించేలా ఏర్పాట్లు చేశారు. మొత్తం 33 జిల్లాల నుండి 400 మంది క్రీడాకారులు, 60 మంది శిక్షకులు, 160 మంది వ్యాయామ ఉపాధ్యాయులు ఈ క్రీడా ఉత్సవాల్లో పాల్గొనబోతున్నారు. మూడు రోజులపాటు అంగరంగ వైభవంగా వాలీబాల్ మరియు కబడ్డీ పోటీలు జరుగనున్నాయని స్కూల్ గేమ్స్



ఫెడరేషన్ జిల్లా కార్యదర్శి శ్రీనివాస్ తెలిపారు. జాతీయ స్థాయి పోటీలకు అర్హత సాధించిన క్రీడాకారులకు ఆర్థిక సహకారం అందిస్తామని ఆయన వెల్లడించారు.రాష్ట్రస్థాయి పోటీలకు ఆతిథ్యం ఇవ్వడం తమ అదృష్టమని పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి పేర్కొన్నారు. పటాన్ చెరును రాష్ట్రంలో క్రీడలకు కేంద్రంగా తీర్చిదిద్దాలన్న లక్ష్యంతో కృషి చేస్తున్నామని, రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో ఈ అవకాశాన్ని సాధించామని చెప్పారు. త్వరలోనే మహిళల జాతీయ స్థాయి కబడ్డీ పోటీలకు కూడా పటాన్ చెరు వేదిక కానుందని తెలిపారు."నియోజకవర్గంలోని ప్రతి క్రీడాకారుడు రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణించాలన్నదే నా ఆకాంక్ష. క్రీడల ద్వారా యువత సత్తా చాటేలా అన్ని విధాల సహకారం అందిస్తాను" అని ఎమ్మెల్యే జిఎంఆర్ తెలిపారు.ఈ క్రీడా సంబరాలను ప్రత్యక్షంగా వీక్షించేందుకు క్రీడాభిమానులు పెద్ద ఎత్తున తరలి రావాలని ఆయన పిలుపునిచ్చారు.

## కార్యకర్తల అభీష్టం మేరకే డీసీసీ అధ్యక్షుడి ఎంపిక

- మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి మధు ముదిరాజ్



**పటాన్‌చెరు, అక్టోబర్ 15 (సమయం న్యూస్) :** సంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడి ఎంపిక కార్యకర్తల అభీష్టం మేరకే జరగనుందని మెదక్ పార్లమెంట్ మాజీ కాంగ్రెస్ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ తెలిపారు.బుధవారం పటాన్‌చెరు నియోజకవర్గం అశోక్‌నగర్‌లోని సితార గ్రాండ్ హోటల్‌లో ఏఐసీసీ అబ్జర్వర్ సజరిట్ లైట్ ఫ్లాంగ్, పీసీసీ అబ్జర్వర్ జుక్కల్ ఎమ్మెల్యే లక్ష్మీకాంత్ రావు ఆధ్వర్యంలో నిర్వహించిన "సంఘటన్ సృజన్ అభియాన్" కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా నీలం మధు మాట్లాడుతూ, కార్యకర్తల అభిప్రాయాలను సేకరించి జిల్లా అధ్యక్షుడిని ఎంపిక చేయడం శుభపరిణామమని అన్నారు. పార్టీ కోసం కష్టపడే, నిబద్ధత కలిగిన నాయకుడు ఎంపికవడం ద్వారా కాంగ్రెస్ బలపడుతుందన్నారు. జిల్లా వ్యాప్తంగా మండల, బ్లాక్, గ్రామ స్థాయి అధ్యక్షుల అభిప్రాయాలు పరిగణనలోకి తీసుకుని అధిష్టానం నిర్ణయం తీసుకుంటుందని తెలిపారు.అధిష్టానం ఎవరిని అధ్యక్షుడిగా నియమించినా, అందరం కలసి పనిచేసి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. టీపీసీసీ ఉపాధ్యక్షులు ముజాహిద్ ఆలం ఖాన్, గాలి అనిల్ కుమార్, నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ కాట శ్రీనివాస్ గౌడ్, శశికళ యాదవరెడ్డి, ఐఎన్‌టీయూసీ జిల్లా అధ్యక్షుడు నరసింహ రెడ్డి, మండల, బ్లాక్ అధ్యక్షులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజలను గూడ్స్ వాహనాల్లో రవాణా చేస్తే కఠిన చర్యలు

- టౌన్ ఎస్సై వెంకటేశ్వర్లు.
- జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఐపీఎస్ ఆదేశాల మేరకు



**నారాయణపేట, అక్టోబర్,15(సమయం న్యూస్) :** నారాయణపేట జిల్లా కేంద్రం, సత్యనారాయణ చౌరస్తాలో ఎస్సై వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో పోలీసులు ఆకస్మికంగా వాహనాలు తనిఖీలు నిర్వహించగా పత్తి కూలీలను ఓవర్ లోడ్ తో, ఒకే వాహనంలో 40 మందికి పైగా తరలిస్తున్న 05 గూడ్స్ వాహనాలను పట్టుకుని కేసులు నమోదు చేయడం జరిగిందని ఎస్సై తెలిపారు. మళ్ళీ రిపీట్ అయితే వాహనాలను సీజ్ చేసి కోర్టులో సబ్మిట్ చేయాల్సి ఉంటుందని ఎస్సై హెచ్చరించారు.ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ... రవాణా చట్ట ప్రకారం గూడ్స్ వాహనాలు కేవలం సరుకుల రవాణా కోసమే ఉపయోగించాలి వాటిలో వ్యక్తులను, కూలీలను, చిన్నపిల్లలను రవాణా చేయడం నేరమని తెలిపారు. గూడ్స్ వాహనాల్లో ప్రయాణించడం వల్ల తీవ్ర ప్రమాదాలు, రోడ్డు ప్రమాదాలు సంభవించే అవకాశం ఎక్కువ ఉంటాయని తెలిపారు. వాహనదారులు, డ్రైవర్లు గూడ్స్ వాహనాల్లో వ్యక్తులను తీసుకెళ్లినట్లు గుర్తించిన పక్షంలో సంబంధిత వాహనం పై చర్యలు తీసుకొని వానాలను సీజ్ చేయడం జరుగుతుందని హెచ్చరించారు. ప్రజలు కూడా తమ ప్రాణాలను ముప్పుగా మారే ఈ విధానాన్ని ఎట్టి పరిస్థితుల్లో అనుసరించరాదని కోరారు. ప్రతి ఒక్కరు రోడ్డు భద్రత నియమాలు గౌరవించి సురక్షిత రవాణా కోసం బస్సులు, ఆటోలు, టాక్సీల వంటివి వాడాలి అని మీ ప్రాణాలు మీ చేతిలో ఉన్నాయి అని గుర్తుంచుకొని ప్రయాణం చేయాలని ఎస్సై తెలిపారు.

## టూరిస్ట్ పోలీసులకు దిశానిర్దేశం

- పర్యాటకుల భద్రతే లక్ష్యం
- జిల్లా ఎస్పీ కె.నారాయణరెడ్డి,ఐపీఎస్.








**వికారాబాద్, అక్టోబర్,15(సమయం న్యూస్) :** వికారాబాద్ జిల్లా ఎస్పీ కె. నారాయణ రెడ్డి, ఐపీఎస్ జిల్లా ఫారెస్ట్ అధికారి జ్ఞానేశ్వర్ తో కలసి ఇటీవల జిల్లాకు చెందిన "టూరిస్ట్ పోలీస్" అధికారులుగా "నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టూరిజం అండ్ హాస్పిటాలిటీ మేనేజ్మెంట్"నందు ప్రత్యేక శిక్షణ పొందిన 10 మంది పోలీస్ అధికారులతో సమావేశం నిర్వహించారు. వికారాబాద్ జిల్లా ఎస్పీ ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలో పర్యాటక రంగాన్ని మరింత బలోపేతం చేసి, పర్యాటకులకు అత్యుత్తమ భద్రత కల్పించే లక్ష్యంతో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఈ టూరిస్ట్ పోలీస్ వ్యవస్థను తొలిసారిగా ప్రవేశపెట్టింది అని, పర్యాటకుల భద్రత, రక్షణ విషయంలో అధికారులు అత్యంత అప్రమత్తంగా ఉండాలని దిశానిర్దేశం చేశారు. ప్రముఖ పర్యాటక కేంద్రాలైన శ్రీ అనంత పద్మనాభ స్వామి దేవాలయం, అనంతగిరి అటవీ ప్రాంతం, కోట్‌పల్లి రిజర్వాయర్ వంటి కీలక ప్రాంతాల్లో మరియు పర్యాటకులు వచ్చే మార్గాల్లో టూరిస్ట్ పోలీసులు అందుబాటులో ఉంటారని తెలిపారు. ఈ అధికారులు పర్యాటకులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా, వారి యాత్ర ఆహ్లాదకరంగా ఉండేందుకు మార్గదర్శనం చేస్తూ, అవసరమైన అన్ని సహాయ సహకారాలు అందించాలని ఎస్పీ ఆదేశించారు.ప్రత్యేక శిక్షణలో భాగంగా అధికారులు నేర్చుకున్న కమ్యూనికేషన్ నైపుణ్యాలు, విపత్తుల నిర్వహణ, పర్యాటక ప్రాంతాలలో నిఘా వ్యవస్థ పర్యవేక్షణ, మరియు ప్రథమ చికిత్స వంటి అంశాలను విధుల్లో సమయస్ఫూర్తిగా వినియోగించాలని సూచించారు. ముఖ్యంగా, పర్యాటక ప్రాంతాలలో ఎలాంటి అవాంఛనీయమైన సంఘటనలు జరగకుండా ,ప్రత్యేక నిఘా ఉంచి, శాంతిభద్రతలను పటిష్ఠంగా కాపాడాలని స్పష్టం చేశారు. టూరిస్ట్ పోలీసులు స్థానిక అటవీ, రెవెన్యూ అధికారులతో నిరంతరం సమన్వయం చేసుకుంటూ, జిల్లా పర్యాటక అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. ఈ నూతన వ్యవస్థ వికారాబాద్ పర్యాటక ప్రాంతాల ప్రతిష్ఠను ఇనుమడింపజేసి, పర్యాటకుల సంఖ్యను మరింత పెంచుతుందని ఎస్పీ కె. నారాయణ రెడ్డి ఆకాంక్షించారు.ఇట్టి కార్యక్రమంలో డీ ఎఫ్ ఓ జ్ఞానేశ్వర్, సిబ్బంది తదితరులు పాల్గొనడం జరిగింది.

# కొందరికి ఒక న్యాయం.

# మరి కొందరికి మరో న్యాయం ..బాధితుల గోడు

- ఎన్ ఓ సీ ప్రకారమే నిర్మాణాలు ఉంటే మంచిది
- కాల్వల ఆక్రమణ తొలగింపు మాత్రమే మా పని
- అధికారుల స్పష్టీకరణ





**ఖమ్మం , అక్టోబర్ 15 :( సమయం న్యూస్ )** కొందరికి ఒక న్యాయం , మరి కొందరికి మరో న్యాయమా అంటూ కొంతమంది బాధితులు తమ గోడును వినిపిస్తున్నారు. మారెమ్మ గుడి టెంపుల్ రోడ్డు , ఎదులాపురంగ్రామ రెవెన్యూ సర్వే నెంబర్లు 68 , 69, 70 లో ( గ్రామపంచాయతీ ) ప్రస్తుతం మున్సిపాలిటీ... సాయి ఆదిత్య నగర్ మీదుగా గుర్రాలపాడు మేజర్ ఎన్ ఎస్ ఎకాలువ ఉండగా ఇటీవల ఎన్ఎస్పి అధికారులు తమ కాల్వ పరిధిలో ఆక్రమణలు తొలగింపుకు ప్రయత్నాలు చేస్తున్నారు. కొత్తగా నిర్మాణం ప్రారంభం కానున్న ఖాళీ ఇంటి స్థలాల యజమానులకు ఈ విషయంపై కాల్వ మధ్యభాగం నుండి బఫర్ జోన్‌లుపుకొని 39 అడుగుల వరకు ఎన్ ఎస్ పి గుర్రాలపాడు మేజర్ కాల్వ భూమిగా నిర్ధారించుకున్నారు.... అని బాధితులు వివరిస్తున్నారు. ఎన్ఎస్పి అధికారుల ఈ ప్రయత్నాల కన్నా ముందే చాలా కాలం కిందట ఈ కాలువల ను అనుకొని నిర్మించిన ఇళ్ల నిర్మాణాల విషయంలో కూడా అధికారులు బఫర్ జోన్ భాగాన్ని కూడా కలుపుకొని కాల్వను విస్తరింప చేయాలని కోరుతున్నారు. దీనిపై ఎన్ఎస్పి ఏఈ తో కూడా తాము ప్రాతినిధ్యం చేశామని , ఆయన మా విషయంలోనేబఫర్ జోన్‌ప్రాంతాన్ని తీసుకొచ్చారని ఆరోపించారు. పాత నిర్మాణాల గురించి బఫర్ జోన్‌పరిగణించి సరిగ్గా స్పందించడం లేదని బాధితులు విమర్శిస్తున్నారు .తాము ఇప్పుడు నిర్మాణాలు దశలో ఎన్ఎస్పి అధికారులు తమ భూమిలో బఫర్ జోన్ కింద కొంత భూభాగాన్ని మినహాయించుకోవడం , నిర్మాణాలు అయిన ఇళ్ళను విడిచిపెట్టడం సమంజసం కాదని బాధితులు వాదిస్తున్నారు. దీనిపై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తామని పేర్కొంటున్నారు. ఇదిలా ఉండగా ఈ విషయం పైఎన్ ఎస్ పి ఏ ఇ మణిదీప్ ను వివరణ కోరగా ... ఎన్ ఓ సి ప్రకారం నిర్మాణాలు ఉంటే మంచిదని , భవిష్యత్తులో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఉంటుందని , తమ కాల్వకు సంబంధించిఅక్రమణాల తొలగింపు పనులకు మాత్రమే తాము పరిమితం అని స్పష్టం చేశారు. గత నిర్మాణాల విషయంలో ఉన్న ఎన్వోసీల జోలికి తాము పోవటం లేదన్నారు. ఇప్పుడు కూడా ఎన్ ఓ సి ప్రకారమే నిర్మాణాలుఉంటే మంచిదని సూచిస్తున్నారు. గతంలో ఇక్కడ వచ్చిన వరదల నేపథ్యంలో అధికారులు ఈ విధమైన చర్యలకు దిగినట్లు తెలుస్తోంది. భవిష్యత్తులో మరోసారివరదలువచ్చినా ఎలాంటి నష్టం వాటిల్లకుండా ఉండాలని ముందస్తు జాగ్రత్తలతో ఈ విధమైన ప్రయత్నాలు ప్రారంభించినట్లు సమాచారం. ఇదిలా ఉండగా గుర్రాలపాడు మేజర్ ఎన్ఎస్పి కాలువ రెండు వైపులా కూడా బఫర్ జోన్ అనుసరించి , ఆక్రమణలను తొలగించాలని ... ఇరువర్గాల మధ్య సమతూకం పాటించేలా సమన్యాయం చేయాలని బాధితులు డిమాండ్ చేస్తూ లేనిపక్షంలో ఉన్నత అధికారులకు వినతి పత్రాలను సమర్థించి , అనంతరం ఆందోళన కార్యక్రమాలను చేపడతామని హెచ్చరిస్తున్నారు.

# పేద కుటుంబాలకు అండగా ఉంటాం.



**వనపర్తి జిల్లా, అక్టోబర్ 15(సమయం) :** గోపాల్ పేట్ మండలం కేంద్రం లోని నిరుపేద కుటుంబంలో ఉన్నవారికి తాను ఎల్లప్పుడు అండగా ఉంటానని కేబిఆర్ ట్రస్ట్ అధినేత కర్రోళ్ల స్వప్న భాస్కర్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో చంద్రయూని గడ్డ కాలనీ చెందిన గోకం మహేష్ గత కొన్ని రోజులుగా మతిస్థిమితం లేకుండా రోడ్లపై తిరుగుతున్నాడు. దీంతో కుటుంబ పోషణకు ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. విషయం తెలుసుకున్న కర్రోళ్ల స్వప్న భాస్కర్ ఉదయం వారి కుటుంబాన్ని పరామర్శించి కుటుంబ పరిస్థితులపై ఆరా తీశారు. మహేష్ కు అవసరమయ్యే ఆసుపత్రి చికిత్స అవసరమైన ఖర్చులు తను భరిస్తానని హామీ ఇచ్చారు. మహేష్ తల్లి గోకం బాలేశ్వరమ్మకు తక్షణం సాయం గా ₹5,000 ఆర్థిక సాయం చేశారు. పక్కనే ఉన్న పుటీల మాసయ్య కుటుంబ సభ్యులు పూరి గుడిసెలను పరామర్శించి కుటుంబ సభ్యులతో మాట్లాడుతూ తను అన్ని విధాలుగా మీ కుటుంబాన్ని అండగా ఉండి ఆదుకుంటామని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో రాములు బాలేశ్వరమ్మ చేన్నమ్మ సువర్ణ గణేష్ మహేందర్ శివ గోపాల్ శ్రీను కాలనీ యువకులు తదితరులు పాల్గొన్నార

# జూబ్లీ బైపోల్.. బీఆర్ఎస్ చేతులెత్తేసిందా.?

- కాంగ్రెస్ పార్టీ ఓటమిని భరించలేని టీఆర్ఎస్..
- గెలిపించకపోతే హైడ్రాతో కూల్చివేతలు చేస్తారని ఆరోపణలు..
- ప్రాంతీయ పార్టీ టిఆర్ఎస్ ఇలాంటి దుష్ప్రచారాలు చేయడం వల్లనే
- టిఆర్ఎస్ ఓటమి ఖాయం...
- కాంగ్రెస్ అభ్యర్థి గెలుపు ఖాయం..






**హైదరాబాద్ అక్టోబర్ 15 సమయం న్యూస్ కే.బీ.రాజు.** జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక వేడి రాజుకుంది. అటు కాంగ్రెస్, ఇటు బీఆర్ఎస్ విమర్శల జోరు పెంచాయి. బీజేపీ ఇంకా ఒకింత సైలెంట్ గానే ఉంది. అయితే కాంగ్రెస్, బీఆర్ఎస్ ల మధ్య మాత్రం మాటల యుద్ధం ఓ రేంజ్ లో జరుగుతోంది.అయితే ఈ మాటల యుద్ధంలో బీఆర్ఎస్ పూర్తిగా డిఫెన్స్ మోడ్ లో ఉన్నట్లు కనిపిస్తోంది. కాంగ్రెస్ కంటే ముందుగానే బీఆర్ఎస్ జూబ్లీ బైపోల్ లో పార్టీ అభ్యర్థిని ప్రకటించి ప్రచారం ఆరంభించేసింది. దివంగత మాగంటి గోపీనాథ్ సతీమణి మాగంటి సునీతను అభ్యర్థిగా నిలబెట్టి బీఆర్ఎస్ సానుభూతి వేవ్ పై నమ్మకం పెట్టుకుంది. ఇక కాంగ్రెస్ ఒకింత ఆలస్యమైనా బలమైన అభ్యర్థినే రంగంలోకి దింపిందని పరిశీలకులు అంటున్నారు.నవీన్ యాదవ్ లోకల్ నినాదంలో ప్రచారంలో దూసుకుపోతున్నారు. ఆ విషయం పక్కన పెడితే ఇప్పుడు బీఆర్ఎస్ ఆరోపణల వ్యూహం ఆ పార్టీకి ఈ ఎన్నికలలో ఏ మేరకు ప్రయోజనం చేకూరుస్తుందన్న అనుమానాలు పరిశీలకుల నుంచి వ్యక్తం అవుతున్నాయి. బీఆర్ఎస్ జూబ్లీ బైపోల్ లో పూర్తిగా సానుభూతి, ప్రభుత్వ వ్యతిరేకతపైనే ఆధారపడినట్లు కనిపిస్తున్నది. వాటిపై కూడా నమ్మకం సన్నగిల్లి..నకిలీ ఓట్లు, అధికారులు కాంగ్రెస్ తో కుమ్మక్కయ్యారు అంటూ ఆరోపణలు గుప్పించడం ద్వారా ముందుగానే ఓటమి భయాన్ని ప్రదర్శిస్తున్నట్లు కనిపిస్తోందంటున్నారు. ఎన్నికల ప్రచారంలో కేటీఆర్.. వేల కొద్దీ దొంగ ఓట్లు చేర్చారని, అధికారులు అధికార పార్టీకి తొత్తులుగా మారారనీ ఆరోపణలు గుప్పిస్తున్నారు. ఇటువంటి ఆరోపణలు సహజంగా ఓటమి భయం నుంచి పుట్టుకువస్తాయని రాజకీయ పండితులు అంటుంటారు.కేటీఆర్.. బీఆర్ఎస్ ఇప్పుడు చేస్తున్న ఆరోపణలు ఓటమి భయాన్ని సూచిస్తున్నాయని అంటున్నారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో అక్రమంగా ఇరవై వేల ఓట్లు చేర్చారంటూ కేటీఆర్ నేరుగా సీఈవోకు ఫిర్యాదు చేశారు. తన ఆరోపణలను రుజువుగా ఆయన ఓ ఇంట్లో ఏకంగా నలభై మూడు ఓట్లు ఉన్నాయంటున్నారు.అవన్నీ దొంగఓట్లేనని చెబుతున్నారు. ఈ ఆరోపణనే ఆయన కాంగ్రెస్ పై ప్రయోగించిన పెద్ద ఆయుధంగా భావిస్తున్నారు. ఎందుకంటే ఆ పార్టీ అగ్రనేత బీహార్ లో ఓట్ల చోరీ అంటూ పెద్ద ఎత్తున ఆందోళన చేశారనీ, ఇక్కడ తెలంగాణలో వారి కాంగ్రెస్ పార్టీయే ఓట్ల అక్రమాలకు పాల్పడుతుంటే పెదవి విప్పడం లేదనీ ఆలోచించారు. సరే కేటీఆర్ ఆరోపణపై స్పందించిన ఎన్నికల సంఘం..ఆ ఇంటిలో 43 ఓట్లపై పరిశీలించి ..కేటీఆర్ ఆరోపణలు అవాస్తవమని, అది బహుళ అంతస్తుల భవనమని తేల్చేసింది. అది పక్కన పెడితే.. కేటీఆర్ కానీ, బీఆర్ఎస్ కానీ తమ ప్రచారంలో జూబ్లీలో గెలిపిస్తే ఏం చేస్తామన్నది చెప్పడం లేదు.. కానీ ఇక్కడ కాంగ్రెస్ విజయం సాధిస్తే హైడ్రా రంగంలోకి దిగి కూల్చివేతలు చేపడుతుందంటూ ఓటర్లను భయపెట్టాలని చూస్తున్నారు. తమకు ఓటు వేయడం అని అడగడానికి బదులు కాంగ్రెస్ కు ఓటే వేయవద్దంటూ ప్రచారం చేస్తున్నారు. ఈ రకమైన డిఫెన్సివ్ వైఖరి బీఆర్ఎస్ లోని ఓటమి భయాన్ని ఎత్తి చూపుతోందని పరిశీలకులు విశ్లేషిస్తున్నారు.

## మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆధ్వర్యంలో కాంగ్రెస్ నుంచి బిఆర్ఎస్ పార్టీలో చేరికలు



**వరంగల్ అక్టోబర్ 15. (సమయం న్యూస్) :** సంక్షేమ పథకాలు ప్రజలకు అందించడంలో కాంగ్రెస్ పార్టీ పూర్తిగా విఫలమైందని అందుకే ప్రజలు కేసీఆర్ ను కోరుకుంటున్నారని బిఆర్ఎస్ పార్టీ కి రోజు రోజుకు ఆదరణ పెరుగుతుందని మాజీ మంత్రివర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు హనుమకొండ రాంనగర్ లోని ఆయన స్వగృహంలో బుధవారం గ్రేటర్ వరంగల్ 56వ డివిజన్ సీనియర్ కాంగ్రెస్ పార్టీనేత టిపిసిసి గీత సెల్ సెక్రటరీ రావుల వెంకట రమేష్ గౌడ్ తో పాటు పలువురు బిఆర్ఎస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు వారికి బిఆర్ఎస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు ఈ కార్యక్రమంలో 56వ డివిజన్ ప్రెసిడెంట్ భూక్య సాంబయ్య నాయక్ 55వ డివిజన్ ప్రెసిడెంట్ అటికం రవీందర్ గౌడ్ మాజీ జెడ్పిటిసి మార్గం బిక్షపతి మాజీ ఎంపీపీ అప్పారావు తదితరులు పాల్గొన్నారు

# సిద్దిపేట జిల్లా పద్మశాలి ఉద్యోగుల సంఘం ప్రధాన కార్యదర్శిగా దేవ సాని వాసుదేవ్.



**సమయం న్యూస్ గజ్వేల్ అక్టోబర్ 15 :** సిద్దిపేట జిల్లా తెలంగాణ పద్మశాలి ఉద్యోగుల సంఘం 2025- 26 సంవత్సరపు ఎన్నికలు ఈరోజుఎన్నికల అధికారి సిహెచ్. నరసింహులు ఆధ్వర్యంలో జరిగినాయి. హోరాహోరీ పోటీలో జరిగినాయి. నూతనంగా ఎన్నికైన సిద్దిపేట జిల్లా ప్రధాన కార్యదర్శి దేవసాని వాసుదేవ్ మాట్లాడుతూ పద్మశాలీలు జిల్లాలో వివిధ హోదాలో, వివిధ డిపార్ట్మెంట్లలో పనిచేయుచున్నారు వారందరికీ ఐకమత్య కోసం, వారి సమస్యలను పరిష్కారం కోసం మేమంతా కృషి చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది. ప్రధాన కార్యదర్శి దేవసాని వాసుదేవ్ మాట్లాడుతూ ఈ ఎన్నికలలో రెండోసారి కూడా మమ్ములను గెలిపించుకున్నందుకు మాకు చాలా సంతోషంగా ఉందన్నారు. మేము ఎల్లప్పుడూ ఉద్యోగులకు అండగా ఉండి పోరాడుతా మన్నారు. వధూవరుల పరిచయ వేదిక ద్వారా పెండ్లి సంబంధాల కోసం ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేసినాము అన్నారు. పెండ్లి సంబంధాలు ఏమైనా ఉంటే "వాట్సాప్ గ్రూప్" ద్వారా బయోడేటా, ఫోటో పంపించమన్నారు. ఉద్యోగస్తుల అందరికీ "గ్రూప్ ఇన్సూరెన్స్" చేపిస్తామని, కొత్త సభ్యత్వం కార్యక్రమం చేపడతామని, తాత్కాలిక ఉద్యోగులను కూడా సంఘంలో సభ్యత్వం ఇచ్చి సంఘములో భాగస్వామ్యులను చేస్తామన్నారు.సంఘ పటిష్టత కోసం కృషి చేస్తామన్నారు.

# వనపర్తి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుని ఎంపిక కోసం మొదలైన చర్చలు

- ఎంపికపై కాంగ్రెస్ పార్టీ కసరత్తు ...కార్యకర్తల అభిప్రాయంతో ఎన్నిక

-ఇప్పటికే ఆశావులతో తీసుకుంటున్న దరఖాస్తులు



**వనపర్తి జిల్లా, అక్టోబర్15(సమయం న్యూస్) :** ఎంతో కాలంగా ఎదురు చూస్తున్నా వనపర్తి జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) అధ్యక్షులు నియామక ప్రక్రియ పార్టీ అధిష్టానం త్వరలో చేపట్టబోతోం ది. అసెంబ్లీ ఎన్నికల తర్వాత జరగాల్సిన ఈ ఎన్నిక ప్రభుత్వ వివిధ కార్యక్రమాలతో బిజీగా ఉండడం చేత కొంతవరకు ఆలస్యం అయ్యింది. ఈ నెల చివరి వరకు పూర్తి చేయాలని పెట్టుకు న్నా అధిష్టానం లక్ష్యము. దీని కోసం పరిశీలకు లను కాంగ్రెస్ పెద్దలు నియమించారు. త్వరలో రానున్న స్థానిక ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ సత్తా చాటాలని ఎంతో ప్రతిష్టాత్మకంగా కొత్త నాయకత్వం అవసరమని భావిస్తోంది.

జిల్లా అధ్యక్షుని రేసులో న్యాయవాది డి. కిరణ్ కుమార్

ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలో వనపర్తి, నాగర్ కర్నూల్, గద్వాల, నారాయణ పేట్. మహబూబ్ నగర్ వంటి జిల్లాల్లో జిల్లా అధ్యక్షు లను నియమించడానికి పార్టీ పరిశీలకులు నేడు రానున్నారు. డిసిసి రేసులో న్యాయవాది కిరణ్ కుమార్ గతంలో నుంచే పదవి ఆశిస్తున్నారు. 10 సం. పార్టీ అధికారంలో లేనప్పటి నుంచి పార్టీ కోసం పని చేస్తూ పార్టీ ఎంత ఇబ్బందుల్లో ఉన్నా పట్టు వీడకుండా పనిచేస్తున్న డి.కిరణ్ కుమార్ పార్టీ విధేయుడిగా, కరుడు గట్టిన కాంగ్రెస్ పార్టీ వాదిగా పనిచేస్తున్నారు. ఏది ఏమైనప్పటికీ న్యా యావాది డి. కిరణ్ కుమార్ కి అవకాశం కల్పిం చాలని సీనియర్ నాయకుల నుంచి బలమైన మాటలు వినిపిస్తున్నాయి. జిల్లా బార్ అసోసి యేషన్ అధ్యక్షునిగా ఎన్నిక కావడం, రాష్ట్ర ప్ర ణాళిక సంఘం ఉపాధ్యక్షులు జిల్లేల చిన్నారెడ్డి శిష్యులు రాజకీయ రంగంలో నూతన బహిర్గత అరంగ్రేటర్ చేస్తున్నారు. వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘా గెలుపు కోసం పని చేసిన వ్యక్తి న్యా యావాది డి.కిరణ్ కుమార్ అని కాంగ్రెస్ పార్టీ నాయకులు అంటున్నారు.

## కోస్గి ఎస్సై బాలరాజు ను మర్యాద పూర్వకంగా కలిసిన తెలంగాణ స్టేట్ మైనారిటీ హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు అబ్దుల్ వహాబ్



**కోస్గి మున్సిపాలిటీ (మం)అక్టోబర్,15(సమయం న్యూస్) :** నారాయణపేట జిల్లా కొడంగల్ నియోజకవర్గం కోస్గి మండలంలో తెలంగాణ స్టేట్ మైనారిటీ హక్కుల పోరాట సమితి నూతనంగా ఏర్పడ్డ కార్యవర్గం కోస్గి ఎస్సై బాలరాజు ను (టీ ఎస్ ఎం హెచ్ పి ఎస్) మైనారిటీ హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు అబ్దుల్ వహాబ్ మర్యాద పూర్వకంగా కలువడం జరిగింది. ఈ కార్యక్రమంలో కోస్గి మండల ఇంచార్జ్ మొహమ్మద్ సిరాజుద్దీన్, మండల అధ్యక్షులు యాసిన్ బిన్ సులేమాన్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్, కోస్గి పట్టణ అధ్యక్షులు అహ్మద్, ముజీబురహమాన్, కార్యవర్గ సభ్యులు అబ్దుల్ మతీన్ పాల్గొన్నారు.

# ఆరు గ్యారంటీల బాకీ కార్డులను పంపిణీ చేసిన బిఆర్ఎస్ నాయకులు

- పెబ్బేరు మున్సిపల్ పరిధిలోని 3 వ వార్డ్ బీసీ కాలనీలో కాంగ్రెస్ పార్టీ ఎన్నికలలో ఇచ్చిన



**వనపర్తి జిల్లా అక్టోబర్ 15 (సమయం) :** పెబ్బేరు బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు దిలీప్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో బిఆర్ఎస్ నాయకులు మాజీ ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ ఎన్నికలలో ఇచ్చిన ఆరు గ్యారంటీల హామీలను ప్రజలకు గుర్తు బాకీ కార్డులనుపంపిణీ చేసారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ మహిళలకు మహాలక్ష్మి పథకం ద్వారా 5500,వృద్ధులకు వికలాంగులకు ఫించన్ల ద్వారా 44000,రైతులకు రైతు భరోసా ద్వారా 76000,నిరుద్యోగులకు 2లక్షల,ఉద్యోగాలు,విద్యార్థులకు విద్యా భరోసా,విద్యార్థినులకు స్కూటీలు,కళ్యాణ లక్ష్మీ ద్వారా తులం బంగారం,రైతు కూలీలకు, ఉపాధి కూలీలకు రైతు భరోసా వంటివి బకాయి పడ్డారని ప్రజలు ఈ బాకీ కార్డు చూయించి కాంగ్రెస్ పార్టీ నాయకులను నిలదీయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ మేకల కర్రే స్వామి కౌన్సిలర్స్ పార్వతి చిన్న ఎల్లారెడ్డి గోపి బాబు మాజీ మార్కెట్ వైస్ చైర్మన్ పున్నా విశ్వరూపం శేఖర్ గౌడ్, శంకర్ నాయుడు శివశంకర్ గౌడ్ సాయి రెడ్డి ఎద్దుల సాయినాథ్ వేణు సహదేవుడు సంబు రాము సంతోష్ వేణు రాజు వీరభోజచారి బసవరాజు గౌడ్, గోవర్ధన్ రెడ్డి వెంకటేష్, శేఖర్ ఆచారి జ్యోతి భారతి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలల్లో ఏఐ విద్య ఎంఈవో రామ్ రెడ్డి



**కొడంగల్ మండలం అక్టోబర్,15(సమయం న్యూస్) :** ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాల్లో ఏఐ ఆధారిత విద్యా బోధన ప్రవేశపెట్టే ప్రక్రియలో భాగంగా హెచ్ ఎం, మ్యాథ్స్, ఫీజికల్ సైన్స్ ఉపాధ్యాయులకు 3 రోజుల పాటు శిక్షణ ఇచ్చినట్లు ఎంఈవో రామ్ రెడ్డి తెలిపారు. వికారాబాద్ జిల్లా లోని కొడంగల్, దౌలతాబాద్, దుద్యాల్,బొంరస్ పేట మండలాలకు సంబంధించిన ఉపాధ్యాయులకు కొడంగల్ బాలికల ఉన్నత పాఠశాలలో నిర్వహించిన శిక్షణ ముగిసిందని ఆయన తెలిపారు.

# వ్యాయామ ఉపాధ్యాయులకు ట్రాక్‌సూట్ల పంపిణీ

- ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి



**పటాన్ చెరు, అక్టోబర్ 15(సమయం న్యూస్) :** సంగారెడ్డి జిల్లా పటాన్ చెరు పట్టణంలోని మైత్రి మైదానం వేదికగా ప్రారంభం కానున్న స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ (ఎస్‌జిఎఫ్) రాష్ట్రస్థాయి వాలీబాల్, కబడ్డీ పోటీలను పురస్కరించుకొని, వ్యాయామ ఉపాధ్యాయులకు బుధవారం సాయంత్రం ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి సొంత నిధులతో కొనుగోలు చేసిన ట్రాక్‌సూట్లను ఉపాధ్యాయులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ, రాష్ట్రంలోని 33 జిల్లాల నుండి క్రీడాకారులు ఈ పోటీల్లో పాల్గొనబోతున్నారని తెలిపారు. పటాన్ చెరులో తొలిసారిగా ఇంత పెద్ద స్థాయిలో రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలు జరగడం గర్వకారణమన్నారు. క్రీడలు విద్యార్థుల్లో క్రమశిక్షణ, ఆరోగ్యం, జట్టు భావన పెంచుతాయని ఎమ్మెల్యే అన్నారు. స్థానిక అధికారులకు, నిర్వాహకులకు సమన్వయంతో పోటీలను విజయవంతం చేయాలని సూచించారు.

## కరీంనగర్ కలెక్టర్ పమేలా సత్పతి స్వయంగా ఆలపించిన "ఓ చిన్ని పిచ్చుక.. చిన్నారి పిచ్చుక" వీడియో పాట ఆవిష్కరణ




**కరీంనగర్ అక్టోబర్15( సమయం న్యూస్).:** అంతర్జాతీయ బాలికల దినోత్సవం పురస్కరించుకొని మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహించిన కార్యక్రమంలో కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి స్వయంగా ఆలపించిన "ఓ చిన్ని పిచ్చుక.. చిన్నారి పిచ్చుక" పాట వీడియో పాటను ఆవిష్కరించారు. హిందీలో స్వానంద్ కిర్కిరే అనే రచయిత రాసి పాడిన ఈ పాటను రచయిత, తెలుగు ఉపాధ్యాయులు నంది శ్రీనివాస్ తెలుగులోకి అనువదించగా కలెక్టర్ పాడారు. ఆవిష్కరణ కార్యక్రమంలో సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే పాల్గొన్నారు.

# శేరిలింగంపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే ఎవరు.?

- ప్రజల దృష్టిలో తలెత్తిన ప్రశ్న....!
- ఈయన ప్రజల మనిషేనా...
- సంవత్సరాలు గడుస్తున్నా డబుల్ బెడ్ రూముల పత్తా తెలుపని ఎమ్మెల్యే..
- ఆయన పేదలకు చేసిందేమిటి.. ఒరిగింది ఎక్కడ...?



**శేరిలింగంపల్లి అక్టోబర్ 15 సమయం న్యూస్ :** అర్హులైన లబ్ధిదారులు నిరుపేద ప్రజలు కాంగ్రెస్ పార్టీ నిర్వహించిన ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా దరఖాస్తులు చేసుకున్న వాటికి పరిశీలన జరిగింది. ఇల్లు లేని నిరుపేదలకు కొల్లూరు. తెల్లాపూర్. గుల్మోహర్ పార్క్ గుల్మోహర్ పార్క్. అమీన్పూర్ పరిసర ప్రాంతాలలో ఇండ్ల నిర్మాణం పూర్తయిన వాటిలో అర్హులైన లబ్ధిదారులకు దరఖాస్తు చేసుకున్న వారికి పంపిణీ చేయాల్సింది పోయి నేటి వరకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వకపోవడంలో చోద్యం చూపిస్తున్నాడని ఆరోపణలు వినిపిస్తున్నాయి. కేవలం కొల్లూరు. గుల్మోహర్ పార్కులో కేవలం పదిమందికి ఇండ్లు మాత్రం మంజూరు చేశారు. మిగతా దరఖాస్తు పెట్టుకున్నావా వారికి నేటి వరకు పంపిణీ చేయలేకపోవడంతో విస్మయం వ్యక్తం చేస్తున్నారు. ప్రతిపక్ష పార్టీలు కూడా ఎమ్మెల్యేను ఎందుకు నిలదీయడం లేదని ప్రశ్నలు తలెత్తుతున్నాయి. బీజేపీ పార్టీ మాత్రం నేటి వరకు ప్రజల ఇండ్ల సమస్యలపై స్పందించిన పాపన పోలేదన్న ఆరాపణలు సర్వత్రా వినిపిస్తున్నాయి, ఈ ప్రభుత్వాలు ఎవరికోసం ఎవరిని ఎందుకు గెలిపించాలని ప్రశ్నలు తలెత్తుతున్నాయి, ఇలాంటి సందర్భాలలో ఎవరు బొజ్జలు వాళ్లే నింపుకుంటున్నారు తప్ప ప్రజల సమస్యల గురించి మాట్లాడడం లేదన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. నియోజకవర్గ ఎమ్మెల్యే గాంధీ నేటి వరకు ప్రజా సమస్యల గురించి పట్టించుకున్న దాఖలాలే కనిపించడం లేదు. ఆయనకు సంబంధించిన వారికి అక్కడ డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇచ్చినట్లు పబ్లిక్ టాక్. ఏదైనా సమస్యలు ఉంటే ఎమ్మెల్యేను అడిగితే విరుచుకుపడ్డట్టు మాట్లాడతారని



ప్రజలు ముక్కు మీద వేలేసుకుంటున్నారు. అనేక సమస్యలతో శేర్లింగంపల్లి నియోజకవర్గం ప్రజలు తల్లాడేల్లుతుంటే చూసి చూడనట్లు వివరించి తప్పించుకోవడం సమంజసం కాదని ప్రజలు వ్యాఖ్యానిస్తున్నారు, ఎకరాల భూములు దోపిడీకి గురి చేస్తే ప్రజలు అడుగుతున్నారా...? అడిగే సమయం ఆసన్నమైందని లేని పక్షంలో ఆయన కొనుగోలు చేసిన భూమిలోనే ప్రజాపాలనలో దరఖాస్తులు చేసుకున్న అర్హులైన నిరుపేదలు గుడిసెలు వేసుకొని జీవనం గడపక తప్పని రోజులు ఆసన్నమయ్యాయని ప్రజలు స్పష్టంగా చెబుతున్నారు. ఇంతకు మించిన పని ఏమీ లేదని అందకపోతే అంతే లేకపోతే ఎమ్మెల్యే పని ఎంత అన్నట్లుగా స్పష్టంగా జరుగుతోందని నియోజకవర్గ ప్రజలు వాపోతున్నారు. నియోజకవర్గానికి రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కోట్లాది రూపాయలు మంజూరు చేస్తా ఉంటే వాటిని స్వాహా చేసి పేదలకు ఇండ్లు ఇవ్వడానికి ఎందుకు ముందుకు రావడం లేదని ప్రజలు వాపోతున్నారు. నిరుపేదల ఉపాధి కోసం అరికెపూడి గాంధీ నేటి వరకు ప్రభుత్వం మంజూరు చేసే ఎస్సీ బీసీ ఎస్టీ పథకాలను మంజూరు చేయించలేదని ఆరోపణలు వస్తున్న నాకెందుకులే అన్న చందంగా వ్యవహరిస్తున్నాడని ఆరోపణలు వస్తున్నాయి

# భట్టు రాజులకు డబుల్ బెడ్ రూములు ఇవ్వడంలో ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి ఎందుకు.?

## అర్హులైన బట్టు రాజులకు తక్షణమే ప్రభుత్వం స్పందించాలి...

## డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వాలి.

**శేరిలింగంపల్లి అక్టోబర్ 15 సమయం న్యూస్ ప్రతినిధి.**

రంగారెడ్డి జిల్లా పరిధిలోని పలు నియోజకవర్గాల బట్టు రాజులు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లకు నోచుకోలేకపోయారని ఆందోళన చెందుతున్నారు. ఎంతోమంది బట్టు రాజులు అద్దె ఇల్లు సంవత్సరాలపాటు జీవనం గడుపుతున్న దరఖాస్తు పెట్టుకున్న వారికి ఎందుకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వకపోవడంలో ఆంతర్యమేమిటో రాష్ట్ర ముఖ్యమంత్రి తెలపాలని రంగారెడ్డి జిల్లా బట్టు రాజు సం



ఘం ప్రధాన కార్యదర్శి కోలాహలం భక్తరాజు డిమాండ్ చేశారు. ఇంత జరుగుతున్నా స్థానిక ఎమ్మెల్యేలు ఓట్లు వేయించుకుంటున్నారు రాజ్యాలు ఏలుతున్నారు. పంది కొక్కుల కడుపు కింద తవ్వుకుంటున్నారు. ఒక్కొక్క ఎమ్మెల్యే కార్పొరేటర్ కోట్లకు పడగలెత్తి ఈడీలకు దొరు కుతున్న విషయం తెలియదా...? అనే ప్రశ్నలు తలెత్తాయి. పలు నియోజకవర్గాల ఎమ్మెల్యేలు స్పందించి బట్టు రాజు లకు అన్ని రంగాలలో చేయుట కల్పించి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కేటాయించాలని లేసి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కేటాయించాలని లే నీ పక్షంలో తెలంగాణ రాష్ట్ర బట్రాజుల సంఘం అసెంబ్లీనీ ముట్టడి చేస్తామని వారు హెచ్చరించారు. బట్టు రాజులు పోరాడేది పదవుల కోసం కాదని పోరాడేది గూడు కల్పించకపోవడం కోసమే నని భావిస్తున్నారు. ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాన్ని నిధులు బట్రాజు బిసి డి గ్రూపులో ఉన్నందుకు ఏ గ్రూపులో చేర్చి కిరాణా షాపులు. చిన్న పరిశ్రమలు. గ్రామీణ ప్రాంతాలలో సర్పంచ్. క్లాత్ మర్చెంట్లు. జిరాక్స్ సెంటర్లు. ప్రభుత్వ ఇతర పథకాలు వంటింట్లో కుందేలు లాగా మహిళలు ఉండకూడదాని వెనుకబడిన కులాల భట్టు రాజులకు అక్షరమే మంజూరు చేసి ఆదుకోవాలని డిమాండ్ చేస్తున్నారు

## ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్,జిల్లా పరిషత్ ఉన్నత పాటశాలలను ఆకస్మికంగా తనిఖీ

**జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో**



**మహబూబాబాద్, అక్టోబర్.15( సమయం న్యూస్) :** బుధవారం గూడూరు మండలం ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్,ఈదులపూసపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాటశాలను స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలలోని వంట గది, డైనింగ్ హాల్, స్టాక్ రూమ్ లను పరిశీలించారు. స్టాక్ రిజిస్టర్ తనిఖీ చేసి అధికారులకు పలు సూచనలు చేశారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని, పాఠశాల పరిసరాలు ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచాలని అధికారులను ఆదేశించారు. పాఠశాలలోని పలు అంశాలను స్వయంగా పరిశీలించారు. పాఠశాలలో విద్యార్థులతో పాట్యంశాలను చదివించారు. ల్యాబ్, తరగతులను సందర్శించి, పదవ తరగతి విద్యార్థులకు పాఠాలు బోధించి, పాఠ్యాంశాలపై ప్రశ్నలు అడిగి, వారి విషయావగహన పరీక్షించారు. ఉపాధ్యాయులు షెడ్యూల్ ప్రకారం సిలబస్ పూర్తి చేసి విద్యార్థులకు ప్రతి సబ్జెక్ట్ లలో వారి నైపుణ్యాన్ని తెలుసుకోవాలన్నారు. ఎప్పటికప్పుడు విద్యార్థుల సందేహాలను నివృత్తి చేయాలన్నారు. పరీక్షలకు ఇప్పటి నుంచే స్పష్టమైన ప్రణాళికతో చదివి విజయం సాధించాలని ఆకాంక్షించారు. విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థాయికి చేరుకోవాలని సూచించారు. ఈ పర్యటనలో ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్ ప్రిన్సిపల్ రమేష్, పాటశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు, సంబంధిత సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాలలో బిఎస్ఎన్ఎల్ నెట్వర్క్ తో ప్రజలకు మరింత చేరువుగా సమాచారం

**కలెక్టర్ జితేష్ వి పాటిల్**



**భద్రాద్రి కొత్తగూడెం అక్టోబర్15( సమయం న్యూస్).:** విద్యార్థులకు ప్రజలకు అటు గ్రామస్తులకు మరింత సమాచారం క్షణాలు తెలుసుకోవాలంటే ప్రతి గ్రామంలో బిఎస్ఎన్ఎల్ నెట్వర్కు అందుబాటులోకి తీసుకురావాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ సూచించారు. బుధవారం కలెక్టరేట్లో ఇండియన్ టెలికం సర్వీస్ డిప్యూటీ డైరెక్టర్ జనరల్ డి భాస్కర రావు బృందం కలెక్టర్ జితేష్ వి పాటిల్ ను మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ బిఎస్ఎన్ఎల్ నెట్వర్కు మరింతగా గ్రామాల్లోకి వెళ్లే విధంగా కృషి చేయాలని తెలియజేశారు. మండలానికి పంచాయతీని పైలెట్ ప్రాజెక్టుగా ఎన్నుకొని నెట్వర్క్ ను మరింతగా ప్రజల్లోకి వెళ్లే విధంగా కృషి చేసి ప్రజలకు ప్రభుత్వ పథకాలను మరింత చేరువయ్యే విధంగా కృషి చేయాలన్నారు. ప్రధానంగా యువత ప్రభుత్వ ప్రైవేటు ఉద్యోగాల కోసం ఎక్కడికో వెళ్ళకుండా చేతిలో మొబైల్ ఫోన్ నెట్వర్క్ ఉంటే దేశంలో జరిగే ప్రతి విషయాన్ని కరెంట్ అఫైర్స్ ను తెలుసుకునే అవకాశం ఉంటుందని తద్వారా యువతకు ఉద్యోగ అవకాశాలు లభిస్తాయన్నారు. పంచాయితీలలో బిఎస్ఎన్ఎల్ నెట్వర్క్ ను అందజేసి ప్రతి గ్రామంలో ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి వెళ్లే విధంగా తగు ఏర్పాటు చేయాలన్నారు. తొలుత కలెక్టర్ జితేష్ వి పాటిల్ ను శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఐటిఎస్ డైరెక్టర్ ఎం అరవింద్, ఐ టి ఎస్ అసిస్టెంట్ డైరెక్టర్ జి గణేష్ కుమార్, ఏటీఎం జి సుభాష్, ఎస్ డి ఈ సక్రు, ఎంఆర్డివి శివరాంజి పాల్గొన్నారు.

సమయం



# ఆఫ్ఘన్ చేతిలో బంగ్లా చిత్తు



ఆఫ్ఘనిస్తాన్ క్రికెట్ జట్టు బంగ్లాదేశ్‌పై జరిగిన 3 వన్డేల సిరీస్‌లో సంచలన ప్రదర్శన చేసింది. అబుదాబిలో అక్టోబర్ 14న జరిగిన చివరి మ్యాచ్‌లో భారీ తేడాతో గెలిచి, సిరీస్‌ను 3-0తో క్లీన్ స్వీప్ చేసింది. ఇది ఆఫ్ఘనిస్తాన్‌కు వరుసగా 5వ వన్డే సిరీస్ విజయం కావడం విశేషం. చివరి వన్డే మ్యాచ్‌లో బంగ్లాదేశ్ ఏకంగా 200 పరుగుల తేడాతో ఓటమి పాలైంది. అబుదాబిలో ఈ రికార్డు తేడాతో ఓడిపోవడం బంగ్లాదేశ్‌కు ఇదే మొదటిసారి. ఆఫ్ఘనిస్తాన్‌కు వరుసగా ఐదో వన్డే సిరీస్ విజయాన్ని అందించడంలో ఇబ్రహీం జద్రాన్ కీలక పాత్ర పోషించాడు. ఈ మూడు మ్యాచ్‌ల సిరీస్‌లో జద్రాన్ మొత్తం 213 పరుగులు సాధించాడు. ఈ పరుగులు 71 సగటుతో 14 ఫోర్లు, 3 సిక్సుల సహాయంతో చేశాడు. అయితే, ఈ సిరీస్‌లో జద్రాన్ రెండుసార్లు సెంచరీని కేవలం 5 పరుగుల తేడాతో కోల్పోయాడు. సిరీస్‌లో రెండో, మూడో వన్డేల్లో అతడు 95 పరుగుల ఇన్నింగ్స్ ఆడటం విశేషం. చివరి వన్డేలో, ఇబ్రహీం జద్రాన్ (95 పరుగులు), మహ్మద్ నబీ (62 పరుగులు) అద్భుతంగా ఆడటంతో ఆఫ్ఘనిస్తాన్ జట్టు నిర్ణీత 50 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 293 పరుగులు చేసింది. 294 పరుగుల భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన బంగ్లాదేశ్ బ్యాట్స్‌మెన్‌లకు ఆఫ్ఘనిస్తాన్ బౌలర్లు చుక్కలు చూపించారు. ఈ మ్యాచ్‌లో బంగ్లాదేశ్ జట్టు కేవలం 27.1 ఓవర్లలో 93 పరుగులకే ఆలౌట్ అయింది. ఫలితంగా ఆఫ్ఘనిస్తాన్ 200 పరుగుల భారీ తేడాతో మ్యాచ్‌ను గెలిచి, సిరీస్‌ను క్లీన్ స్వీప్ చేసింది. బంగ్లాదేశ్ పతనాన్ని శాసించిన బౌలర్‌లలో ప్రధానంగా బిలాల్ షామీ ముందున్నాడు. బిలాల్ షామీ 7.1 ఓవర్లలో కేవలం 33 పరుగులు మాత్రమే ఇచ్చి ఏకంగా 5 వికెట్లు పడగొట్టాడు. బంగ్లాదేశ్‌పై వన్డేల్లో 5 వికెట్లు తీసిన మూడో ఆఫ్ఘనిస్తాన్ బౌలర్‌గా అతడు నిలిచాడు. అతడితో పాటు, స్టార్ స్పిన్నర్ రషీద్ ఖాన్ కూడా 6 ఓవర్లలో 12 పరుగులు మాత్రమే ఇచ్చి 3 వికెట్లు తీసి బంగ్లాదేశ్ పతనాన్ని వేగవంతం చేశాడు. ఆఫ్ఘన్ బౌలర్ల ధాటికి బంగ్లాదేశ్ బ్యాట్స్‌మెన్‌లలో ఒకే ఒక్క ఆటగాడు మాత్రమే 10 పరుగులు దాటగలిగాడు. ఓపెనర్ సైఫ్ హసన్ ఒక్కడే అత్యధికంగా 43 పరుగులు చేశాడు. మిగిలిన 10 మంది బ్యాట్స్‌మెన్‌లు కనీసం డబుల్ డిజిట్ కూడా చేరుకోలేకపోయారు. రన్స్ తేడాతో ఆఫ్ఘనిస్తాన్ సాధించిన రెండో అతిపెద్ద వన్డే విజయం ఇదే. గతంలో 2024 డిసెంబర్‌లో జింబాబ్వేపై 234 పరుగుల తేడాతో గెలిచింది. ఈ విజయంతో ఆఫ్ఘనిస్తాన్ వరుసగా 5వ వన్డే సిరీస్‌ను గెలుచుకుంది. ఈ ఐదు సిరీస్‌లలో బంగ్లాదేశ్‌పై గెలిచిన సిరీస్‌లు రెండు ఉన్నాయి. మిగిలిన సిరీస్‌లు ఐర్లాండ్, సౌతాఫ్రికా, జింబాబ్వేపై సాధించింది.

# టీమ్ ఇండియాకు కలిసొస్తుందా?



మహిళల ప్రపంచకప్ 2025లో శ్రీలంక- న్యూజిలాండ్ మధ్య మంగళవారం జరిగాల్సిన మ్యాచ్ వర్షం కారణంగా రద్దైంది. శ్రీలంక ఇన్నింగ్స్ ముగిసిన వెంటనే వర్షం కురవడంతో న్యూజిలాండ్ బ్యాటింగ్ చేయలేకపోయింది. దీంతో మ్యాచ్?ను రద్దు చేస్తున్నట్లు అంపైర్లు ప్రకటన చేశారు. ఇక ఇరు జట్లు తలా ఒక పాయింట్‌తో సరిపెట్టుకోవాల్సి వచ్చింది. తొలుత బ్యాటింగ్ చేసిన శ్రీలంక జట్టు 6 వికెట్ల నష్టానికి 258 పరుగుల గౌరవప్రదమైన స్కోర్ సాధించింది. అయితే లంక ఇన్నింగ్స్ అనంతరం న్యూజిలాండ్ ఛేజింగ్ ప్రారంభించేలోపే స్టేడియంలో మళ్లీ వర్షం కురవడంతో మ్యాచ్?కు తీవ్ర అంతరాయం ఏర్పడింది. దీంతో మ్యాచ్ క్యాన్సిల్ అయ్యింది. ఇక ఈ మ్యాచ్ రద్దవడంతో శ్రీలంక 2 పాయింట్లతో పట్టికలో ఏడో స్థానంలో ఉంది. ఇప్పటిదాకా శ్రీలంక గెలుపు నమోదు చేయలేదు. నాలుగు మ్యాచ్‌ల్లో రెండు ఓడగా, ఇంకా రెండు మ్యాచ్?లు రద్దు అయ్యాయి. మరోవైపు న్యూజిలాండ్ 3 పాయింట్లతో ఐదో స్థానంలో కొనసాగుతోంది. అయితే ఈ మ్యాచ్ రద్దు అవ్వడం ఈ రెండు జట్లకు భారీ దెబ్బకొట్టినట్లైంది. అయితే టోర్నీలో ప్రస్తుతం భారత్- కివీస్? మధ్య సెమీస్ రేసు రసవత్తరంగా ఉంది. తాజాగా మ్యాచ్ క్యాన్సిల్ అవ్వడంతో శ్రీలంకకు సెమీఫైనల్ అవకాశాలు కష్టమయ్యాయి. మరోవైపు కివీస్? కూడా సెమీస్ ఛాన్స్?లు సంక్లిష్టం చేసుకుంది. ఇది భారత్?కు ఒక రకంగా మంచి అవకాశం. టీమ్ఇండియా తమ తదుపరి మ్యాచ్?ల్లో అన్నింట్లో నెగ్గితే 10 పాయింట్లు వస్తాయి. ఒకవేళ కివీస్ ఇకపై ఆడే 3 మ్యాచ్?ల్లో విజయం సాధిస్తే 9 పాయింట్లే అవుతాయి. ఇక్కడ మరో ఇంట్రెస్టింగ్ ఏటంటే? భారత్- కివీస్ మధ్య కూడా ఒక మ్యాచ్ ఉంది. ఈ మ్యాచ్?లో నెగ్గిన వాళ్లకు సెమీ ఫైనల్?కు చేరుకునే అవకాశాలు పుష్కలంగా ఉంటాయి. ఈ మ్యాచ్‌లో శ్రీలంక బ్యాటింగ్ ఎంచుకొని నిలక్షి డి సిల్వా (55 పరుగులు నాటౌట్, 28 బంతుల్లో) మెరుపులు మెరిపించింది. కేవలం 26 బంతుల్లోనే 50 పరుగులు మార్క్ అందుకుంది. ఈ క్రమంలో వరల్డ్?కప్ టోర్నమెంట్‌లో వేగవంతమైన అర్ధశతకం సాధించింది. ఇందులో 7 ఫోర్లు, ఒక సిక్స్ ఉన్నాయి. కెప్టెన్ చమరి అటపట్టు (53 పరుగులు) అర్ధశతకం సాధించింది. దీంతో 6 వికెట్లకు లంక 258 పరుగులు చేసింది.

కెప్టెన్ అటపట్టు, యువ బ్యాటర్ విశ్మీ గుణరత్నె (42)తో కలిసి 101 పరుగుల భాగస్వామ్యం నిర్మించింది. హసిని పెరెరా కూడా 44 పరుగులతో జట్టుకు మద్దతు ఇచ్చింది. ఇన్నింగ్స్ ఆరంభంలోనే అటాపట్టు అద్భుతమైన కవర్ డ్రైవ్‌తో ప్రారంభించి తన ధోరణి స్పష్టంచేసింది. తొలి విజయానికై ఎదురుచూస్తున్న శ్రీలంక టాప్‌ఆర్డర్‌లో వ్యూహాత్మక మార్పు చేసింది. 20 ఏళ్ల గుణరత్నెను కెప్టెన్‌తో కలిసి ఓపెనింగ్‌కు పంపింది, ఆ నిర్ణయం విజయవంతమైంది.

## విరాట్ స్టైల్‌కు అభిమానులు ఫిదా



భారత్ వర్సెస్ ఆస్ట్రేలియా వన్డే సిరీస్ ప్రారంభానికి వారం రోజుల కంటే తక్కువ సమయం ఉంది. అంతకుముందు, విరాట్ కోహ్లీ భారతదేశానికి తిరిగి వచ్చాడు, ఇక్కడి నుంచి అతను ఇతర భారత ఆటగాళ్లతో కలిసి ఆస్ట్రేలియాకు వెళ్తాడు. కింగ్ కోహ్లీని మంగళవారం నాడు న్యూఢిల్లీ విమానాశ్రయంలో చూశారు, అక్కడ అతనిని ఘనంగా స్వాగతించారు. విమానాశ్రయంలో విరాట్ నల్లటి చొక్కా, తెలుపు ప్యాంటులో కనిపించాడు, అతని ఈ లుక్ ఫోటో బాగా వైరల్ అవుతోంది. విరాట్ కోహ్లీ న్యూఢిల్లీ విమానాశ్రయంలో కనిపించగానే అభిమానులు ఎగబడ్డారు. అందుకే అతని నల్ల చొక్కా, తెలుపు ప్యాంటు ఫోటోను ఫ్యాన్స్ షేర్ చేస్తున్నారు. IPL 2025 ముగిసిన తర్వాత విరాట్ కోహ్లీ తన పిల్లలు, భార్యతో కలిసి లండన్ వెళ్లారు. ఇప్పుడు ఆస్ట్రేలియా టూర్‌కు వెళ్లేందుకు టీంతో కలిసేందుకు లండన్ నుంచి వచ్చారు. అతను గత సంవత్సరం T20 ఫార్మాట్ నుంచి,టెస్ట్ క్రికెట్ నుంచి రిటైర్మెంట్ తీసుకున్నాడు. నివేదిక ప్రకారం, భారత జట్టు 2 వేర్వేరు ఫార్మాట్‌లలో ఆస్ట్రేలియాకు బయలుదేరుతుంది. కొంతమంది ఆటగాళ్ళు ఉదయం, మిగిలిన ఆటగాళ్ళు సాయంత్రం టిక్కెట్లు దొరికాయి. వారు వేర్వేరు టైంలలో ఆస్ట్రేలియా విమానాన్ని పట్టుకుంటారని చెప్పారు. టీమ్ ఇండియా ఇక్కడి నుంచి నేరుగా పెర్త్ వెళ్తుంది, అక్కడ అక్టోబర్ 19న భారత్ వర్సెస్ ఆస్ట్రేలియా మొదటి వన్డే మ్యాచ్ జరగనుంది. రిటైర్మెంట్ ఊహాగానాల మధ్య, విరాట్ ఛాంపియన్స్ ట్రోఫీ 2025 తర్వాత మొదటిసారిగా వన్డే మ్యాచ్ ఆడుతున్నాడు. కొద్ది రోజుల క్రితం చీఫ్ సెలెక్టర్ అజిత్ అగార్కర్ ఆస్ట్రేలియా పర్యటన కోసం భారత జట్టును ప్రకటించినప్పుడు, రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ వన్డే ప్రపంచ కప్ 2027లో ఆడటంపై ఎటువంటి స్పష్టమైన సమాధానం ఇవ్వలేదు. ఈ వన్డే సిరీస్‌కు శుభ్‌మన్‌గిల్ భారత్‌కు కెప్టెన్‌గా వ్యవహరిస్తున్నారు. చాలా కాలం తర్వాత రోహిత్ శర్మ ఈ వన్డే సిరీస్‌లో బ్యాట్స్‌మెన్‌గా కనిపిస్తాడు. గిల్ వన్డే జట్టుకు కెప్టెన్‌గా వ్యవహరించడం ఇదే మొదటిసారి. ఇటువంటి పరిస్థితిలో 2027 ప్రపంచ కప్ కోసం విరాట్- రోహిత్ పట్ల చీఫ్ సెలెక్టర్ల వైఖరి ఇద్దరు సీనియర్ ఆటగాళ్ల కెరీర్‌కు మంచి సంకేతం కాదని విశ్లేషకులు అంటున్నారు.

## ఆటగాళ్లు సెలక్టర్లకు అస్సలు భయపడకూడదు

### టీమ్ఇండియా సీనియర్ బ్యాటర్ అజింక్యా రహానే



టీమ్ఇండియా సీనియర్ బ్యాటర్ అజింక్యా రహానే సెలక్షన్ కమిటీలో నియామకాలపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. డొమెస్టిక్ క్రికెట్ సెలక్టర్ల ఎంపికలో పాత పద్ధతులతో కాకుండా, సమూల మార్పులు చేసి కొత్త విధానాలు అనుసరించాల్సి ఉందని అన్నాడు. అలాగే యువ ఆటగాళ్లు సెలక్టర్లకు అస్సలు భయపడకూడదని చెప్పాడు. రీసెంట్?గా తన యూట్యూబ్ ఛానెల్?లో ఛతేశ్వర్ పుజారాతో రహానే చిట్?చాట్ నిర్వహించాడు. ఈ క్రమంలోనే రహానే ఈ వ్యాఖ్యలు చేశాడు. ప్రస్తుతం సెలక్షన్ కమిటీలో పేరు నమోదుకు దరఖాస్తు చేసుకోవాలంటే సదరు వ్యక్తి కనీసం 10 ఫస్ట్ క్లాస్ మ్యాచ్‌లు ఆడిన అనుభవం ఉండి, క్రికెట్ నుంచి రిటైరై ఐదు సంవత్సరాలు దాటాలి. ఇదీ ప్రస్తుత నిబంధన. అలా అయితేనే దరఖాస్తు చేసుకునేందుకు అవకాశం ఉంది. ఈ లెక్కన ఛతెశ్వర్ పుజారా రీసెంట్?గానే అంతర్జాతీయ క్రికెట్?కు గుడ్? బై చెప్పాడు. అతడు సెలక్షన్ కమిటీలో దరఖాస్తూ చేసుకోవాలంటే 2030 దాకా ఆగాల్సిందే! అయితే ఇలా కాకుండా రీసెంట్?గా రిటైరైన క్రికెటర్లే సెలక్షన్ కమిటీలో ఉండాలని అభిప్రాయపడ్డాడు. 'ఆటగాళ్లు సెలక్టర్లకు భయపడకూడదు. నేను ముఖ్యంగా దేశవాళీ క్రికెట్‌లో సెలక్షన్ కమిటీ నియామకం గురించి మాట్లాడాలనుకుంటున్నాను. సెలక్షన్ కమిటీ నియామకంలో మార్పులు జరగాలి. కెరీర్?లో అత్యుత్తమ స్థాయిలో క్రికెట్ ఆడి ఇటీవల రిటైర్ అయినా వాళ్లను సెలక్టర్లుగా నియమించాలి. అంతేకాని ఎప్పుడో 7- 8ఏళ్ల కిందట రిటైర్ అయిన వాళ్లను సెలక్టర్లుగా ఎంపిక చేస్తే ఎలా. అలా ఎంపిక చేయొద్దు. ఎందుకంటే క్రికెట్‌లో ఎప్పటికప్పుడు చాలా మార్పులు వస్తున్నాయి' 'అందుకు అనుగుణంగా సెలక్టర్ల మైండ్ సెట్ మారాల్సిన అవసరం ఉంది. 20- 30ఏళ్ల కిందట క్రికెట్ ఎలా ఆడారు? అన్న విధానాలతో నిర్ణయాలు తీసుకునేవారు వద్దు. టీ20, ఐపీఎల్ వంటి ఫార్మాట్లతో కొత్త తరం ఆడుతున్న మోడ్రన్ స్టైల్? క్రికెట్?ను అర్థం చేసుకోవడం చాలా ముఖ్యం. సెలక్షన్ కమిటీలో దాదాపు అన్ని రాష్ట్రాల వాళ్లు ఉండేలా చూడాలి. అప్పుడే ఆటగాళ్లు స్వేచ్ఛగా, ధైర్యంగా క్రికెట్ ఆడగలరు' అని రహానే అన్నాడు. దీనికి పుజారా కూడా రహానే అభిప్రాయంతో ఏకీభవించాడు.



## గుండెపోటుతో పిచ్‌పై కుప్పకూలిన ఆటగాడు

ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలో విషాదం చోటు చేసుకుంది. క్రికెట్ ఆడుతూ ఓ బౌలర్ పిచ్‌పై కుప్పకూలిపోయి మరణించాడు. ఈ ఘటన మొరాదాబాద్‌లో జరిగిన క్రికెట్ టోర్నమెంట్‌లో జరిగింది. అహ్మర్ ఖాన్ అనే బౌలర్ మ్యాచ్ లాస్ట్ బాల్ వేసి తన జట్టును గెలిపించి గుండెపోటుతో కన్నుమూశాడు. ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలో విషాదం చోటు చేసుకుంది. క్రికెట్ ఆడుతూ ఓ బౌలర్ పిచ్‌పై కుప్పకూలిపోయి మరణించాడు. ఈ ఘటన మొరాదాబాద్‌లో జరిగిన క్రికెట్ టోర్నమెంట్‌లో జరిగింది. అహ్మర్ ఖాన్ అనే బౌలర్ మ్యాచ్ లాస్ట్ బాల్ వేసి తన జట్టును గెలిపించి గుండెపోటుతో కన్నుమూశాడు. బిలారి చక్కెర మిల్లు మైదానంలో యూపీ వెటరన్స్ క్రికెట్ అసోసియేషన్ టోర్నీని నిర్వహించారు. ఈ టోర్నీలో మొరాదాబాద్, సంభాల్ జట్ల మధ్య మ్యాచ్ జరిగింది. మొరాదాబాద్ తరపున అహ్మర్ ఖాన్ ఆడాడు. మొరాదాబాద్ మొదట బ్యాటింగ్ చేసి ఒక లక్ష్యం నిర్ణయించగా.. తర్వాత సంభాల్ జట్టు ఆ లక్ష్యాన్ని ఛేదించడానికి బాటింగ్ చేసింది. చివరి ఓవర్‌లో నాలుగు బంతుల్లో 14 పరుగులు చేస్తే సంభాల్ విజేతగా నిలుస్తుంది. అయితే లాస్ట్ ఓవర్‌ను ఎడమచేతి వాటం పేసర్ అహ్మర్ ఖాన్ వేశాడు. చివరి ఓవర్‌ను అతడు కట్టుదిట్టంగా వేయడంతో 11 పరుగుల తేడాతో మొరాదాబాద్ జట్టు విజేతగా నిలిచింది. ఇక ఈ మ్యాచ్‌లో అహ్మర్ ఖాన్ లాస్ట్ బాల్ వేసిన తరువాత పిచ్‌పై కూర్చుకున్నాడు. అయితే శ్వాస తీసుకోవడానికి తీవ్ర ఇబ్బందులు పడుతూ.. వెంటనే కుప్పకూలాడు. తోటి ప్లేయర్స్, అలాగే గ్రౌండ్‌లో అందుబాటులో ఉన్న వైద్యుడు.. అహ్మర్ ఖాన్‌కి సీపీఆర్ అందించారు. అతడిలో కొంచెం కదలిక రావడంతో.. వెంటనే అంబులెన్స్‌లో దగ్గర్లోని ఆస్పత్రికి తీసుకెళ్లారు. అతడిని పరీక్షించిన డాక్టర్లు.. అప్పటికే గుండెపోటుతో మరణించినట్లు తెలిపారు. దీంతో అప్పటి వరకూ ఎంతో సంతోషంగా ఉన్న ప్లేయర్స్.. ఈ ఘటనతో తీవ్ర విషాదంలో మునిగిపోయారు.

## నా కొడుక్కి కోహ్లీ అంటే పిచ్చి

### బాలీవుడ్ బ్యూటీ కరీనా కపూర్



టీమిండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ అంటే తన కొడుకు తైమూర్‌కు పిచ్చి అని బాలీవుడ్ బ్యూటీ కరీనా కపూర్ తెలిపింది. ఎప్పుడూ కోహ్లీ గురించే అడుగుతాడని, అతని ఫోన్ నంబర్ ఉందా? అని ప్రశ్నిస్తుంటాడని కరీనా కపూర్ చెప్పుకొచ్చింది. సినిమా స్టార్లు, యాక్టింగ్‌పై తైమూర్ ఏ మాత్రం ఆసక్తి చూపడని, కానీ కోహ్లీ, రోహిత్, లియోనల్ మెస్సీల గురించి మాత్రం తరుచూ అడుగుతుంటాడని కరీనా కపూర్ పేర్కొంది. తాజాగా తన ఆడపడుచు (భర్త సైఫ్ అలీ ఖాన్ సోదరి) సోహా అలీ ఖాన్ నిర్వహించిన పాడ్‌కాస్ట్‌కు హాజరైన కరీనా కపూర్.. తైమూర్ గురించి ఆసక్తికర విషయాలు పంచుకుంది. తైమూర్‌కు నటనపై ఏ మాత్రం ఆసక్తి లేదని స్పష్టం చేసింది. యాక్టింగ్ క్లాస్‌లో జాయిన్ అవుతావా? అంటే తైమూర్ నో చెప్పేవాడు. ఒకసారి ప్రయత్నించి చూడంటే.. లేదమ్మా.. నేను యాక్టింగ్‌ను ఆస్వాదించలేనని చెప్పేవాడు. అందుకే మేం కూడా వాడిని బలవంతం చేయడం లేదు. తైమూర్.. ఎప్పుడూ నటులు, సినిమా స్టార్లు, మ్యూజిక్ గురించి ఏమీ అడగలేదు. కానీ ప్రతీసారి విరాట్ కోహ్లీ గురించి అడుగుతూ ఉంటాడు. నేను విరాట్ కోహ్లీకి మెసేజ్ చేయవచ్చా..? అతను రిప్లే ఇస్తాడా? నీ దగ్గర కోహ్లీ నెంబర్ ఉందా? అని ప్రశ్నిస్తుంటాడు. కోహ్లీతో పాటు రోహిత్ శర్మ నీకు ఫ్రెండ్సెనా? వాళ్ల బ్యాట్‌ను నాకు గిఫ్ట్‌గా ఇవ్వమని మెసేజ్ చేస్తావా? లియోనల్ మెస్సీ ఫోన్ నెంబర్ నీ దగ్గర ఉందా? అని అడుగుతుండేవాడు. వాళ్ల నెంబర్లు నా దగ్గర లేవని చెప్పేవాడిని. వానికి సినిమాలు, సినిమా యాక్టర్ల గురించి ఏ మాత్రం తెలియదు. ఎప్పుడూ స్పోర్ట్స్ స్టార్స్ గురించే అడుగుతుంటాడు.' అని కరీనా కపూర్ చెప్పుకొచ్చింది. ఈ కామెంట్స్ నెట్టింట వైరల్ కాగా.. జీన్స్ ఎక్కడి పోతాయని, తాతా మన్సూర్ అలీ ఖాన్ పటౌడీ వారసత్వాన్ని తైమూర్ కొనసాగిస్తాడేమోనని ఫ్యాన్స్ కామెంట్ చేస్తున్నారు. సైఫ్ అలీ ఖాన్ తండ్రి మన్సూర్ అలీ ఖాన్ టీమిండియా మాజీ కెప్టెన్ అన్న సంగతి తెలిసిందే. టైగర్ పటౌడీ అని అతన్ని ముద్దుగా పిలుచుకునేవారు. భారత్ తరఫున 46 టెస్టులు ఆడిన మన్సూర్ అలీ ఖాన్ పటౌడీ 6 సెంచరీలు, 16 హాఫ్ సెంచరీలతో 2793 పరుగులు చేశాడు. ఆయన తర్వాత వారుసులెవ్వరూ క్రికెట్‌ను కెరీర్‌గా ఎంచుకోలేదు. తైమూర్ .. తాతా వారసత్వాన్ని కొనసాగిస్తాడేమో చూడాలి. కరీనా కపూర్‌ను సైఫ్ అలీ ఖాన్ 2012లో రెండో పెళ్లి చేసుకున్న సంగతి తెలిసిందే. వీరికి 2016లో తైమూర్ జన్మించగా.. 2021లో జహంగీర్ పుట్టాడు. సైఫ్ అలీ ఖాన్ మొదటి భార్య అమృత సింగ్‌కు ఇబ్రహీం అలీ ఖాన్, సారా అలీ ఖాన్ ఉన్నారు. ఈ ఇద్దరూ సినిమాలనే కెరీర్‌గా ఎంచుకున్నారు.




# శ్రీకమల్ కొత్త సినిమా కత్తిలాంటి కుర్రాడు

ప్రముఖ దర్శకుడు విజయ్ భాస్కర్ తనయుడు శ్రీకమల్ ప్రస్తుతం తెలుగులో హీరోగా నటిస్తున్నాడు. అతని తొలి చిత్రం 'జిలేబీ' 2023లో విడుదలైంది. విశేషం ఏమంటే... ఈ సినిమాను విజయ్ భాస్కరే డైరెక్ట్ చేశారు. జీవిత, రాజశేఖర్ కుమార్తె శివానీ ఇందులో హీరోయిన్. గుంటూరు రామకృష్ణ, అంజు అస్రాని ఈ సినిమా నిర్మించారు. ఇది మలయాళ చిత్రం 'అది కప్యారే కూటమణి' సినిమాకు రీమేక్. అయితే ఈ సినిమా విడుదల సమయంలో ఇక్కట్లు పడ్డారు నిర్మాతలు. తన కొడుకు నటించిన తొలి చిత్రం విడుదలకు సమస్యలు రావడంతో విజయ్ భాస్కర్ అతనితో రెండో సినిమా చేస్తూ దాన్ని ఆయనే నిర్మించారు. అదే 'ఉషా పరిణయం' . శ్రీకమల్ ఫస్ట్ మూవీ 'జిలేబీ' 2023 ఆగస్ట్ నెలాఖరులో విడుదలైతే, సరిగ్గా యేడాది తర్వాత అదే ఆగస్ట్ నెలలో 'ఉషా పరిణయం' మూవీ రిలీజ్ అయ్యింది. ఈ సినిమా కూడా ఆశించిన స్థాయిలో ఆడలేదు. ఈ మూవీతో తన్వీ ఆకాంక్ష హీరోయిన్ గా పరిచయం అయ్యింది. ఈ సినిమాను తాము క్వాలిటీతో తీసినా... విడుదల సమయంలో అనుకోని సమస్యలు ఎదురయ్యాయని, వేరే సినిమాలతో పోటీ పడటం ఇష్టం లేక తాము తమ చిత్రాన్ని వాయిదా వేసుకుంటే... అదే రోజుకు మరో పది, పన్నెండు సినిమాలు వచ్చేయని దర్శక నిర్మాత విజయ భాస్కర్ తెలిపారు. 'ఉషాపరిణయం' మూవీ గురించి ఇటీవల ఆయన మాట్లాడుతూ, 'మా అబ్బాయి శ్రీకమల్ ను హీరోగా నిలబెట్టాలని, నటుడిగా మంచి గుర్తింపు తెచ్చిపెట్టాలని 'ఉషా పరిణయం' సినిమాను సొంతంగా తీశాం. దాని ద్వారా ఎంత నష్టపోయామనే విషయాన్ని పక్కన పెడితే... మా ప్రధాన లక్ష్యం ఏదైతే ఉందో దానిని ఒక మేరకు నెరవేర్చగలిగాం. ఆ సినిమా శ్రీకమల్ కు నటుడిగా మంచి గుర్తింపు తెచ్చిపెట్టింది. రాబోయే రోజుల్లో నటుడిగా అతను ఏమిటనేది ఎవరైనా బేరీజు వేసుకోవాలంటే ఆ సినిమా చూడొచ్చు. ఆ మేరకు మేం సక్సెస్ అయ్యాం' అని అన్నారు. ఇప్పుడు అదే ఉత్సాహంతో తన కుమారుడు శ్రీకమల్ తోనే 'కత్తిలాంటి కుర్రాడు' అనే సినిమాను తన దర్శకత్వంలోనే తీయబోతున్నట్టు కె. విజయ భాస్కర్ తెలిపారు. ఈ సినిమాకు సంబంధించిన పూర్తి వివరాలను త్వరలోనే వెల్లడిస్తామని చెప్పారు.





# శర్వానంద్‌తో శ్రీను వైట్ల తదుపరి మూవీ

శ్రీను వైట్ల ఒకప్పుడు తెలుగులో క్రేజీయెస్ట్ డైరెక్టర్. యువ కథానాయకులతోనే కాదు స్టార్ హీరోలతోనూ సినిమాలు చేసి తన సత్తాను చాటుకున్నారు. శ్రీను వైట్ల దర్శకత్వం వహించిన కొన్ని సినిమాలు బ్లాక్ బస్టర్ సక్సెస్ ను అందుకున్నాయి. అయితే... 2011లో వచ్చిన 'దూకుడు' తర్వాత మళ్ళీ శ్రీను వైట్ల ఆ స్థాయి విజయాన్ని అందుకోలేకపోయారు. అంతేకాదు... 2018లో వచ్చిన 'అమర్ అక్బర్ ఆంథోని' సినిమా తర్వాత ఆయన ఏకంగా ఐదేళ్ళు దర్శకత్వానికి దూరంగా ఉండాల్సి వచ్చింది. ఇక గత యేడాది 'విశ్వం' సినిమాతో మళ్ళీ లైమ్ లైట్ లోకి వచ్చిన శ్రీను వైట్ల... ఆ తర్వాత ఎట్టకేలకు ఓ ప్రాజెక్ట్ ను సెట్ చేయగలిగాడు. 'ఢీ' సినిమా తర్వాత దానికి సీక్వెల్ గా మంచు విష్ణుతోనే శ్రీను వైట్ల సినిమా చేస్తాడనే ప్రకటన వచ్చింది. కానీ అది పట్టాలెక్కలేదు. ఈ లోగా గోపీచంద్ హీరోగా 'విశ్వం' సినిమాను శ్రీను వైట్ల తెరకెక్కించాడు. ఇది థియేటర్లలో పెద్దంత ఆడకపోయినా... ఓటీటీలో బాగానే వీక్షకులను మెప్పించింది. అప్పటి నుండి మరో సినిమాను సెట్ చేసే పనిలో శ్రీను వైట్ల ఉన్నాడు. ఆ మధ్య నితిన్ హీరోగా శ్రీను వైట్ల ఓ సినిమా చేయ-ంబోతున్నాడనే ప్రచారం జరిగింది. అయితే ఇప్పుడు శర్వానంద్ తో శ్రీను వైట్ల ప్రాజెక్ట్ లాక్ అయ్యిందని తెలుస్తోంది. 'విశ్వం'కు రచన చేసిన నందు ఈ సినిమాకూ వర్క్ చేస్తున్నాడని అంటున్నారు. శ్రీను వైట్ల చెప్పిన కథ నచ్చడంతో శర్వానంద్ ఈ సినిమా చేయడానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చాడట. దాంతో మిగిలిన నటీనటులు, టెక్నీషియన్స్ ను సెట్ చేసే పనిలో శ్రీను వైట్ల ఉన్నాడట. మైత్రీ మూవీ మేకర్స్ సంస్థ అతి త్వరలోనే అధికారిక ప్రకటన చేస్తుందని, వచ్చే యేడాది ప్రారంభంలో ఇది సెట్స్ పైకి వెళుతుందని అంటున్నారు. మరి శర్వా - శ్రీను వైట్ల తొలి కాంబినేషన్ లో రాబోతున్న ఈ సినిమాతో మరోసారి వీరిద్దరూ సక్సెస్ ట్రాక్ ఎక్కుతారేమో చూడాలి.

# తల్లైనా తరగని అందం..

## గ్లామర్ ఫోజులతో కవ్విస్తోన్న హీరోయిన్..

ఒకప్పుడు అందం, అభినయంతో వెండితెరపై మాయ చేసింది ఈ ముద్దుగుమ్మ. తక్కువ సమయంలోనే ఇండస్ట్రీలో తనకంటూ ఓ ఇమేజ్ క్రియేట్ చేసుకుంది. కెరీర్ మంచి పీక్స్ లో ఉండగానే స్నేహితుడిని పెళ్లి చేసుకుని సినిమాలకు దూరమయ్యింది. ఈ బ్యూటీకి పాప, బాబు జన్మించారు. చాలా కాలం తర్వాత గ్లామర్ ఫోజులతో కట్టిపడేస్తుంది. ఈ ముద్దుగుమ్మ ఎవరో గుర్తుపట్టారా.. ? అందం, అభినయంతో కట్టిపడేసింది. ఇప్పటికీ అడియన్స్ హృదయాల్లో చెరగని స్థానం సంపాదించుకుంది. తక్కువ సమయంలోనే తనకంటూ ఓ ఇమేజ్ క్రియేట్ చేసుకున్న ఈ వయ్యారి.. ఇప్పుడు గ్లామర్ ఫోజులతో రచ్చ చేస్తుంది. ఇంతకీ ఆమె ఎవరంటే.. టాలీవుడ్ బాపుబొమ్మ ప్రణీత సుభాష్. తెలుగులో అత్తారింటికి దారేది, రభస, బావ వంటి చిత్రాల్లో నటించింది. పవన్ కళ్యాణ్, ఎన్టీఆర్, దర్శన్, కార్తి వంటి స్టార్ హీరోలతో కలిసి స్క్రీన్ షేర్ చేసుకుంది. అప్పట్లో ఆమెకు మంచి అభిమానులు ఉన్నారు. కెరీర్ మంచి ఫాంలో ఉండగానే పెళ్లి చేసుకుని సినిమాలకు దూరమయ్యింది. ఆమెకు పాప, బాబు ఉన్నారు. పెళ్లి తర్వాత సినిమాలకు దూరంగా ఉన్న ప్రణీత.. సోషల్ మీడియాలో మాత్రం యాక్టివ్ గా ఉంటుంది. నిత్యం ఏదోక పోస్ట్ చేస్తూ నెటిజన్లను ఆకట్టుకుంటుంది ఈ ముద్దుగుమ్మ. తాజాగా ఈ బ్యూటీ షేర్ చేసిన గ్లామరస్ ఫోటోస్ తెగ ఆకట్టుకుంటున్నాయి. చాలా కాలం తర్వాత మోడ్రన్, గ్లామర్ ఫోజులతో కవ్విస్తుంది ఈ వయ్యారి. దీంతో ఈ బ్యూటీ త్వరలోనే సెకండ్ ఇన్నింగ్స్ స్టార్ట్ చేయనుందంటూ కామెంట్స్ చేస్తున్నారు ఫ్యాన్స్. ప్రస్తుతం ప్రణీత సుభాష్ షేర్ చేసిన అందమైన ఫోటోస్ ఆకట్టుకుంటున్నాయి. ఆమె లుక్, స్క్రీన్ ప్రెజన్స్, అందం ప్రేక్షకులను ఫిదా చేశాయి. మరోవైపు తన కూతురు, కొడుకుతో కలిసి ప్రణీత పలు ఫోటోషూట్స్ చేసిన సంగతి తెలిసిందే.





# మహాభారత్ కర్ణుడు పంకజ్ ధీరజ్ మృతి

ప్రముఖ దర్శక, నిర్మాత బి.ఆర్. చోప్రా తెరకెక్కించిన బుల్లితెర ధారావాహిక 'మహాభారత్'లో కర్ణుడి పాత్రను పోషించిన పంకజ్ ధీర్ (68) కాన్సర్ తో బుధవారం కన్నుమూశారు. భారతీయ టెలివిజన్ రంగంలో పంకజ్ ధీర్ కు మంచి గుర్తింపు ఉంది. 'మహాభారత్' సీరియల్ లో కర్ణుడి పాత్రతో ప్రతి ఒక్కరికీ చేరువైన పంకజ్ 'మహా భారత్' తర్వాత 'చంద్రకాంత, ది గ్రేట్ మరాఠా, యుగ్, బధో బాహు'లో నటించారు. అలానే హిందీ చిత్రాలు 'సడక్, సోల్జర్, బాద్ షా' లో యాక్ట్ చేశారు. నటుడిగానే కాకుండా సినిమా రంగంలో ఎంటర్ పెన్యూర్ గానూ తన సత్తా చాటే ప్రయత్నం చేశారు పంకజ్ ధీర్. 2006లో ముంబైలోని జోగేశ్వరి లో తన సోదరుడు సట్లుజ్ ధీర్ తో కలిసి విశగే స్టూడియోజ్ ను ఏర్పాటు చేశారు. అలానే 2010లో మహాభారత్ లోని తన తోటి నటుడు గుఫీ పెయింటర్ తో కలిసి అభినయ్ యాక్టింగ్ అకాడమిని ప్రారంభించారు. పంకజ్ ధీర్ కుమారుడు నికితిన్ ధీర్ కూడా నటుడే కావడం విశేషం. అతను 'చెన్నయ్ ఎక్స్ ప్రెస్, షేర్షా' వంటి చిత్రాలలో నటించాడు. టీవీ నటి క్రతికా సెంగర్ ను వివాహం చేసుకున్నాడు.

# టీవీ షోలో అవికాపై విమర్శలు



### ఇవి వస్తాయని ముందే తెలుసన్న నటి

చిన్నారి పెళ్లికూతురు'గా విశేష గుర్తింపుపొందిన నటి అవికా గోర్ ఇటీవలే తన ప్రియుడు మిళింద్ చద్వానీని పెళ్లాడిన విషయం తెలిసిందే. అయితే, ఆమె ఓ టీవీ రియాలిటీ షోలో పెళ్లి చేసుకోవడంతో పలు విమర్శలు ఎదురయ్యాయి. ఆమె వెడ్డింగ్ లుక్‌పై కూడా నెట్టింట ట్రోల్స్ వచ్చాయి. తాజాగా దీనిపై ఈ జంట ఘాటుగా స్పందించింది. టీవీ కార్యక్రమంలో పెళ్లి చేసుకోవాలనేది తనకు చిన్నప్పటి కోరిక అని అవికా అన్నారు. తన నిర్ణయం సరైనదేనని చెప్పారు. టీవీ కార్యక్రమంలో పెళ్లి చేసుకోవాలనే నిర్ణయాన్ని మిళింద్‌కు తెలిపినప్పుడు తను అంగీకరించాడు. ప్రజలు విమర్శిస్తారని ముందే చెప్పాడు. డబ్బు కోసమే అలా చేస్తున్నామని విమర్శలు వస్తాయని తెలిపాడు. కానీ, నా నిర్ణయంపై మేమిద్దరం సంతోషంగానే ఉన్నాం. మిళింద్ అంగీకరించడమే నాకు ముఖ్యం. ప్రజల గురించి పట్టించుకోను. ఇక నా పెళ్లి తంతు మొత్తం సంప్రదాయంగా జరిగింది. అందుకే కొందరు నా వెడ్డింగ్ లుక్‌పై ట్రోల్స్ చేస్తున్నారు. ఒకవేళ ఈ ట్రోల్స్ నా భర్త లుక్స్‌పై వచ్చిఉంటే నేను బాధపడేదాన్ని.. ఎందుకంటే ఆయన లుక్‌ను నేను డిజైన్ చేశాను. అలా రానందుకు ఆనందంగా ఉందని అవికా అన్నారు. ఇక టీవీ కార్యక్రమంలో పెళ్లి చేసుకోవడంపై వచ్చిన విమర్శలను ఉద్దేశిస్తూ.. అవికా భర్త మిళింద్ మాట్లాడారు. ఈరోజుల్లో కనీసం 50 మంది ఫొటోగ్రాఫర్లు, వీడియో రికార్డు చేసేవారు లేకుండా ఏ పెళ్లి జరగడం లేదన్నారు. అందరి పెళ్లిళ్లలో ఇలాంటివి కామన్ అన్నారు. అవికా మంచి ఉద్దేశంతోనే ఈ నిర్ణయం తీసుకుందని తెలిపారు. ఇక ఓ హిందీ రియాలిటీ షోలో సెప్టెంబర్ 30న వీరి వివాహం జరిగిన విషయం తెలిసిందే.




# శివలో చైను లాగే సీన్ అద్భుతం

కొన్ని సినిమాలు మన మనసుల్లో చెరగని ముద్ర వేస్తాయి. రామ్‌గోపాల్ వర్మ తెరకెక్కించిన చిత్రం 'శివ' అలాంటి సినిమానే అని ప్రముఖ ఫిల్మ్ మేకర్ అశుతోష్ గోవారికర్ అన్నారు. ముఖ్యంగా సినిమా ప్రారంభ సన్నివేశాలు, హీరో నాగార్జున నటన, సైకిల్ చైన్ లాగే సీన్‌లు అద్భుతంగా ఉన్నాయని ప్రశంసించారు. నవంబర్ 14న 'శివ' రీరిలీజ్ కానున్న సందర్భంగా సినిమాపై అశుతోష్ గోవారికర్ తన అభిప్రాయాలను పంచుకున్నారు. ఇందులో నాగార్జున నటన అదుర్స్.




Printed, Published by **Mohammed Murthuza.** Printed at Vivek Art Printers APHP SHOP NO.12, OSMANIA UNVERSITY ROAD,HYDERABAD. PUBLISHED ROOM NO.10, Ground Flour, Budha Bhavan, M.G.Road, Secunderabad -03. Ali Publication, Hyderabad. www.samayam.net Mobile No. **98660 19778, 89789 60131**

16-10-25 Samayam_Layout 1 10/16/2025 4:17 AM Page 13





## రోడ్డు ప్రమాదాల్లో ప్రాణాలను కాపాడటానికి చర్యలు చేపట్టాలి

**జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**

**మెదక్, అక్టోబర్15( సమయం న్యూస్):** బుధవారం కలెక్టరేట్‌లోని మినీ సమావేశ మందిరంలో రోడ్డు భద్రత పై జిల్లా స్థాయి అధికారులతో సమన్వయ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలను తగ్గించడంలో రహదారి భద్రతా చర్యలు కీలకమైనవని అన్నారు. ఈ చర్యలను తీసుకోవడంలో అన్ని శాఖల మధ్య సమన్వయం అవసరమని, ప్రతి శాఖ సమిష్టిగా క్షేత్రస్థాయిలో పరిశీలించాలని సూచించారు. జిల్లాలో ప్రమాదాలు ఎక్కువగా జరిగే ప్రాంతాలను (బ్లాక్ స్పాట్లు) గుర్తించి ప్రమాదాలను నివారించేందుకు సమగ్ర చర్యలు చేపట్టాలన్నారు. నేషనల్ హైవే మీద ఎక్కువగా ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. ప్రమాదాలు జరిగేందుకు అవకాశం ఉన్నచోట్ల ప్రమాద సూచిక బోర్డులను ఏర్పాటు చేయాలన్నారు.మానవ తప్పిదాలు, వాహనాలు, అత్యధిక వేగం వలన రోడ్డు ప్రమాదాలు సంభవిస్తాయన్నారు. రోడ్లపై రుంబుల్ స్ట్రిప్స్, స్టడ్స్, సూచిక బోర్డులు, బ్లింకర్స్ వంటి రహదారి సూచనలు ఏర్పాటు చేయాలని సూచించారు. రహదారి ఇరువైపులా పెద్దగా ఉన్న చెట్లను తొలగించాలన్నారు. పెద్ద చెట్ల వలన లైటింగ్ కనిపించకుండా ఉ ంటుందన్నారు.ప్రమాదాలు జరగకుండా ఉండేందుకు అన్ని శాఖల మధ్య సమన్వయంతో జిల్లాల్లో రోడ్డు ప్రమాదాలు సంభవించకుండ పటిష్టంగా ఏర్పాట్లు చేయాలన్నారు. అధిక వేగం వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయని, వేగ పరిమితిని ఖచ్చితంగా అమలు చేయాలన్నారు. జిల్లా SP శ్రీనివాస్ రావు మాట్లాడుతూ ఎక్కువగా ప్రమాదాలు జరిగే స్పాట్స్‌ని గుర్తించాలన్నారు. రోడ్డులు సరిగా లేని చోట్ల, వెంటనే మరమ్మతులు చేయించాలన్నారు. ఎక్కువగా ప్రమాదాలు జరిగే చోట సూచిక బోర్డులను ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్ సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## జోరందుకున్న మద్యం దరఖాస్తులు.



**నిర్మల్ అక్టోబర్15( సమయం న్యూస్):** నిర్మల్ జిల్లా లోని (47) మద్యం దుకాణాల కు నేడు ఒక్క రోజు సాయంత్రం వరకు (42) దరఖాస్తులు వచ్చాయని శ్రీ అబ్దుల్ రజాక్, జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారీ, నిర్మల్ తెలిపారు. రేపటి నుంచి దరఖాస్తులు మరింత ఎక్కువగా వచ్చే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. గత పాలసీ లో చివరి తేదీ న (701) దరఖాస్తులు వచ్చాయని ఈసారి ఆ సంఖ్య మరింత పెరుగుతుందని అంచనా వేస్తున్నారు. చివరి రోజు వరకు వేచి చూడ కుండా ముందు గానే దరఖాస్తులు దాఖలు చేయాలని విజ్ఞప్తి చేస్తున్నారు. 01.12.2023 నుంచి 30.09.2025 వరకు గెజిట్ సీరియల్ నెంబర్ 1 నుంచి 47 వరకు (22) నెలల కాలం లో ప్రతి మద్యం షాపు ద్వారా జరిగిన క్రయ విక్రయాలు జిల్లా ఎక్సైజ్ కార్యాలయం నోటీస్ బోర్డు లో పెట్టడం జరిగింది. అడిగిన వారికి WhatsApp ద్వారా పూర్తి వివరాలు ఇవ్వాలని అధికారులకు సూచించారు. దరఖాస్తులను జిల్లా కార్యాలయం లో ఉచితంగా ఇస్తామని తెలిపారు. దరఖాస్తులను అక్టోబరు 18 తేదీ సాయంత్రం వరకు స్వీకరిస్తారు. అక్టోబరు 23న మద్యం దుకాణాల దరఖాస్తులను లాటరీ పద్ధతి లో డ్రా ద్వారా జిల్లా కలెక్టరు గారి ఆధ్వర్యంలో ఎంపిక చేస్తారు. ప్రతి దరఖాస్తుకు ఆధార్ కార్డు లేదా పాన్ కార్డు, మరియు మూడు (3) కలర్ పాస్పోర్ట్ సైజ్ ఫోటో లు జత చేయాలి. ప్రతి దరఖాస్తు వెంబడి రూ.3,00,000/- (మూడు లక్షలు) దరఖాస్తు రుసుంగా నాన్ రిఫండబుల్ ఫీ చెల్లించాలి. ఒక వ్యక్తి ఎన్ని దరఖాస్తులైన వేయడాని అవకాశం ఉంటుంది. ఒకరు ఎన్ని మద్యం దుకాణాలకైనా దరఖాస్తులను వేయడానికి అవకాశం కల్పించారు. డిడి లేద చలాన్లను “జిల్లా ప్రొహిబిషన్ మరియు ఏక్సైజ్ అధికారి, నిర్మల్ పేరు మీద (District Prohibition and Excise Officer, Nirmal లేదా Commissioner Prohibition and Excise, Telangana at Hyderabad పేరున తీయాల్సి ఉంటుంది. దరఖాస్తు ఫారాలను జిల్లా ప్రొహిబిషన్ మరియు ఏక్సైజ్- అధికారి నిర్మల్, 2వ అంతస్తు. రూం నెం.13 లోని, %×ఞూజ%, కలెక్టరేట్, నిర్మల్ లొ దాఖలు చేయాలని ఒక ప్రకటన లొ తెలిపారు.

## కపాస్ కిసాన్ మొబైల్ యాప్‌పై రైతులకు అవగాహన కల్పించాలి



**మహబూబ్ నగర్ అక్టోబర్15( సమయం న్యూస్):** పత్తి కొనుగోళ్ల కు సంబంధించి సీసీఐ కొత్తగా తీసుకువచ్చిన కపాస్ కిసాన్ యాప్ గురించి జిల్లా రైతులకు అవగాహన కల్పించాలని కలెక్టర్ విజయేందిర బోయి సూచించారు. వ్యవసాయ మార్కెటింగ్ శాఖ కు సంబంధించి వరి ధాన్యం, పత్తి కొనుగోళ్ల మద్దతు ధరలను తెలిపే గోడ ప్రతులను మంగళ వారం జిల్లా కలెక్టర్ కలెక్టరేట్ లోని తన ఛాంబర్ లో విడుదల చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. పత్తి కొనుగోళ్ల లో కొత్త యాప్ విధానాన్ని అమలు చేయడం ద్వారా మిల్లుల వద్ద పత్తి రైతులు నిరీక్షించే పరిస్థితి ఉండదని తెలిపారు. కపాస్ కిసాన్ యాప్ లో స్లాట్ బుక్ చేసుకున్న రైతులు వారం రోజుల లోపు ఎప్పుడైనా పత్తిని మిల్లులకు తీసుకెళ్ళి విక్రయించుకోవచ్చని ఆమె చెప్పారు. జిల్లాలో ఈ సారి రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా వరి ధాన్యం, పత్తి కొనుగోళ్లు చేపట్టాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్, జిల్లా మార్కెటింగ్ శాఖ అధికారి బాలామణి, సివిల్ సప్లై డీ.ఎం. రవి నాయక్, డి.ఎస్.ఓ గంప శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# అహ్మదాబాద్‌లో కామన్ వెల్త్ క్రీడలు


**డిల్లీ అక్టోబర్15( సమయం న్యూస్):** 2030లో జరిగే కామన్వెల్త్ క్రీడలను అహ్మదాబాద్‌లో నిర్వహించాలనే భారతదేశ బిడ్‌ను కామన్వెల్త్ అసోసియేషన్ ఆమోదించడం పట్ల కేంద్ర హెూం మంత్రి మరియు సహకార మంత్రి శ్రీ అమిత్ షా సంతోషం వ్యక్తం చేశారు భారతదేశాన్ని ప్రపంచ క్రీడా పటంలో ఉంచడానికి ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ జీ చేస్తున్న అవిశ్రాంత ప్రయత్నాలకు ఇది గొప్ప ఆమోదం ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలను పెంచడం మరియు దేశవ్యాప్తంగా క్రీడా ప్రతిభను పెంచడం ద్వారా ప్రధాన మంత్రి మోదీ జీ భారతదేశాన్ని ఒక క్రీడా గమ్యస్థానంగా మార్చారు. పోస్ట్ చేసిన తేదీ: 15 అక్టోబర్ 2025 రాత్రి 8:06 PIB ఢిల్లీ 2030లో జరిగే కామన్వెల్త్ క్రీడలను అహ్మదాబాద్‌లో నిర్వహించాలనే భారతదేశ బిడ్‌ను కామన్వెల్త్ అసోసియేషన్ ఆమోదించడం పట్ల కేంద్ర హెూం మంత్రి మరియు సహకార మంత్రి శ్రీ అమిత్ షా సంతోషం వ్యక్తం చేశారు. X ప్లాట్‌ఫామ్‌లో పోస్ట్ చేసిన ఒక పోస్ట్‌లో, కేంద్ర హెూంమంత్రి మరియు సహకార మంత్రి శ్రీ అమిత్ షా ఇలా అన్నారు, “భారతదేశానికి ఇది అపారమైన ఆనందం మరియు గర్వకారణమైన రోజు. కామన్వెల్త్ క్రీడలు 2030ని అహ్మదాబాద్‌లో నిర్వహించాలనే భారతదేశం యొక్క బిడ్‌ను కామన్వెల్త్ అసోసియేషన్ ఆమోదించినందుకు భారతదేశంలోని ప్రతి



పౌరుడికి హృదయపూర్వక అభినందనలు. ప్రపంచ క్రీడా పటంలో భారతదేశాన్ని ఉంచడానికి ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోడీ జీ అవిశ్రాంత ప్రయత్నాలకు ఇది గొప్ప ఆమోదం. ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలను పెంచడం మరియు దేశవ్యాప్తంగా క్రీడా ప్రతిభను పెంచడం ద్వారా మోడీ జీ భారతదేశాన్ని ఒక క్రీడా గమ్యస్థానంగా అద్భుతంగా మార్చారు.”

# ప్రాథమిక హక్కులకే పెనుసవాలు!

> ‘ఆలస్యం అయినా న్యాయమే’ అని కోరుకునే వ్యవస్థలో, ఏకంగా విచారణకే టైమ్ లేకుండా పోవడం విస్మయకరం. ఒక నిమిషం తేడాతో ఎఫ్ఐఆర్, జీడీ ఎంట్రీలను నమోదు చేయడం అంటే... కేవలం రికార్డులను వక్రీకరించడమే కాదు, నిజాయితీతో కూడిన దర్యాప్తును ప్రారంభంలోనే ఖూనీ చేయడమే! పోలీసుల అత్యుత్సాహం, అధికార దుర్వినియోగం వల్ల అమాయకులైన పౌరుల స్వేచ్ఛ నేడు ప్రమాదంలో పడుతోంది.




### అసాధ్యమైన వేగం

రాష్ట్రం లోని ఓ పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన ఒక ఎఫ్ఐఆర్ కేసు లోని సమయాల తారుమారు దేశంలో పోలీసు దర్యాప్తు ప్రమాణాలనే ప్రశ్నార్థకం చేసింది. ఫిర్యాదు స్వీకరించిన సమయం, జనరల్ డైరీలో నమోదు చేసిన సమయం, చివరకు ఎఫ్ఐఆర్ జారీ చేసిన సమయం... అన్నీ ఒకే నిమిషంలో పూర్తి కావడం అనేది, సాంకేతికంగానే కాదు, చట్టపరమైన ప్రక్రియల రీత్యా అసాధ్యం. కంప్లైంట్ అందిన తర్వాత దాని విశ్వసనీయతను తనిఖీ చేసి, సెక్షన్లను నిర్ణయించి, ఆన్‌లైన్‌లో నమోదు చేయడానికి కనీస సమయం పడుతుంది. ఆ సమయాన్ని కూడా ‘మాయం’ చేశారంటే... ‘ఉద్దేశపూర్వకంగా తప్పును కప్పిపుచ్చడానికే’ అని భావించాలి. ఇది రాజ్యాంగం ఇచ్చిన న్యాయం పొందే హక్కును కాలరాయడమే.

### స్వేచ్ఛాయుత గళాలకు సంకెళ్లు :

సమగ్ర విచారణ లేకుండానే, రాజకీయ ప్రతీకారం కోసం లేదా వ్యక్తిగత కక్ష సాధింపు కోసం అక్రమ కేసులు నమోదు చేస్తున్న ఉదంతాలు నేడు పెరిగిపోతున్నాయి. ఉత్తరప్రదేశ్‌కు చెందిన కీలక రాజకీయ నాయకులు ఆజం ఖాన్ విషయంలో, కొన్ని నిరాధారమైన ఆరోపణల కారణంగా సంవత్సరాల తరబడి జైలు శిక్ష అనుభవించి, న్యాయ పోరాటం చేసి బయటపడడం... వ్యవస్థలో పారదర్శకత లోపించిందనడానికి ఉదాహరణ. అదేవిధంగా, దేశవ్యాప్తంగా సీనియర్ ఫ్రీలాన్స్ జర్నలిస్టులు, ఉద్యమ నాయకులు, విద్యార్థి సంఘం నాయకులు, సామాజిక కార్యకర్తలు, సమాచార హక్కు చట్టం ప్రతినిధులు, మానవ హక్కుల సంఘం కార్యకర్తలు, ఆయ రంగాలలో పేరుగాంచిన ప్రముఖులపై కేసుల నమోదు... విమర్శించే గళాలను, భిన్నాభిప్రాయాలను అణిచి వేయడానికి జరుగుతున్న ప్రయత్నాలు గా కనిపిస్తున్నాయి. కొన్ని ‘తప్పుడు కేసుల’ దాడి వల్ల పౌరుల వ్యక్తిగత స్వేచ్ఛ (ఆర్టికల్ 21) హరించుకుపోతుంది.

### లలితా కుమారి మార్గదర్శకాలు ఏమయ్యాయి?

తప్పుడు ఎఫ్ఐఆర్‌ల విషయంలో దేశ అత్యున్నత న్యాయస్థానం (సుప్రీం కోర్ట్) ‘లలిత కుమారి వర్సెస్ యూపీ ప్రభుత్వం’ కేసులో స్పష్టమైన మార్గదర్శకాలు జారీ చేసింది. ఫిర్యాదు ‘దర్యాప్తు చేయదగిన నేరం’ అయినప్పుడు మాత్రమే ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని, అయితే దీనికి ముందు ప్రాథమిక విచారణ తప్పనిసరి అని నిర్ధారించింది. ఈ ప్రాథమిక సూత్రాలను తుంగలో తొక్కి, హడావుడిగా ఎఫ్ఐఆర్ నమోదు చేయడమంటే... చట్టాన్ని ఉల్లంఘించడమే. పాత ఐపీసీ స్థానంలో భారతీయ న్యాయ సంహిత యొక్క ప్రధాన లక్ష్యం దర్యాప్తులో పారదర్శకత, వేగం తీసుకురావడం. కొత్త చట్టాలు అమలవుతున్న వేళ, అధికారులు పాత పద్ధతులకు తిలోదకాలిచ్చి, బాధ్యతాయుతంగా, నిష్పక్షపాతంగా వ్యవహరించాలి.



**సాహెర బాను,**
రాష్ట్ర అధ్యక్షురాలు, జాతీయ మానవ హక్కుల పరిరక్షణ సమితి,
8897512100)

### వ్యవస్థలో మార్పునకు ఇదే తరుణం :

విచారణ అధికారులు ప్రజలకు మిత్రులుగా, సహాయకులుగా నిలబడాలి తప్ప, భయపెట్టే సాధనంగా మారకూడదు. ఈ సమస్యకు పరిష్కారం కేవలం న్యాయస్థానంలోనే కాదు, అధికారుల నిజాయితీలో, వృత్తిపరమైన నిబద్ధతలో ఉంది. ఉన్నతాధికారులు తమ సిబ్బందికి బీఎన్ఎస్‌పై, మానవ హక్కులపై, పౌరుల స్వేచ్ఛపై సమగ్ర శిక్షణ అందించాలి. దర్యాప్తు ప్రక్రియలో సాంకేతికతను మరింత పారదర్శకంగా ఉపయోగించాలి. ప్రతి ఒక్క ఎఫ్ఐఆర్ నమోదు ప్రక్రియను కఠినంగా పర్యవేక్షించాలి. ఏ అధికారి అయినా చట్టానికి అతీతులు కారు అనే నిజాన్ని ప్రతి అధికారి గుర్తుంచుకోవాలి.

### ప్రజా చైతన్యమే న్యాయానికి రక్షాకవచం :

అమాయకులపై నిందలు వేసే ఈ పద్ధతులను అడ్డుకోవడానికి, ప్రజా చైతన్యం ఒక్కటే నిరంతర ఆయుధం. తప్పు జరిగిందని భావించినప్పుడు, ధైర్యంగా ప్రశ్నించాలి, న్యాయస్థానాన్ని ఆశ్రయించాలి. న్యాయం కోసం నిలబడడం అనేది కేవలం బాధిత వ్యక్తుల బాధ్యత మాత్రమే కాదు, ప్రజాస్వామ్య స్ఫూర్తిని కాపాడాలనుకునే ప్రతి పౌరుడి కర్తవ్యం. చట్టం అనేది స్వేచ్ఛాయుత సమాజానికి కవచంగా నిలబడాలి తప్ప, పౌరులను అణచివేసే కొరడాగా మారకూడదు. ఈ స్ఫూర్తితోనే, న్యాయ వ్యవస్థపై విశ్వాసాన్ని తిరిగి పెంచుకోవాల్సిన తక్షణ అవసరం ఉంది.

## మేఘా కృష్ణారెడ్డి మాతృమూర్తికి నివాళులు



**హైదరాబాద్, అక్టోబర్15( సమయం న్యూస్):** మేఘా కృష్ణారెడ్డి మాతృమూర్తి పురిటిపాటి విజయలక్ష్మికి ఆంధ్ర ప్రదేశ్ గవర్నర్ ఎస్ అబ్దుల్ నజీర్ , తెలంగాణ ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డి తో పాటు పలువురు ప్రముఖులు, కుటుంబ సభ్యులు, బంధువులు, మిత్రులు, శ్రేయోభిలాషులు, వివిధ రంగాలకు చెందిన అధికార, అనధికార ప్రముఖులు మేఘా సంస్థ అధికారులు, సిబ్బంది బుధవారం ఘనంగా నివాళులు అర్పించారు. ఆమె కుటుంబ సభ్యులను పరామర్శించారు. సానుభూతి తెలిపారు. ఎంఈఐఎల్ మేనేజింగ్ డైరెక్టర్ పీవీ కృష్ణారెడ్డి మాతృమూర్తి పీ విజయలక్ష్మి ఈ నెల 5న తుదిశ్వాస విడిచారు. విజయలక్ష్మి సంస్మరణ కార్యక్రమం బుధవారం హైదరాబాద్‌లోని హైటెక్స్ లో జరిగింది. తొలుత భర్త పీ వీరారెడ్డి, కుమారులు ఎంఈఐఎల్ ఎండీ పీవీ కృష్ణా రెడ్డి, ఎంఈఐఎల్ సీఈఓ పీవీ సుబ్బారెడ్డి, కుమార్తె ప్రసన్న, సోదరుడు, ఎంఈఐఎల్ చైర్మన్ పీపీ రెడ్డితో పాటు వారి కుటుంబ సభ్యులు హైటెక్స్‌లో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వేదికపై విజయలక్ష్మి చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క కేంద్ర మంత్రులు జి కిషన్ రెడ్డి, భూపతిరాజు శ్రీనివాసవర్మ, బండి సంజయ్, మాజీ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్య నాయుడు, సుప్రీమ్ కోర్ట్ మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్వీ రమణ, ఆంధ్ర ప్రదేశ్ శాసనసభ ఉప సభాపతి ఆర్ రఘురామకృష్ణంరాజు, మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ప్రభుత్వ సలహాదారులు వేం నరేందర్ రెడ్డి, మహమ్మద్ అలీ షబ్బీర్, ఎంపీలు సీఎం రమేష్, కే రఘువీర్‌రెడ్డి, డికె అరుణ, తెలంగాణ రాష్ట్రసమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కె తారకరామారావు, ఎం ఎల్ ఏ లు టి హరీష్ రావు, కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, తలసాని శ్రీనివాసయాదవ్ , సినీ నటులు కొణిదెల చిరంజీవి, దగ్గుబాటి వెంకటేష్, మాజీ ఎం పీ లు కేవీపీ రామచంద్ర రావు , ఏపీ జితేందర్ రెడ్డి, మధుయాష్కీ గౌడ్, తెలంగాణ హెూమ్ శాఖ ప్రత్యేక కార్యదర్శి సి వీ ఆనంద్, సినీ నిర్మాత దగ్గుబాటి సురేష్, ఏబీఎన్ ఆంధ్ర జ్యోతి ఎండీ వేమూరి రాధాకృష్ణ, మై హెూమ్ గ్రూప్ సంస్థల చైర్మన్ జూపల్లి రామేశ్వర రావు, వై ఎస్ ఆర్ సీపీ నేత బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి, టీడీపీ నేత జేసీ పవన్ రెడ్డి తదితర ప్రముఖులు విజయలక్ష్మికి నివాళులు అర్పించారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన మేఘా ఇంజనీరింగ్ అధికారులు, సిబ్బంది కూడా నివాళులు అర్పించారు.